(పని ఆపి) పాపా! హేమీకావాలి? బొమ్మలు బాగున్నాయా?

ప్రజ్ఞ : చాలా బాగున్నాయితాతా! బొమ్మలంటే నాకెంతో ఇష్టం. అందులో 'కీ' ఇస్తే నడిచే విమానం బొమ్మంటే మరీఇష్టం, అది ఉందా?

రహీంతాత : హటువంటి బొమ్మ లేదమ్మా! అదీ చాలా ఖరీదు. పట్టణంలో దొరుకుతుంది.

ప్రజ్ఞ : అయ్యో! విమానం బొమ్మలేదా?
తాతా! వీటన్నిటినీ ఎంతకు అమ్ముతావు?

రహీంతాత : అమ్మో! వీటన్నిటినీ కొనాలంటే ఐదారువందలదాకా అవుతుంది. నీకు అడుకోడానికి బొమ్మలు కావాలి అంతేకదా! నీకు వీలున్నప్పుడు వచ్చి, వీటితో ఆడుకో.

వ్యాఖ్యాత : రోజూ సాయంత్రం వేళల్లో, సెలవు రోజుల్లో ప్రజ్ఞ రహీంతాత దుకాణానికి వేళ్ళేది. అక్కడ బొమ్మలతో అడుకునేది. రహీంతాత బొమ్మలు తయారు చేస్తుంటే ఆసక్తిగా గమనించేది. ఒక రోజు.

ప్రజ్ఞ : తాతా! నీలానేను బొమ్మలు తయారు చెయ్యగలనా?

రహీంతాత : నేర్చుకుని, బాగా అభ్యాసం చేస్తే, నాకంటే అద్భుతంగా బొమ్మలు తయారు చెయ్యగలవు. అభ్యాసంకూసు విద్య.

వ్యాఖ్యాత : ప్రజ్ఞ దుకాణానికి రానిరోజు రహీంతాతకు వెలితిగా అనిపించేది. ప్రజ్ఞకూ అంతే! రహీంతాతఅన్నా, అతడు తయారు చేసే కొయ్యబొమ్మలన్నా ఎంతో అభిమానం ఏర్పడింది. రహీంతాత కొయ్యబొమ్మలు తయారు చేసేటప్పుడు, కర్రను చెక్కేటప్పుడు ప్రజ్ఞను రకరకాల కథలు పాటలు చెప్పేవాడు. అప్పుడప్పుడు ఆమె కూడా బొమ్మలు చేయడంలో అతనికి సాయం చేసేది. ఆ రోజు ఆదివారం. బడికి సెలవు.
(కర్రను బాడిసెతో చెక్కుతున్న శబ్దం నేపథ్యంలో వినబడుతూ.....)

ప్రజ్ఞ : తాతా! (సంబరంగా) వచ్చే ఆదివారం ఏప్రిల్ 23 ఆ రోజు నా పుట్టిన రోజుతెల్సా! మానాన్న పట్టులంగా, జాకెట్టు కుట్టిస్తున్నాడు.

రహీంతాత : ఓహో! అలాగా! ఈ బంగారు పాప ఏప్రిల్ 23న పుట్టిందన్నమాట.

ప్రజ్ఞ : తాతా! నిన్న మాబళ్ళో శాంతి టీచర్ అక్బర్ - బీర్బల్ కథ చెప్పింది. చాలా తమాషాగా ఉందాకథ.

రహీంతాత : అలాగా! అయితే ఆ కథ ఏమిటో చెప్పమ్మా. వింటాను

ప్రజ్ఞ : అనగా అనగా ఓ ఊరు.

రహీంతాత : ఊ.

ప్రజ్ఞ : ఆ ఊళ్ళో ఓ ధనవంతుడుండేవాడు.

రహీంతాత : ఊ.

ప్రజ్ఞ : ఆ ధనవంతు ........

రహీంతాత : అబ్బా ! కంట్లో కర్ర ముక్క గుచ్చుకున్నట్లుంది.

ప్రజ్ఞ : (గాభారగా) ఆ ...... తాతా! కంట్లోంచి రక్తం కారుతోంది. ఎలాగైంది తాతా.

రహీంతాత : కర్ర బాగా పెళుసుగా ఉందికదమ్మా.......
కర్ర ముక్క ఎగిరివచ్చి. అమాంతం కంట్లోపడింది.

ప్రజ్ఞ : అయ్యో బాబోయ్! ఎంత రక్తమో!
రాతాతా ఆసుపత్రికి వెళ్దాం .... జాగ్రత్త .... కన్నులపకు ఊ .... ఇలా రోడ్డు మీదకు రా ..... ఆ ..... అదీ ..... ఏయ్ ..... ఆటో ..... అలారా ..... విశాఖ హాస్పిటల్‌కి పోనీ ..... (ఆటో బయల్దేరి ..... వెళ్ళి ..... ఆగినశబ్దం)

ప్రజ్ఞ : జాగ్రత్తగా దిగుతాతా ..... దా ..... ఇక్కడ డాక్టరు గారున్నారు ..... ఇలాకూర్చో ..... అదుగో డాక్టరుగారు వచ్చారు.

డాక్టరు : ఏమైందమ్మా! ఇంత రక్తం కారుతోంది.

ప్రజ్ఞ : చెక్క బొమ్మ చెక్కుతోంటే ముక్క ఎగిరివచ్చి, కంట్లో పడింది డాక్టరు.

డాక్టరు : ఆ ..... తాతా ..... ఇలా చూడు ..... ఆ ..... అదీ ..... కనుగ్రుడ్డు కిందికి మీదకి పక్కకి తిప్పు ..... ఆ ..... అలా ..... అది .....

ప్రజ్ఞ : డాక్టరుగారూ! మా రహీంతాతకు ఏంకాదుగా?

డాక్టరు : ఏంకాదమ్మా! ఈ మందులు వాడితే నాల్గురోజుల్లో దెబ్బ తగ్గిపోతుంది. కానీ .....

ప్రజ్ఞ : చెప్పండి డాక్టరు

డాక్టరు : మరేంలేదమ్మా తాతకి బాగా కనడాలంటే కళ్ళద్దం కూడా వాడాలి. అది కళ్ళకి రక్షణగా కూడా ఉంటుంది. లేకపోతే కళ్ళుపోయే ప్రమాదం ఉంది.

ప్రజ్ఞ : అలాగా డాక్టరు. (తనలో) రహీంతాతకు ఎలాగైనా కళ్ళజోడు కొనివ్వాలి.

ప్రజ్ఞ : డాక్టరుగారూ నేను దాచుకున్న డబ్బులన్నీ తెచ్చాను. ఇవిగో రహీంతాతకు మంచి కళ్ళజోడు ఒకటి ఇవ్వండి.

డాక్టరు : కళ్ళజోడు కొనడానికి నువ్వు తెచ్చిన డబ్బులు సరిపోవు. ఇంకాకావాలి.

ప్రజ్ఞ : (సాలోచనగా) ఎలామరి ... నా దగ్గర మరి డబ్బుల్లేవే ... ఓ ... డాక్టరుగారు ... కావాలంటే రహీంతాత నాకిచ్చిన రంగురంగుల కొయ్యబొమ్మలన్నీ తెచ్చిస్తాను. కళ్ళజోడివ్వండి ..... ప్లీజ్.

డాక్టరు : ప్రజ్ఞా! నీ మంచితనం, దయాగుణం, పెద్దలపట్ల ఉన్న గౌరవం, ప్రేమాచూస్తే నాకు ముచ్చట వేస్తోంది. సరేలే ఇదుగో ఈ కళ్ళజోడు తీసుకో.

ప్రజ్ఞ : థాంక్స్ డాక్టర్

రహీంతాత : (తనలో) ఎలాగైనా ప్రజ్ఞపుట్టిన రోజుకి `కీ' ఇస్తే తిరిగే విమానం కొనివ్వాలి. డాక్టరేమో కళ్ళజోడు తప్పనిసరిగా వాడాలంటున్నారు. నా దగ్గర చూస్తే డబ్బులు ఏదో ఒక దానికే సరిపోతాయి ..... ఎలా .....

ప్రజ్ఞ : (కర్ర చెక్కుతున్న శబ్దం) తాతా ..... తాతా ..... (పరిగెత్తి వస్తుంది. వగరుస్తూ)

రహీంతాత : (కర్ర చెక్కుతున్న శబ్దం) ఏమ్మో! నా బంగారు పాప ఈ రోజే పుట్టిందన్నమాట. ఏదీ ఓసారి కళ్ళుమూసుకో (గోముగా) మూసుకోమ్మా.

ప్రజ్ఞ : ఊ ..... సరే ..... ఇదిగో మూసుకున్నాను ..... ఊ

(`కీ' ఇస్తున్నశబ్దం. కీ విమానం తిరుగుతున్నశబ్దం)

రహీంతాత : ఊ ..... కళ్ళు తెరవమ్మా!

ప్రజ్ఞ : (ఆనందంగా) హాయ్ ..... హాయ్ ..... బలే బలే ..... ఎంతబాందో రహీంతాత! ఇప్పుడు నువ్వు కళ్ళు మూసుకోవాలి.

రహీంతాత : ఆ! ఏమిటి తల్లి

ప్రజ్ఞ : కళ్ళు మూసుకోతాతా ..... ప్లీజ్‌తాతా .....

రహీంతాత : సరేనమ్మా! ఇదిగో మూసుకున్నాను ..... ఏమిటమ్మా ..... ఏదైనాముఖానికి తగిలిస్తున్నావు? ఏమిటబ్బా!

ప్రజ్ఞ : ఊ కళ్ళుతెరు తాతా.

రహీంతాత : (ఆనందంగా) ఏమిటి తల్లి .... నా బంగారు పాపా .... నా కన్నతల్లి .... ఈ తాతా కోసం నువ్వు దాచుకున్న డబ్బులో. కళ్ళజోడుకొని తెచ్చావా తల్లి ..... (ఏడుస్తున్నాడు)

ప్రజ్ఞ : ఏం తాతా ఏడుస్తున్నావు?

వ్యాఖ్యాత : పిల్లలూ! రహీంతాత ఏడుస్తున్నాడా? కాదు. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. అవి ఆనందభాష్పాలు మంచితనానికి దయాగుణానికి ప్రేమకి వారిద్దరి స్నేహం పరాకాష్ఠ. మీరు కాడా తోటివారితో అలాగే ఉండండేం.

రహీమ్ : అమ్మో --- హమ్మో అందీబాగుంటుంది.

ఓహూ అలాగా ! ----- ఓహో హలాగా!

అలాగా ---- హలాగా!

అమాంతం ---- హమాంతం

ఆ ఏమిటితల్లి ---- ఆ హేమ్టీతల్లి

ముస్లిం వ్యక్తి తెలుగు మాట్లాడితే వచేయాసలో ఉంటే బాగుంటుంది.

# గుణపాఠం

| | | |
|---|---|---|
| విషయం గణితం | : | తరగతి 5 |
| పాఠ్యంశము సగం (భిన్నం) | : | సిలబస్ ఆగష్టు |
| రచయిత టి.రామారావు | : | ఫార్మట్ ఇన్‌ఫార్మేషన్‌మెంటు |
| | | సంభాషణ |
| సంపాదకులు | : | పాత్రధారులు |
| సమయం 10 నిమిషాలు | : | ఉపాధ్యాయులు |
| | | విద్యార్థులు |
| | | రమ్య, రాజు, లత |

విద్యార్థులు : నమస్కారం మాస్టారూ. నిన్న మీరు కనిపించలేదు ఊరు వెళ్ళిరా! అని నిలుచున్నారు.

ఉపాధ్యాయులు : నమస్తే పిల్లలు అందరు కూర్చోండి. పిల్లలూ ఈ రోజు మనం కథలు చెప్పుకుందామా, పాఠం చెప్పుకుందామా.

విద్యార్థులు : బలె బలే మాస్టారు ఈ రోజు ఒక మంచి కథ చెప్పరు.

ఉపాధ్యాయులు : నేను ఒక కథ చెపుతాను శ్రద్ధగా వినండి.

విద్యార్థులు : ఏమి కథ మాస్టరు

ఉపాధ్యాయులు : ఉండండి! కాని ఒక మాట ఈ కథ శ్రద్ధగా వినండి దీనిలో ఉన్ననీతి దీని కర్థం మీరు విన్నాక నాకు ఈ క్రింది. 3 టైటెవ్‌లో మూడు పేర్లు చెప్పుతాను ఎదిసరి అయినదో మీరు చెప్పాలి.

విద్యార్థులు : అలాగే మాస్టరు

ఉపాధ్యాయులు : అనగా అనగా ఒక రాజుగారు ఉండేవారు. అతని సామ్రాజ్యంలో తెలివైన వ్యక్తిని గుర్తించి అతనికి బహుమానం ఇచ్చి గౌరవించాలని అనుకున్నాడు.

విద్యార్థులు : రాజు ఏమి చేశారు మాస్టరు.

ఉపాధ్యాయులు : రాజుభటులను పిలిచి, ఈ విషయం సామ్రాజ్యంలో ప్రకటన చేయమని చెప్పారు.

విద్యార్థులు : రాజభటుడు ప్రకటన చేసారు మాస్టరు.

ఉపాధ్యాయులు : ఆ ఈ విషయం ప్రకటన చేసారు. ఈ విషయం తెలిసికొని రాజసింహుడు అనునతడు రాజుగారి కోటకు వెళ్ళాడు.

విద్యార్థులు : బలే, బలే కథ మాస్టరు తరువాత ఏమైంది చెప్పరూ! మాస్టరు.

ఉపాధ్యాయులు : రాజుగారిని కనవాలని కాపలా బటున్ని అడిగాడు.

(విద్యార్థి) రాజు : భటుడు ఏమన్నాడు మాస్టరు.

ఉపాధ్యాయులు : విడిచి పెడతాను కాని నీకు రాజు ఇచ్చే మొత్తం బహుమానంలో సగం నాకు ఇవ్వాలి. ఇస్తానంటే నిన్నులోనికి వెళ్ళనిస్తాను. అర్థం అయిందా లేకుంటే లేదు అని భటుడు అన్నాడు.

సోము లత : రాజసింహుడు ఏ మన్నాడు మాస్టలు.

ఉపాధ్యాయులు : సరే అని లోనికి వెళ్ళాడు. మరికొద్ది దూరం వెళ్ళగానే మళ్ళీ ఇద్దరు భటులు కలిసారు.

రమ్య (విద్యార్థి) : ఏమి జరిగింది. మాస్టరు.

ఉపాధ్యాయులు : రాజు ఇచ్చే మొత్తం బహుమానంలో సగం వాళ్లకు చెరి సగం ఇవ్వమని కోరారు. దానికి అతడు సరే నన్నాడు రాజు వద్దకు వెళ్ళాడు.

విద్యార్థులు : అయితే రాజు ఏ ప్రశ్న వేసారు. మాస్టరు.

ఉపాధ్యాయులు : ప్రశ్న వేయలేదు. రాజు ఒక గీతను గీసాడు దీనిని నీవు తాక కుండా చిన్నదిగా చేయమన్నారు.

విద్యార్థులు : అది ఎలా సాధ్యం మాస్టరు చెప్పారు.

ఉపాధ్యాయులు : ఏముంది ఒసీ ఇంతేనా అని దానిని చిన్నదిగా చేసి చూపాడు. రాజసింహుడు.

విద్యార్థులు : అది ఎలాగునా చేసారు మాస్టరు.

ఉపాధ్యాయులు : ఏమున్నది రాజుగారు తీసినగీత ప్రక్కన ఒక పెద్ద గీతను రాజసింహుడు గీసి రాజుగారి గీత చిన్నదిగా చూపాడు.

విద్యార్థులు : బవే తమషాగా ఉంది మాస్టరు. తరువాత ఏమి జరిగింది.

ఉపాధ్యాయులు : దానికి రాజు మెచ్చుకొని ఏమి బహుమానం కావాలో కోరుకో మన్నాడు రాజసింహుడు 20 కొరడా దెబ్బలు కావాలని కోరుకున్నాడు. పిల్లలు మీకు ఆశ్చర్యంగా లేదు.

విద్యార్థులు : అవును మాస్టరు ఆశ్చర్యంగానే ఉంది. తరువాత ఏమి జరిగింది?

ఉపాధ్యాయులు : రాజుసింహుడు వచ్చేటప్పుడు రాజు బటులు తనను సగం, మళ్ళీ ఇద్దరు భటులు చెరిసగం అడిగిన విషం. అంతా రాజుగారితో చెప్పాడు. విషయాన్ని తెలిసికున్న రాజు కోసంతో భటులను పిలిచి వాళ్ళు అడిగిన విధంగా కొరడా దెబ్బలు కొట్టించారు. పిల్లలు రాజసింహుడు ఎన్ని కొరడా దెబ్బలు అడిగారు.

| | |
|---|---|
| విద్యార్థులు | : 20 మాస్టరు. |
| ఉపాధ్యాయులు | : 20లో సగం అంటే ఎన్ని రమ్మ |
| రమ్య | : 10 మాస్టరు |
| ఉపాధ్యాయులు | : 10లో చెరిసగం అంటే ఎన్ని రాజు |
| రాజు | : చెరిసగం 5 మరియు 5 |
| ఉపాధ్యాయులు | : 20లో సగం అంటే 10 మరి పదిలో చెరిసగం అంటే 5 మరియు 5 దీనిలో మీకు సగం అంటే ఏమిటో తెలిసిందా! |
| విద్యార్థులు | : తెలిసింది మాస్టరు |
| ఉపాధ్యాయులు | : 40లో సగం అంటే ఎన్ని కిషోరు చెప్పు. |
| కిషోరు | : 20 మాస్టరు |
| ఉపాధ్యాయులు | : 20లో చెరిసగం అంటే ఎన్ని లత. చెప్పు |
| లత | : 10 మరియు 10 |
| ఉపాధ్యాయులు | : 18లో సగం అంటే ఎన్ని క్రిష్ణా |
| క్రిష్ణా | : 9 మాస్టరు |
| ఉపాధ్యాయులు | : ఈ కథ వలన మనం నేర్చుకున్నది ఏమిటి? |
| విద్యార్థులు | : సగం అంటే ఏమిటి సగం చెరిసగం అంటే తెలుసుకున్నాం. |
| ఉపాధ్యాయులు | : కథ బాగుందా : మరి ఈ కథను పేరు ఏది మంచిదో చెప్పండి.<br>1. అనుకున్నది ఒక్కటి అయినది ఇంకొకటి<br>2. గుణపాఠం<br>3. దురాశ దుఃఖానికి చేటు. |
| విద్యార్థులు | : కథ ద్వారా లెక్కలు బాగా చెప్పారు. బవే తుమషాగా ఉంది. కథలో లెక్కలు సగం, చెరిసగం అంటే తెలుసుకున్నం. |
| ఉపాధ్యాయులు | : ఏమి టైటలు పెడితే బాగుంటుంది. |
| విద్యార్థులు | : అనుకున్నది ఒకటే - అయినదినొకటి - గుణపాఠం |
| ఉపాధ్యాయులు | : ఎందుకు ఇంకా ఏమైన పెట్టి చూడండి. |
| విద్యార్థులు | : లేదు మాస్టరు భటులు చేసిన పనికి గుణపాఠం మాత్రమే బాగుంటుంది. |

## గేయము (పాట)

బుద్ధి లేక నేను కోరె కొంటినయ్య
హద్దు మీరి రెండు కోరికలను
వద్దురా దేవుడా - పగవారికైనా ఎద్దులాంటి ఈ బ్రతుకునూ || బుద్ధి ||
అమ్మో అయ్యమ్యో ఏ మనిషివి నువ్వే మనిషిని

కోటలో పలికెల్లి బహుమానం తెస్తావవి  అమ్మ
అదితెస్తా - ఇదితెస్తా ఏనోనో తెస్తావని  బుద్ధి
సగం అంటే ఏమిటో - దెబ్బలంటే ఏమిటో
తెలినట్లే చేసి - కళ్ళు తెరిబస్తివి - గుర్తుండేట్లు చేయిస్తివి.  బుద్ధి

# రవాణా సౌకర్యాలు (సాధనాలు)

తరగతి : 4వ తరగతి

విషయం : పరిసరాలు విజ్ఞానం - I

రచయిత : K.V.రమణ

ఫార్మట్ : 'సంభాషణ'

పాత్రదారులు : శ్రీను (అన్నయ్యా)
రమ్య (చెల్లి)

లక్ష్యాలు : వివిధ రకములైన రవాణా మార్గాలు తెలియ చేయడం

అవగాహన : వివిధ రకములైన రవాణా మార్గాలు మధ్య తేడాలను తెలుసుకుంటారు.

కాలం : 12 నిమిషాలు

రచయిత చిరునామా : K.V.రమణ, S.G.T
M.P.E.S.No.2
K.సావరం
కడియం మండలం
తూర్పు గోదావరి జిల్లా
పిన్‌కోడ్ - 533 126

రమ్య : ఏంటన్నయ్యా ఎదో మైకులో చెపుతున్నారు?

శ్రీను : రమ్యా, ఏ రైలు ఎప్పుడు వస్తుందో ఎక్కడి నుండి ఎక్కడకు వెళ్ళుతుందో అనే విషయాలు మైకులో చెబుతున్నారు.

రమ్య : అలా ఎందుకు చెబుతారన్నయ్యా

శ్రీను : మరి ప్రయాణీకులకు ఏ రైలు ఏ ఊరు వెళ్ళుతుందో తెలియాలి కదా! రైలు మీద బస్సుల్లో మాదిరిగా బోర్డులు వివరంగా ఉండవు కదా!

రమ్య : మరి మనము ఎక్కబోయే రైలు ఎప్పుడు వస్తుందన్నయ్యా?

శ్రీను : అదే నేనూ చూస్తున్నాను. 10 నిమిషాలు రావచ్చేమో.

రమ్య : అదిగో అన్నయ్య మన రైలు కోసమే మైకులో చెపుతున్నారు.

శ్రీను : అవునమ్మా 3వ ప్లాట్‌ఫారమ్ కదా! అటు పోదాం రండి.

శ్రీను : జాగ్రత్త రమ్య జాగ్రత్తగా ఎక్కాలి

రమ్య : అన్నయ్య ఇదిగో ఇక్కడ సీటు వుంది. ఇక్కడ కూర్చోందాంరా!

ఇద్దరు : రమ్య, శ్రీను ..... అమ్మాహ దేవుడు దయవల్ల సీట్లు దొరికాయి.

రమ్య : అన్నయ్య నువ్వు తాతగారింటికి ఎప్పుడు రైలులోనే వెళతావా?

శ్రీను : లేదమ్మా నేను తాతగారింటికి ఒక్కొక్క సారి బస్సులోనా ఒక్కొక్కసారి రైలులోను వెళ్ళతాను.

రమ్య : మరి అమ్మ నన్నెపుడు తాతగారింటికి బస్సులో తీసుకెళ్ళలేదే రైలులోనూ మాత్రమే తీసుకెళ్ళింది.

శ్రీను : ఈ రోజుల్లో బస్సు, రైలు మాత్రమే వెళ్ళుతున్నాము కానీ పూర్వం గుర్రాల మీద వెళ్ళేవారు. అంతకన్నా పూర్వం కాలినడకన మాత్రమే వెళ్ళేవారట. కాని ప్రస్తుత రోజుల్లో రవాణా సాధనాలు చాలా మెరుగైనాయి.

రమ్య : రవాణా సాధనాలు అంటే ఏమిటి?

శ్రీను : మనుషులను, వస్తువులను ఒకచోట నుండి మరోచోటకు తీసుకొని పోయేవి. వీటినే రవాణా సాధనాలు అంటారు.

రమ్య : రైలులో మనుషులనే కాక వస్తువులను కూడా తీసుకొని వెళ్తారా!

శ్రీను : రైలులోనే కాదు బస్సులలోను, పడవలలోనూ, విమానాలలోను కూడా రవాణా చేస్తారు.

రమ్య : పడవలంటే నీటి మీద వెళ్ళేవి. విమానాలంటే గాలిలో ఎగిరేవి కదా!

శ్రీను : అవునమ్మా రవాణా సాధనాలు ముఖ్యంగా 3 రకాలు 1. రోడ్డు మార్గాలు 2. జల మార్గాలు 3. వాయు మార్గాలు

రమ్య : రోడ్డు మార్గాలంటే భూమి మీద, జల మార్గాలంటే నీటి మీద, వాయు మార్గాలంటే గాలిలోనే వెళ్ళేవేకదా!

శ్రీను : అవునమ్మ

రమ్య : చూసావా నేను ఎంతబాగా చెప్పానో.

శ్రీను : రోడ్డు మార్గాలంటే రెండుగా చెప్పవచ్చు. రైలు మార్గాలు, బస్సు మార్గాలు, ఇందులో రైలు మార్గాలు దూరంగా ప్రయాణించడాన్కి చాలా అనువుగా వుంటాయి.

రమ్య : అలాగే అన్నయ్య

శ్రీను : అవునమ్మా రోడ్డు మార్గాలు, రైలు మార్గాలు అందరికి అందుబాటులో ఉండే సాధనాలు అంతే కాక ఖర్చు విషయంలో కూడ మధ్య తరగతి ప్రజలకు చాలా అనువుగా ఉంటాయి.

రమ్య : మరి వాయు మార్గాలు అంటే విమానం కదా విమానం ఎక్కాలి అంటే చాలా డబ్బుకావాలేమో కదా!

శ్రీను : బాగా చెప్పావమ్మా. మిగతా జల, రోడ్డు మార్గాలు కన్నా చాలా తొందరగా చేర్చగలిగేవి వాయు మార్గాలు, చాలా ఖర్చుతో కూడా చేరేవి మరి.

రమ్య : అయితే ఓడలు సంగతి ఏమిటి?

శ్రీను : అన్నటికన్నా ఎక్కువ మొత్తం సరుకులును ఈ ఓడలు తీసుకొని పోతాయి. కానీ ఎక్కువ సమయం కూడా తీసుకొంటుంది. అంతే కాదమ్మా అన్నిటికన్నా తక్కువ ఖర్చుతో ఈ జల మార్గాల కూడా మనం వెళ్ళవచ్చు.

రమ్య : చాలా విషయాలు నేర్పించవన్నయ్య.

శ్రీను : నేను చెప్పిన విషయాలు వినడం ఒక్కటే కదా! మరి నీవు ఎంతవరకు ఈ విషయాలుతెలుసుకున్నావో. తెలియాలి కాదా! అందుకు నీకు కొన్ని ప్రశ్నలు అడుగుతాను చెబుతువా మరి.

రమ్య : ఎందుకు చెప్పను. చక్కగా చెబుతాను.

శ్రీను : మొత్తం ఎన్ని మార్గాలు ఉన్నాయి.

రమ్య : మూడు రకాలైన మార్గాలు ఉన్నాయి.

శ్రీను : రవాణా సౌకర్యాలు రాక పూర్వం మన పూర్వికులు ఏ విధంగా ఒక చోడ నుంచి మరొక చోటికి ఎలా వెళ్ళేవారు?

రమ్య : కాలినడకన, గుర్రాల మీద.

శ్రీను : అన్నిటి కన్నా తక్కువ ఖర్చుతో వెళ్ళగలిగేవి?

రమ్య : జలమార్గాలు

శ్రీను : బాగా చెప్పావమ్మా ఈ విధంగా నీవు ఏ విషయంలైనా నీవు నేర్చుకోవాలి..... ఆ ..... అదుగో మనం వెళ్ళ కలిగిన ఊరు వస్తున్నట్లు ఉంది. దిగడాన్కి రడీ అవుదాం పదా.

## పుణ్యక్షేత్రం (సింహాచలక్షేత్రం)

| | |
|---|---|
| పేరు | : జి.వేణుగోపాల స్వామి |
| హోదా | : ప్రధానోపాధ్యాయులు |
| చిరునామా | : పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాల<br>ఫాజుల్‌బేగ్ పేట<br>పురపాలక సంఘం, శ్రీకాకుళం. |
| పాఠం | : పుణ్యక్షేత్రం (సింహాచలక్షేత్రం) |
| లక్ష్యం | : సింహాచలక్షేత్రం గూర్చి తెలియజేయటం |
| వ్యవది | : 10 నిమిషాలు |
| తరగతి | : 5వ తరగతి |
| సంభాషణ | : విద్యార్థులు - ఉపాధ్యాయులు. |

తరగతి గదిలో ఉపాధ్యాయులు ప్రవేశం సమయం 9గంటలు విద్యార్థలు, నమస్కారం మాస్టరు. అని అంటారు, ఉపాధ్యాయుడు నమస్కారం, విద్యార్థులు అని చెబుతూ తరగతి గదిలో ప్రవేశం. విద్యార్థలు నిశ్శబ్దం. విద్యార్థుల హాజరు పిలిసి గుర్తించుటను.

ఉదా :- ఏ, రాము, యస్ గోపాల్, ఆర్ సీత, ఇలా హాజరు వేయుట.

విద్యర్థి రాము : సార్, తిరుపతి ప్రసాదం, తీసుకోండి

ఉపాధ్యాయుడు : రాము తిరుపతి, ఎప్పుడూ వెళ్లావు?

రాము : నేను వెళ్లలేదు సార్, మా అక్కబావ వెళ్లారు సారు, ప్రసాదం తెచ్చారు సారు, మా అమ్మ మీకు ఈ ప్రసాదం ఇవ్వమని అన్నారు సార్, అందుకని, ఇచ్చాను సార్.

ఉపాధ్యాయుడు : చాలా సంతోషం ప్రసాదం కళ్లకు అద్దుకొని నోటిలో వేసుకుంటారు.

ఉపాధ్యాయుడు : సీతా, నీవు ఎప్పుడైనా తిరుపతి వెళ్లావా

సీత : లేదు సార్,

గోపాల్ : లేదు సార్

విమల : లేదు సార్ నేను శ్రీశైలం వెళ్లాను సార్ మా అమ్మ నాన్నలతో.

విద్యార్థి : సార్, ఏదైనా పుణ్యక్షేత్రం గూర్చి చెప్పండి సార్

ఉపాధ్యాయుడు : ఏ పుణ్యక్షేత్రం గూర్చి చెప్పుకుందాం.

విద్యార్థి : తిరుపతి గూర్చి చెప్పాడు సార్ చాలా విషయాలు తెలుసుకున్నాం. చాలా బాగుంది సార్

ఉపాధ్యాయుడు : మీకు తెలిసిన కొన్ని పుణ్యక్షేత్రాలు పేర్లు చెప్పండి.

రాము : తిరుపతి, అన్నవరం.

గోపాల్ : శ్రీశైలం, కనకదుర్గ (విజయవాడ)

సీత : కాశీ,

ఉపాధ్యాయుడు : మన శ్రీకాకుళానికి దగ్గరలో ఉన్న పుణ్యక్షేత్రాలు ఏవి?

విద్యార్థి : అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖ లింగం, సింహాచలం.

ఉపాధ్యాయుడు : ఇప్పుడు సింహాచలాన్ని గూర్చి చెబుతాను వినండి, (అందరు చేతులు కట్టి నిశ్శబ్దంగా ఉంటారు)

విద్యార్థి : నిశ్శబ్దంగా ఉంటారు

ఉపాధ్యాయుడు : సింహాచల పుణ్యక్షేత్రం, విశాఖపట్నం జిల్లాలో విశాఖకు దగ్గర సింహాచలం వద్ద సింహాచలకొండపై ఉన్నది. సుమారు 800 ఆడుగుల ఎత్తులో ఉన్నది. (సింహ + అచలం) కొండ సింహం ఆకారంలో ఉంటుంది.

విద్యార్థి : అంత ఎత్తా: ఎలా వెళతారండి. అంత మీదికి?

ఉపాధ్యాయుడు : దేవస్థానం బస్సులు, కొండపైకి యాత్రికులను తీసుకువెల్తాయి.

విద్యార్థి : అంత ఎత్తుకి బస్సులు ఎలా వెళతాయి సార్?

ఉపాధ్యాయుడు : కొండపైకి వెళ్లటానికి కొండచుట్టూ రోడ్డు వేశారు. కొంతమంది మెట్లు వెంబడి కాలినడకన వెళతారు.

విద్యార్థి : ఓహో అలాగా సార్, కొండపైన రాత్రి ఉండడానికి, భోజనానికి సదుపాయలు ఉన్నాయా సార్

ఉపాధ్యాయుడు : ఓ ఉన్నాయి, సత్రాలు విశ్రాంతి గృహాలు, నీటి పంపులు దుకాణాలు ఉన్నాయి.

విద్యార్థి : వీటిని ఎవరు నిర్వహిస్తారు, సార్

ఉపాధ్యాయుడు : ప్రభుత్వంవారు, ఉద్యోగస్థులను, వేశారు. వారు భక్తుల సదుపాయాల చూస్తారు.

విద్యార్థి : చాలా డబ్బు ఖర్చు అవుతుంది సార్, ఇది ఎలా సాధ్యం

ఉపాధ్యాయుడు : భక్తులు ఇస్తున్నకానుకలూ ఇతర ఆదాయాల ద్వారా.

విద్యార్థి : ఈ దేవుడి పేరు ఏమిటి సార్ ఇంకా ఏమైనా విశేషాలు చెప్పండి సార్.

ఉపాధ్యాయుడు : శ్రీ వరాహనరసింహ స్వామి అని అంటారు (సగం నరుడు, సగం సింహం రూపంలో) ఈ ఆలయం 11వ, శతాబ్దిలో కట్టారు.

విద్యార్థి : అబ్బా చాలా సంవత్సరాలయింది సుమారు 1000 సంవత్సరాలు అన్న మాట

ఉపాధ్యాయుడు : ఆలయాన్ని విజయనగర రాజులు కట్టించారు. వారిలో పేరు గాంచిన శ్రీ కృష్ణ దేవరాయలు ఆలయాన్ని అభివృద్ధి పరిచారు చాలా కానుకలు ఇచ్చారు. రాయల వారి, శాసనం ఒకటి ఇప్పటికి మనకు కనిపిస్తుంది. ఈ దేవుణ్ణి సింహాద్రి అప్పన్న అని కూడా పిలుస్తారు.

విద్యార్థి : ఇంకా ఏమైన విశేషాలు ఉన్నాయా సార్

ఉపాధ్యాయుడు : ఉన్నాయి పుష్కరిణి అదే కొనేరు. చాలా పవిత్రమైనది ఇందులో భక్తులు స్నానం, చేసి, దైవదర్శనం చేస్తే సకల పాపాలు పోతాయని నమ్మకం. ప్రతి సంవత్సరం చందనోత్సవం జరుగును. శిల్ప సంపద చాల అందంగా ఉంది చూడడానికి.

విద్యార్థి : చందనోత్సవం అంటే ఏమిటి? సార్

ఉపాధ్యాయుడు : స్వామి వారికి సంవత్సర మంతాపూసిన చందనం. ఆ రోజు పూర్తిగా తొలగించి నిజ రూప దర్శనంగా విస్తారు.

విద్యార్థి : చందనోత్సవం ఎప్పుడు జరుపుతారు సార్

ఉపాధ్యాయుడు : ప్రతీ ఏడాది, వైశాఖ మాసము, శుద్ధ తదియనాడు జరుపుతారు. దీనిని అక్షతదియ అని అంటారు.

విద్యార్థి : ఓహో, అదా, సంగతి. చాలా బాగుంది సార్

ఉపాధ్యాయుడు : ఈ కొండపై సంపంగి, పనస చెట్లు చాలా ఎక్కువ. సంపంగిపూలు పూస్తాయి. కొండపైన సంపంగి వాసనలు వెదజల్లుతాయి.

విద్యార్థి : చాలా మంచి విషయాలు, చెపారండీ. మేము వేసవి సెలవులలో, మా నాన్న, అమ్మగార్లను మమ్మల్ని తీసుక వెళ్లమని అడుగుతాం సార్

ఉపాధ్యాయుడు : తప్పక వెళ్లండి.

# వాయు కాలుష్యం

రచయిత : K.శ్రీనివాసు

లక్ష్యములు : గాలిలోని కాలుష్యభూతాలు
నష్టాలు
నివారణ

పాత్రలు : రాజు (అన్నయ్య)
రజని (చెల్లి)
మావయ్య

చిరునామా : కె.శ్రీనివాసు
మండల పరిషత్ ప్రథమికోన్నత పాఠశాల
కడియం
తూర్పు గోదావరి జిల్లా

రాజు : రజనీ .... తొందరగా తయారవు. ఈ రోజు పిక్‌నిక్‌కి వెళ్దాం అన్నావు కదా! ఇంకా నిద్ర లేవకపోతే ఎలా?

రజని : హా ..... గడ్‌మార్నింగ్ అన్నయ్యా! పది నిముషాల్లో రడీ అవుతాను. సరేనా .....

రాజు : (ఈ రోజు పేపరు చదువుతూ) o.k ..... ముంబాయిలో ఒక కర్మాగారం నుండి విడుదల అయిన వాయువు పీల్చడం వల్ల 400 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 26 మంది ప్రాణాపాయస్థితిలోనున్నారు.

రజని : ఏంటన్నయ్యా! అంత సీరియస్‌గా పేపరు చదువుతున్నావు. ఏంటి విషయం?

రాజు : ముంబాయిలో విషవాయువును పీల్చడం వల్ల చాలా మంది అనారోగ్యానికి గురయ్యారు.

రజని : ఆ ..... విషవాయువుల అంటే ఏమిటన్నయ్యా?

రాజు : అవన్నీ నేను బస్సులో వెళ్తూ చెప్తానులే. పిక్‌నిక్‌కు చాల దూరం వెళ్లాలికదా! తొందరగా బ్యాగ్, వాటర్‌బాటిల్ తీసుకొనిరా.

రజని : నేను ఎప్పుడో రడీ అయ్యాను. నడు.

రాజు : బస్టాండు దూరం కదా! తొందరగానడు.

రజని : ((టాఫిక్ జామ్ అవుతుంది ) అబ్బ ..... లారీలు, బస్సులు, ఆటోల ఎన్ని ఉన్నాయో ఏం జరిగిందో

రాజు : ( ట్రాఫిక్ జామ్ అయుంటుంది ). రజని .....

రజని : అబ్బా ..... ఖల్ ..... ఖల్ ..... అన్నయ్యా నేను ఈ పొగకు ఊపిరి పీల్చ లేక పోతున్నాను. అస్సలు ఊపిరి సలపడంలేదు.

రాజు : రజనీ ..... ఈ రద్దీ నుండి ఇంకవెళ్లలేం. వెనక్కి వెళ్ళిపోదాం రా.

రజని : అలానే అన్నయ్యా! నాకు కూడా భయం వేస్తున్నది.
(టక్ ..... టక్ ..... శబ్దం) కిర్ ...... కిర్ ..... కిర్ ) హాయ్ ...... మామయ్యా ......
ఎప్పుడు వచ్చావు?

మామయ్య : ఇప్పుడే వచ్చాను రా. నేను లేకుండా పిక్‌నిక్‌కు వెళ్లిపోదామని కున్నారా ..... అసలు ఎందుకు తిరిగి వచ్చేసారు?

రజని : బస్టాండుకు వెళ్తుంటే అక్కడి ట్రాఫిక్‌జామ్ అయింది. ఆ ప్రాంత మంతా పొగతో నిండి పోవడం వల్ల నాకు ఊపిరి సలపలేదు
మామయ్యా! భయంవేసి తిరిగి వచ్చేసాము.

మామయ్య : అరే! ..... ఇలారా ..... నీకేమి జరుగలేదు కాదా !

రజని : ఏమో! చాలాసేపు నాకు ఊపిరిసలపలేదు ఇలా ఎందుకయ్యింది మామయ్యా! .....

మామయ్య : వాహనాల నుండి వచ్చే పోగలో కార్బన్-డై-ఆక్సైడు, కార్బన్‌మోనాక్సైడు మొదలైన హానికర వాయువులు ఉంటాయి. అవి మనకు హానిచేస్తాయి. ఊపిరితిత్తులలోనికి హానికరమైన వాయువులు ప్రవేశించినపుడు ఉక్కిరి బిక్కిరి అవ్వడం జరుగుతుంది.

రాజు : ఒక్క వాహనాల నుంచేనా ..... హానికరమైన వాయువులు వస్తాయి.

మామయ్య : ఒక్కో వాహనాలేకాదు. కర్మాగారాలనుండి వచ్చే విషవాయువులు, వ్యర్థ పదార్థాలు, రైళ్ల నుండి వెలువడే మసికణాలు, వ్యర్థ పదార్థాలు మండినపుడు వెలువడు వాయువులు కూడా గాలిలో చేరి గాలిని కలుషితం చేస్తున్నాయి.

రజని : మానవులు కూడా కాలుష్యానికి కారణం అవుతున్నారని మాస్నేహితురాలు చెప్పింది. మనం కార్బన్-డై-ఆక్సైడును విడుస్తున్నామని చెప్పిండి.

మామయ్య : అవును. మనం కార్బన్-డై-ఆక్సైడును విడుస్తున్నాం కదా ! ఆవాయువును వృక్షములు పీల్చుకొని మనకు ప్రాణవాయువును ఇస్తున్నాయి. అందుకే మనం చెట్లను ఎక్కువగా పెంచాలి.

రజని : మరి ..... గాలి కలుషితం అవ్వడం వల్ల మనకు ఏ ఏ నష్టాలు కల్గుతాయి?

మామయ్య : కలుషితమైన గాలి పీల్చడం వల్ల ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ఎక్కువగా వస్తాయి. గాలిలో ప్రాణవాయువు తగిన పరిమాణంలో లేకపోతే మనం జీవించడం కష్టం అవుతుంది.

రాజు : మామయ్యా! ఇవేకాక గాలిని కలుషితం చేసేవి ఏవి?

మామయ్య : వంటచెరకు ఉపయోగించడం వల్ల కూడా గాలి కలుషితం అవుతుంది. అందుకే ప్రభుత్వం వారు పొగరానీటువంటి గోబర్ గ్యాస్ ప్లాంట్‌లను, పొగరాని కుండ పొయ్యిలను సబ్సిడీపై ఇస్తున్నారు.

రజని : సబ్సిడీ అంటే ఏమిటి?

మామయ్య : సబ్సిడీ అంటే రాయితే. పొగరాని పొయ్యిలను నిర్మిస్తున్నారని చెప్పాను కదా! వాటికయ్యే ఖర్చులో కొంత డబ్బును ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది. కొంతడబ్బును మాత్రమే మనం కట్టవలసియుంది.

రజని : అలాగా ..... అయితే వాయు కాలుష్యం వల్ల ఇంకా ఏమేం జరుగుతుంది?

మామయ్య : వాయుకాలుష్యం వల్ల వాతావరణంలు వేడికూడా ఎక్కువవుతుంది. ఎందుకంటే వాయుకాలుష్యం వల్ల భూమిపై ఉన్న మనకు రక్షణ కవచంలా పనిచేసే ఓజోన్ పొరకు చిల్లలు పడడం ప్రారంభం అయింది.

రజని : ఓజోన్ పొరకు చిల్లలు పడడంవల్ల ఏం జరుగుతుంది?

మామయ్య : ఓజోన్ పొర కరిగి పోవడంవల్ల సూర్యకిరణాలు నేరుగా భూమిని చేరడం వల్ల భూమిపై ఉన్న ప్రజలకు అనేక అనర్థాలు కల్గుచున్నవి.

రజని : ఎటువంటి అనర్థాలు కల్గుతాయి మామయ్య.

మామయ్య : చర్మ వ్యాధులు, కంటి వ్యాధులు మొదలైనవి కల్గుతాయి.

## గాలిలోని కాలుష్య భూతాలు

కె.శ్రీనివాసు

1. రజని : అలానే అన్నయ్యా! నాకుకూడా భయం వేస్తున్నది. ఈ సంభాషణ తరువాత వాళ్ళుండే స్థలంలో మార్పు వచ్చింది. దానిని సూచిస్తే బాగుంటుంది.
2. "టాఫిక్‌జామ్" అయిన విషయాం గూర్చే తెలియని అమ్మాయి? ఓజోన్‌పొర అంటే ఏమిటో, అది ఎక్కడ ఉంటుందో తెలియపరిస్తే బాగుంటుంది.
3. ఇంకా సూర్యకిరణాలు నేరుగా భూమికి చేరటంవలన నష్టాలని చెప్పారు. సూర్యకిరణాలతో పాటు వచ్చే వేడి వలన ఈ అనర్థాలు సంభవిస్తున్నాయో చెప్తే బాగుంటుంది.
4. ముగింపు కొద్దిగా మారిస్తే బాగుంటుంది.

## HIV/AIDSపై వేమన వేదన

1. స్నోపౌడరులు వాడు విధమెల్ల చెబుతారు
డ్రెస్సుతీరుకూడ సొగసుగాను
జనన ఇంద్రియ 'నీటు' వివరింప సిగ్గేల
విశ్వదాభిరామ వినురవేమ.

2. అందమైన నీకు ఆశలుండొచ్చు
తొందరేల నీకు సెక్సు కొరకు
తెలిసి తెలియని వేళ HIV తగులురా
విశ్వదాభిరామ వినురవేమ.

3. ముఖము చూడనీవు పలుమార్లు కడిగావు
దంతాల సొగసుకై ఇరుమార్లు తోమావు
జనన ఇంద్రియ మాట మరిచావు ఏమిరా?
విశ్వదాభిరామ వినురవేమ.

4. డబ్బు దస్కము తోడ యువకుడుండొచ్చు
పెండ్లిముందరే వాన్కి AIDS ఉండొచ్చు
అడగరేల మీరు NO AIDS జాతకాల్
విశ్వదాభిరామ వినురవేమ.

5. అందమైన ఆలి ఇంటిలో నుండగా
అరులేల నీకు ఆరు బయట
అయిన తప్పని వేళ కండోమ్ వాడరా
విశ్వదాభిరామ వినురవేమ.

6. నగ్నఫోజుల తోడ చిత్రాలు నిర్మించి
యువత సెక్సునింక రెచ్చగొట్టొద్దు
నీతి చెడిన యువత AIDS దరిచేరదా
విశ్వదాభిరామ వినురవేమ.

కాకరపర్తి సత్యమూర్తి
లెక్చరర్, D. I. E. T
శ్రీకాకుళం.

# ఐక్యరాజ్య సమితి

| | | |
|---|---|---|
| విషయం | : | పరిసరాల విజ్ఞానం - I |
| పాఠ్యంశం | : | ఐక్యరాజ్య సమితి |
| ప్రసార అంశము | : | యుద్ధాలు - నష్టాలు |
| రచయత పేరు | : | కె. ప్రసాద్<br>మం. ప. ప్రాథమిక పాఠశాల<br>అట్టవానిపాలెం<br>పరవాడ, మండలం<br>విశాఖపట్నం జిల్లా<br>ఇంటి ఫోన్ నెంబరు : 2733709 |
| తరగతి | : | 5 |
| విషయం | : | పరిసరాల విజ్ఞానం - I |
| పాఠ్యాంశము | : | ఐక్యరాజ్యసమితి |
| ప్రసార అంశం | : | యుద్ధాలు - నష్టాలు |
| రచయిత | : | కె. ప్రసాద్ |
| ఫార్మెట్ | : | ఫీచర్ ఫార్మెట్ |

ఇందలి పాత్రలు :

| | | |
|---|---|---|
| తాతయ్య | - | 60 సంవత్సరాలు |
| పేపరబ్బాయ్ | - | 40 సంవత్సరాలు |
| గాయత్రి | - | మనవరాలు 9 సంవత్సరాలు |
| గోపి | - | మనవడు 10 సంవత్సరాలు |
| నవీన్ | - | గోపి స్నేహితుడు 10 సంవత్సరాలు |

లక్ష్యములు : 1. యుద్ధముల వలన కలిగేనష్టములు తెలుసుకుంటారు.
2. దేశాల మధ్య వుండే సంబంధాలు తెలియచేయుట.
3. యుద్ధాలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియచేయుట.
4. ఐక్యరాజ్యసమితి - ఆవిర్భావము గురించి వివరించుట.

పేపర్లబ్బాయ్ : పేపర్లు కొంటాం, పాత పేపర్లు కొంటాం ......

తాతయ్య : ఒరే గోపి ఆ పేపర్లబ్బాయిని పిలవరా మనింట్లో చాలా పాత పేపర్లున్నాయ్ కదా అమ్ముదాం.

గోపి : అలాగే తాతయ్యా ఇదిగో పేపర్లబ్బాయ్ ఇలారా

తాతయ్య : K.G. ఎంత ?

పేపర్లబ్బాయ్ : K.G. పేపర్లు 4 రూపాయిలండి.

తాతయ్య : K.G.కి ఆరు రూపాయిలు ఇస్తావా ?

పేపర్లబ్బాయ్ : అయ్ బాబోయ్ ! అంత రేటు ఇచ్చుకోలేనండి. ఐదు రూపాయిలు ఇస్తాను బాబయ్యా.

తాతయ్య : సరిగ్గా తూస్తావా ! మరి

పేపర్లబ్బాయ్ : (పేపర్లు మడత పెట్టి తూకం వేస్తున్న శబ్దం) చూసుకోండి బాబూ ..... నేనట్టా మోసం చెయ్యను.

గాయత్రి : ఏంటి తాతయ్యా ! పేపర్లన్నీ అమ్మేస్తున్నావ్ !

తాతయ్య : అవునమ్మా గాయత్రీ ! ఆ పేపర్లిలాతే ......

నవీన్ : తాతయ్యగారూ ఈ పేపరు చూడండి. అమెరికాలోని పెద్ద బిల్డింగులను విమానం ఎలా గుద్దేసిందో

గోపి : ఇది చూడు తాతయ్యా! విమానం బాంబులు ఎలా వదిలిందో, పాపం ఎంతమంది చచ్చిపాయారో తాతయ్యా ఈ పేపర్లు నాకు కావాలి

తాతయ్య : సరే ఆ పేపర్లుంచుకొని మిగతావి అతనికిచ్చేయండి ...... ఎన్ని కేజీలు వున్నాయయ్యా మొత్తం

పేపర్లబ్బాయ్ : మొత్తం 15 కేజీలు వున్నాయండి ; ఇదిగోండి 75 రూపాయిలు వెళ్ళొస్తానండి

తాతయ్య : సరే వెళ్ళు

గాయత్రి : తాతయ్యా ఆఫ్ఘనిస్థాన్ మీద అమెరికా బాంబులు వేస్తే అక్కడి మనుష్యులు చచ్చిపోయారా?

తాతయ్య : అవునమ్మా గాయత్రీ! చాలా మంది పిల్లలు, పెద్ద వాళ్ళూ చనిపోయారు. ఇళ్ళన్నీ కూలిపోయాయి. ఎంతో ఆస్థినష్టం కలిగింది. ఒక ఉగ్రవాది అమెరికా మీద దాడిచేయడం వల్ల అది యుద్ధానికి దారితీసింది.

గాయత్రి : యుద్ధాలు ఎందుకొస్తాయి తాతయ్యా?

తాతయ్య : పూర్వకాలంలో రాజులు రాజ్యాన్ని పెద్దది చెయ్యాలని పొరుగు రాజ్యాల రాజులతో యుద్ధం చేసేవారు.

గాయత్రి : అప్పుడు యుద్ధాలు బాణాలతో ; కత్తులతో చేసే వారు కదా తాతయ్యా!

తాతయ్య : అవునమ్మా ! మనిషి తెలివితేటలు పెరిగేకొద్ది కొత్త విషయాలు కనిపెట్టడంతో పాటు మారణా యుద్ధాలు కూడా కనిపెట్టాడా. ఇప్పుడు యుద్ధం బాంబులతో చేస్తున్నారు. అణు బాంబులు కూడా తయారు చేసారు. ఈ మధ్య ప్రాణహాని గలిగించే క్రిములున్న యాంత్రాక్స్ పౌడర్ తయారు చేసి వాటిని శత్రువులపై ప్రయోగిస్తున్నారు.

గోపి : అణు బాంబుకి ; మామూలు బాంబుకి తేడా ఏంటి తాతయ్యా

తాతయ్య : మంచి ప్రశ్నవేసావు గోపీ! మామూలు బాంబు వేస్తే ; బాంబుపడిన ప్రాంతంలోనే నష్టంకలుగుతుంది. కాని అణుబాంబు చాలా శక్తివంతమైనది. విషపూరితమైనది. దాని ప్రభావం కొన్ని కిలోమీటర్ల వరకూ ఉంటుంది.

నవీన్ : ఆ బాంబువేస్తే అంతవేడి పుడుతుందా తాతయ్యగారు?

తాతయ్య : అవునా నవీన్ ఆ వేడికి బట్టలు కరిగిపోయి ; కళ్ళుపేలిపోయి ; శరీరం కాలిపోతుంది. ఏ ప్రాణీ బ్రతకదు.

నవీన్ : ఊహించుకుంటేనే భయంగా ఉంది. ఇలాంటి బాంబు ఎప్పుడైనా వేసారా?

తాతయ్య : 1945లో రెండో ప్రపంచయుద్ధంలో హిరోషిమా ; నాగసాకి అనే పట్టణాలపై జర్మనులు వేసారు. కొన్ని లక్షల మంది చనిపోయారు ; మిగిలినవారు వికలాంగులయ్యారు. బాంబు ప్రభావం వల్ల ఇప్పటికీ ఒక మొక్క కూడా మొలవలేదు.

గోపి : మనదేశం మీద ఇలాంటి బాంబు ఎప్పుడైనా వేసారా?

తాతయ్య : ఇలాంటి అణుబాంబు వెయ్యలేదు కాని 1971లో చైనా - భారత్ యుద్ధంలో మనదేశంలోని అనేక పట్టణాలలో బాంబులు వేసింది. అందులో విశాఖపట్నంలో ఒక బాంబు పడింది. కాని అది పేలలేదు. దానిని విశాఖపట్నంలోని మ్యూజియంలో భద్రపరిచారు. ఆ యుద్ధంలో మనదేశం గెలిచింది.

గోపి గాయత్రి నవీన్ : దాన్ని మాకు చూపించవా తాతయ్యా ......

తాతయ్య : సరే రేపు ఆదివారం కదా వెళ్దాం లే ....... ముందు మీరు స్కూలుకు బయలుదేరండి.

## రెండవ సన్నివేశం

ఇదే ఇదే నా దేశం ........ ఇదే ఇదే ......... ఆ ......... ఆ ....... ఆ
ఇదే ఇదే నా సర్వం ....... ఇదే ఇదే
గంగా ; గోదారి ; పుణ్యనదుల ఒరవడిలో
శాంతి దూత మనపతాక విరజిమ్మేకాంతిలో
ప్రజాస్వామ్య పరిపాలన యుగయుగాలు నిలవాలని
కరుణామయి కన్నతల్లి కోరుకున్న దేశమిదే
ఇదే - ఇదే - నాదేశం

యుద్ధాలూ ; అలజడలూ వినాశనం లేకుండా
అందర మొక్కటై కలిసుందాం విడకుండా
శాంతియుతంగా సాధిద్దాం ఏదైనా
గాంధీ గౌతమిబుద్ధుల ఆశయాలే ధ్యేయంగా

ఇదే - ఇదే - నాదేశం

తాతయ్య : (ఆటోలో వెళ్తున్న శబ్దం పక్కన వాహనాల శబ్దాలు) ఇదేరా విశాఖపట్నం బస్‌స్టేషన్ ఇక్కడినుండి మనం మ్యూజియంకి వెళ్లాం.

తాతయ్య : (ఆటో ఆగిన శబ్దం) దిగండర్రా పిల్లలరా ఇదే మ్యూజియం

తాతయ్య : ఆ గదిలో రాజుల కాలంలో వాడిన కత్తులూ ; బళ్ళెములు ; తుపాకులూ ; సైనికులువాడే కవచాలూ వుంచారు. చూద్దాం పదండి.

గోపి : అబ్బ ఎన్ని కత్తులో ; ఎంత పెద్దగా వున్నాయో బళ్ళాలు ......

గాయత్రి : ఇవి రాజుగారి కుర్చీలూ, అబ్బ ఆ పల్లకి ఎంతబాగుందో చూడు తాతయ్యా!

నవీన్ : నాకు ముందు బాంబు చూడాలని వుంది అక్కడికి వెళ్దామా గోపి

తాతయ్య : తొందరెందుకురా నవీన్ వెళ్తున్నాం గదా అదిగో అక్కడవుంది.

నవీన్ : బాంబంటే గుండ్రంగా వుంటాదనుకున్నాను. తాతయ్యాగారూ ఇది రాకెట్‌లాగా వుందే దీనిబరువెంత?

తాతయ్య : ఇది 350 kg.లు వుంది ఇది విమానం నుండి క్రింద పడిన వెంటనే పెద్ద శబ్దంతో పేలుతుంది. కాని దీనిని పేలకుండా చేసేసారు.

గోపి : ఆ ఫోటోలేమిటి తాతయ్యా.

తాతయ్య : అవి యుద్ధం జరుగుతున్నప్పుడు తీసిన ఫోటోలు విమానాలు బాంబులు వెయ్యటం ; ఆ ఓడ చూడండి ఎంత పెద్దగా వుందే ఎన్ని విమానాలను మోస్తుందో అవన్ని యుద్ధ విమానాలే.

గాయత్రి : అవన్ని మనదేశంలో తయారు చేసినవేనా తాతయ్యా?

తాతయ్య : కొన్ని మనదేశంలో తయారుచేసినా ; మరికొన్ని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్నాం. అలాగే మనదేశంలో దొరకే ఇనుప ఖనిజాన్ని జపాన్ ఎగుమతి చేస్తున్నాం. ఇలా దేశాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయనమాట.

గోపి : అంటే దేశాల మధ్య మంచి సంబంధాలు వుండాలి అసలు యుద్ధాలు రాకుండా ఆపలేమా?

తాతయ్య : ఆపగలంరా గోపి

గోపి : ఎలా ఆపటం?

తాతయ్య : దేశాల మధ్య వచ్చే గొడవలు పరిష్కరించడానికి ఒక సంస్థ వుంది. దాని పేరే ఐక్యరాజ్యసమితి

గాయత్రి : అది ఎక్కడ వుంది?

తాతయ్య : రెండుసార్లు ప్రపంచయుద్ధాలు చూసిన తర్వాత మూడోసారి యుద్ధం వస్తే భూమి మీద ఒక జీవి కూడా మిగలదనే ఉద్దేశంతో సుమారు 50 ఏళ్ళక్రితం అక్టోబరు 24న న్యూయార్కులో ఐక్యరాజ్యసమితిని ఏర్పాటు చేసారు.

గాయత్రి : అది ఏం చేస్తుంది తాతయ్యా?

తాతయ్య : దేశాల మధ్య యుద్ధాలు రాకుండా చూస్తూ అందరూ సమానమేనని ప్రపంచ శాంతిని కోరుకుంటుంది. అన్ని దేశాలను తనలో సభ్యులుగా చేర్చుకోవడానికి కృషి చేస్తుంది.

గాయత్రి : మొత్తం ఎన్ని దేశాలు సభ్యత్వం పొందాయి తాతయ్యా?

తాతయ్య : మొత్తం 190 దేశాలు చేసాయి. మనదేశం స్వాతంత్ర్యానికి ముందే, సభ్యత్వం పొందింది అందులో అన్ని దేశాల ప్రతినిధులు ఉంటారు. వారందరికి పెద్ద కోఫి అన్నన్. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి. ప్రతి సంవత్సరం అక్టోబరు 24న ఐక్యరాజ్యసమితి దినోత్సవం జరుపుకుంటున్నాం.

నవీన్, గోపి : అవును తాతయ్యగారు! ఆ రోజు మా పాఠశాలలో మా టీచర్ మంచి పాటను కూడా నేర్పించారు.

తాతయ్య : ఒకసారి పాడు ; వింటాను

నవీన్, గోపి : ఐకమత్యమే కద ఇలలో శాంతికి సాధనము
అనేక దేశాల కలయికకే వెలసిందీ సమితి
అసమానతలను దూరంచేసి యుద్ధ భయాన్నే తొలగించి
మానవులంతా ఒకటేనంటూ స్నేహహస్తాన్ని అందించి
దేశాలమధ్య శాంతిని పెంచే ఒకే ఒక సమితి
అదే ఐక్యరాజ్యసమితి

ఐకమత్యమే

మానవహక్కుల రక్షించీ విభేదాలను తొలగించి
కులమత భేదం లేకుండా అభివృద్ధిని సాధించి
నూటతొంభై దేశాలను సభ్యదేశాలు కాగా
అరవై వేల ఉద్యోగులూ నిత్యం పరిరక్షించగా
ప్రపంచశాంతిని నెలకొల్పే ఐక్యరాజ్యసమితి ; మనఐక్యరాజ్యసమితి.

# నేతాజి - సుభాష్ చంద్రబోసు

| | | |
|---|---|---|
| విషయం | : | ప. వి. । |
| తరగతి | : | 5వ తరగతి |
| పాఠ్యాంశం | : | జాతీయ ఉద్యమ నాయకులు |
| స. పాఠ్యాంశం | : | నేతాజి - సుభాష్ చంద్రబోసు |
| సమయం | : | 15 నిమిషాలు |
| ఫార్మెట్ | : | ఏకపాత్రాభినయం పాట గల ఫీచర్ ఫార్మెట్ |
| పాత్రధారులు | : | 1. టీచర్ |
| | | 2. సరోజ - విద్యార్థులు |
| | | 3. బోసు - విద్యార్థులు |
| | | 4. ఝాన్సీ - విద్యార్థులు |

**కనీస అభ్యాస్యసామర్థ్యాలు :**

విద్యార్థులు, మానవుని గతానికి, వర్తమానానికి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించి గోల్‌మాల్ ఉన్న విషయాలను సరైన దృక్పథంలో ఉంచడానికి ప్రయత్నిస్తారు.

**లక్ష్యాలు :**

1. దేశం నలుమూలలో ఉన్న ప్రజలు జాతీయ పోరాటంలో పాల్గొనటాన్ని గుర్తిస్తారు.
2. స్వాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్ జరిపిన స్వాతంత్ర్య పోరాటం చరిత్రను ప్రశంసిస్తారు.
3. స్వాతంత్ర్యం విలువైనదని - కష్టమైనదాన్ని భద్రంగా రక్షించుకోవాలని గ్రహిస్తారు.

రచయిత్రి :
శ్రీమతి ఎల్. శ్రీదేవి
సహోపాధ్యాయిని
మం. ప. ప్రా. పాఠశాల
పెదగదిలి - 530 040
చినగదిలి మండలం
విశాఖపట్నం జిల్లా.

సరోజని : ఏయ్! ఝాన్సీ, కస్తూరి, ఇందిర, బోసు, త్వరగా రండి, పిల్లలు టీచరుగారు క్లాసులోకి వచ్చేస్తున్నారు.

ఝాన్సీ : ఏయ్! బోసు ..... క్విజ్‌లో మేమే ..... గెలుస్తాము. చూసుకో .....

బోసు : అలాగే! చూద్దాములే ఝాన్సీ - రాణి

టీచర్ : పిల్లలు! మీరందరు రడీనా ..... ఇంటర్‌వెల్ ముందు కూర్చున్నట్లే ..... ఎవరి గ్రూపుల్లో వారు కూర్చోండి.

పిల్లలు : అలాగే టీచర్ ....

బోసు : టీచర్! మా మార్కులెంతో చెప్పరా?

టీచర్ : సరోజ గ్రూపుకి - 3 మార్కులు
ఝాన్సీ గ్రూపుకి - 4 మార్కులు
బోసు గ్రూపుకి - 4 మార్కులు
వచ్చాయ్యారా .... సరే ......
స్వరాజ్యం నా జన్మహక్కు అని చాటి చెప్పినది ఎవరు ?

ఝాన్సీ : తిలక్ టీచర్.

టీచర్ : కరెక్ట్ బాల గంగాధర్ తిలక్
మితవాది అయిన రాజకీయవేత్త ఎవరు?

బోసు : గోఖలే టీచర్

టీచర్ : కరెక్ట్. గోపాలకృష్ణ గోఖలే. ఏం! సరోజ ...... మాట్లాడటం లేదు. పోనీ ..... ఇప్పటివకరు నీవు తెలుసుకున్న నాయకుల పేర్లైన చెప్పు.

సరోజ : టీచర్‌గారండీ! నేతాజి అన్నయ్య మిమల్ని కేసట్ అడగమన్నాడండి.

టీచర్ : సరే, మధ్యాహ్నం ఇస్తానులే ..... కానీ, ...... సంగతి ఏమిటి?

సరోజ : వాళ్ళకి ఏకపాత్రాభినయం పోటీ, పాటల పోటీ వుందటండీ .....

బోసు : టీచర్! ఏకపాత్రాభినయం ఎలా చేస్తారండీ? చెప్పరా

ఝాన్సీ : టీచర్‌గారండీ! నిన్న మాకు ..... కేసెట్ వినిపిస్తానన్నారండి.

టీచర్ : ఏ కేసట్ అర్రా?

ఝాన్సీ : సుభాష్ చంద్రబోస్ కేసట్ అండి

టీచర్ : సరే! .... సరోజ ఇలారా అమ్మ ప్రభావతి టీచర్‌గార్ని అడిగి టేపురికార్డను తీసుకొనిరా.

సరోజ : అలాగే టీచర్

టీచర్ : ఆ .... ఆ .... ఆ టేబుల్‌పై పెట్టు. కేసట్ నేను పెడ్తానులే .....
పిల్లలు! అందరూ నిశ్శబ్దంగా, చక్కగా వినండి.
బోసు! టేపు ఆన్ చెయ్యవమ్మా!

మీరందరు స్వేచ్ఛా విహంగులై పదం పదం కలిపి కదం త్రొక్కుతూ పరమ కిరాతక బ్రిటీషు సామ్రాజ్య దురీదహంకారాన్ని చల్లార్చండి.

ఈ పరిస్థితులలో ఆవేశమే కాదు. ఆత్మ స్థయిర్యం కావాలి.

ప్రతీ ఒక్కరు పిడికిలి బిగించి, నడుముకట్టి, భారతమాత స్వేచ్ఛావాయువులు హరిస్తున్న ఈ తెల్లవాళ్ళ ప్రభుత్వాన్ని తుది ముట్టించండి. మీ అందరి కండబలం, గుండెబలం నిండుగ నాకందిస్తే .... నిరంతర, నిరంకుశ, బ్రిటీషు తోత్తులపై అంకుశములు ప్రయోగించు సమరసన్నాహములు సాగించగలను.

మనదేశ సంపద కొల్లగొట్టి అధికార గర్వంధులను తరిమి, తరిమి పోగులు పెట్టగలను.

అవిగో! విప్లవ కిశోరముల గర్జనలు, అవిగో స్వాతంత్య్ర పిపాసుల ప్రణవ నినాదములు, తెల్లవాళ్ళ ఉదరములు ప్రజ్వలింపజేయు అజాద్ హింద్ పౌజ్ రణదుందుభులు.

ఇంక్విలాబ్ జిందాబాద్

అజాద్‌హిందాపౌజ్ జిందాబాద్

ఛల్లో ఢిల్లీ!

అమర నేతాజీ జిందాబాద్

వందేమాతరం! వందేమాతరం

ఓ స్వేచ్ఛా స్వాతంత్ర్య సమర రధసారధులైన భారత ప్రజలారా! ఈ సుభాష్ చంద్రబోస్ జీవితం. భారత భూమిలో నవజీవన జ్యోతులు వెలిగించి, చీకట్లు పారద్రోలు వరకు అంకితం.

తెల్లజాతి ఉక్కుపాదములు మన గుండెలపై మోపి, నొక్కి, నొక్కి కన్నెత్తి చూడనివ్వకుండా చిత్ర హింసలు పెట్టి నరకూపములోకి నెట్టి మన సంపదలు కొలగొట్టి, అష్ట ఐశ్వర్య భోగ భాగ్యములు మృష్టాన్నాలు మెక్కి, మనపైనే ఎక్కి కూర్చుంటున్నారు.

**ఓ భారత సోదర వీరులారా!**

ఓ నా భారత ప్రజలాలా! మనదేశపు దాస్యశృంఖలాలు చేధించు దేశభక్తులను, సత్యాగ్రగ సమర యోధులను భీభత్స దృశ్యాలతో జలియన్ వాలాబాగ్‌లో జరిగిన మారణహోమం మరచిపోయితిరా! నిట్టనిలువన ప్రాణము లూడబెరికిన చంద్రశేఖర్ అజాద్ వీర భగవత్ సింగ్, వీర సావర్కార్. ఒకరేమిటి ..... ఇంకెందరెందరో దేశభక్తులు వీర స్వర్గాన్ని అలంకరించారు. పాపపంకిలమైన తెల్లవాళ్ళ చరిత్ర మన ధరిత్రిపై తుడిచి పెట్టుటకు, తుది వరకు విశ్రమించక మనందరం పురోగమించాలి. ఇదే నా అంతిమ కోరిక.

భారతదేశానికి బంధవిముక్తో, దేశ బంధువులకు ముక్తో జరిగి తీరాలి. రండి! రండి. ముందుకు రండి. ఓరే! తెల్లజాతి ముష్కరులారా! మీ పాపం వూరికే పోదురా! వీరశక్తి మిమ్మలను, మీ అధికారాన్ని దగ్ధం చేస్తుందిరా! అంతిమ విజయం మాదేరా!

భారతయోధుల్లారా! అంతిమ శ్వాస వదిలేవరకు తుపాకీలు గుళ్లు వదలండి. ఇక నాకు శెలవు. మీకు దూరమవుతున్న, మీ హృదయాలకు దూరంకాలేను మళ్ళీ. ఎన్నాళకో ..... మిమల్ని దర్శించగలవో .... లేదో ?

భారత మాత వందనములు
భారత వీరులారా అభినందనలు
కోరిక సాధించి తీరుతాం? సాధించి తీరుతాం
అజాద్ ఫాజ్ వీరులారా!
జైహింద్

| | | |
|---|---|---|
| టీచర్ | : | టేప్ ఆఫ్ చెయ్యి బోసు |
| ఝాన్సీ | : | అయితే చాలామంది మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు కదండీ? |
| బోసు | : | అవును, గాంధీ, గోఖలే, తిలక్, నెహ్రూ అల్లూరి సీతారామరాజు, ఇంకా ఎందరెందరో ఉద్యమ నాయకులు ఉన్నారు. నేను కూడా ఉద్యమ నాయకుడినే తెలుసా? |
| ఝాన్సీ | : | ఎలా? |
| బోసు | : | నా పేరేమిటి? బోసు కదా |
| ఝాన్సీ | : | ఓస్! నువ్వు ఆ బోసే ఎందుకు ఆవ్వాలి? మొక్కలు కనిపెట్టిన బోసు అవ్వచ్చు కదా! |
| సరోజ | : | ఆ బోసు ఎవరు? ఈ బోసు ఎవరు? అలా అయితే, ఝాన్సీ, నేనూ ఉద్యమ నాయకులమే |

బోసు : ఎలా?

సరోజ : నా పేరు సరోజని తన పేరు ఝూన్సీ కదా!

బోసు : అయితే! నేను ఆ బోసునే

టీచర్ : ఏయ్! పిల్లలు! ఇలా రండి.. గొడవపడకండీ.

నేతాజీ : సుభాషు చంద్రబోస్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు - ఉద్యమ నాయకుడు జగదీశ్ చంద్రబోస్ - మొక్కలలో ప్రాణం ఉంటుందని కనిపెట్టారు. శాస్త్రవేత్త

ఝూన్సీ : టీచర్, మరి సుభాష్ చంద్రబోసు విమాన ప్రయాణంలో చనిపోయారంటా కదండీ! నిజమేనా చెప్పరా? సుభాష్ చంద్రబోస్ గూర్చి చెప్పండి టీచర్

టీచర్ : మధ్యాహ్నం పీరియడ్‌లో చెప్పుతానులేండి.

బోసు : అది కాదు టీచర్ ఇప్పుడే చిన్న కథ లాగైనా చెప్పండి టీచర్.

టీచర్ : సరే, మీకందరికి అంత ఆసక్తిగా ఉంటే, ఇప్పుడే చెప్పుతాను.

- సుభాష్ చంద్రబోసు 1897వ సంవత్సరం ఒరిస్సా రాష్ట్రంలో కటక్‌లో జన్మించారు. వీరిని నేతాజీ అని కూడ అంటారు.
- కేంబ్రిడ్జి యూనివర్సిటిలో ఐ.సి.ఎస్ పరీక్ష పాస్ అయ్యారు.

ఝూన్సీ : వారు ఐ. పి. యస్ పదవి వదులుకున్నారట

టీచర్ : అవును ఐ. పి. యస్ అనేది ఉత్తమపదవి బ్రిటిష్ వారిపై రాజభక్తి కల్గియుండుటకు ఇష్టపడక ఆ పదవి వదులుకుననారు.

- గాంధీగారిలా నేతాజీ అహింసావాదికాదు శాంతితో స్వాతంత్ర్యం పొందలేదని ఆయుధ పోరాటం తప్పనిసరని నమ్మారు.
- రెండవ ప్రపంచయుద్ధం సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ అదే అజాద్ హింద్ ఫౌజ్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఫార్వర్డ్ బాక్‌ను నెలకొల్పారు..
- నేతాజీ వారి అనుచరులు జైహింద్, డిల్లీఛల్ అనే నినాదాలతో కదం తొక్కుతూ ఆయుధ పోరాటం జరిపారు.
- 1938 - 39వ సంవత్సరంలో కాంగ్రెసు సెషన్సుకు అధ్యక్షత వహించారు.
- 1941 సంవత్సరంలో కలకత్తా జైలు నుండి తప్పించుకొని జర్మనీ వెళ్ళిపోయారు. అటునండి సింగపూర్ వెళ్ళి స్వాతంత్ర్యం కోసం పోరాడే వీరులకు శిక్షణ ఇచ్చారు.
- వీరు జర్మనీ, సింగపూర్‌లో శిక్షణపొందారు.
- సింగపూర్‌లో 1943, అక్టోబర్ 21ని ప్రొవిషినల్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు.
- అంతేకాదు, అండమాన్ వెళ్ళి అక్కడ జాతీయ జెండా ఎగురవేశారు.

- 1944లో బ్రిటిష్‌పై దండెత్తి పరాజయం పొందారు. కానీ వారి ప్రయత్నం ఎందరో భారతీయుడికి స్వాతంత్ర్య ఉద్యామానికి స్ఫూర్తి కలిగించింది.

టీచర్ : 1945వ సంవత్సరంలో విమాన ప్రమాదంలో (నేతాజీ) వారు మరణించారని అంటారు.

బోసు : టీచర్‌గారండి? నేను పెద్ద అయ్యాక సైనికుడ్ని అవుతాను. మన దేశాన్ని రక్షిస్తాను.

సరోజ : టీచర్! మరి, నేతాజీ అన్నయ్య అదంతా చెప్పగలడా అండి.

బోసు : ప్రయత్నిస్తుంటే - అదే వస్తుందని అనగనగరాగ మతిశయిల్లుచు నుండు అని అంటారు కదా!

ఝాన్సీ : టీచర్? మాకు డాన్సు పాట నేర్పుతానని అన్నారు.

టీచర్ : ఎప్పుడు ఇదే హుషారు పాఠాలు, పాటలు, ఆటలు, మొదలగు వాటిలో ఉండాల్లరా! సరే! నేను పాడినట్లు మీరు పాడాలి శ్రద్ధగా వినండి.

**పాట** :

మాతృదేవోభవ! పితృదేవోభవ
ఆచార్య దేవోభవ! సైనిక దేవోభవ
చిరంజీవ! సుఖీభవ! అమరజీవ!
సైనికదేవా....

1. జననీ జన్మ భూమి కోసం ......
యుద్ధభూమిలో సైనిక వేషం
మారణాయుధం చేతబట్టుకొని
రక్షణనిచ్చే జీవుల దేవుడు
చిరంజీవి

2. అమరజీవుల అంకిత భావం
భారతీయులకు అమృత జీవం
తమ సోదరుల సుఖాలకోసం
బలాయెను మన సైనికుడు
చిరంజీవి

3. ఇల్లు, వాకిలి మనసు, దేహం
శాంతి భద్రతలు దేశమకిచ్చి
సరిహద్దులలో తాను వసిస్తూ
దేవుడాయెను మన సైనికుడు

<u>పాట</u> : సైనికుడు ...... మన సైనికుడు
భారతమాత ముద్దు బిడ్డడు .......
భారతీయుల ఏకైక దేవు ......

టీచర్ : మరి పిల్లలు! ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ నాయకులకు ఈనాటి సైనికులకు పోలికలు, తేడాలు ఏమున్నాయో చెప్పగలరా?

ఝాన్సీ : ఆనాడు దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించుటకు పోరాడారు.

బోసు : ఈనాడు దేశంపై శత్రువుల దాడి జరగకుండా, పోరాడి, కాపాడుతున్నారు.

టీచరు : మరి తేడాలు?

బోసు : అప్పుడు అన్ని రాష్ట్రాలు వారు, అన్ని మతాలు వారు అన్ని కులాలువారు, కుల, మత, లింగ వివక్షత లేకుండా కలిసిపోయి ..... భారతదేశం నా మాతృభూమి ...... భారతీయులందరు నా సోదరలంటూ ఏకమై పోరాడారండి.

ఝాన్సీ : ఈ రోజుల్లో మత పోట్లాటలు, కులాల పోట్లాటలు, రాష్ట్రాలు మధ్య గొడవలు, ఎక్కడ చూసిన భయం, భయం కదండీ?

టీచర్ : సరే! ఇంతకీ మీరేమి గ్రహించారు?

పిల్లలు : స్వాతంత్ర్యం విలువైనదీ ..... కష్టమైన దాన్ని భద్రంగా రక్షించుకోవాలని.

టీచర్ : బాగా చెప్పారా! బెల్ అయ్యింది. భోజనం చేసి త్వరగా రండి.

పిల్లలు : అలాగే టీచర్. థ్యాంక్ యూ టీచర్.

# కవిత్రయం

| | | |
|---|---|---|
| విషయం | : | తెలుగు |
| తరగతి | : | 5వ తరగతి |
| పాఠం | : | కవిత్రయం |
| సమయం | : | 15 నిమిషాలు |
| ఫార్మట్ | : | ఫీచర్ ఫార్మెట్ |
| పాత్రధారులు | : | 1. సత్తెమ్మ : శశి తల్లి |
| | | 2. శశి : విద్యార్థి |
| | | 3. భాస్కర్ : మాస్టరు |
| | | 4. టీచర్ : (పిల్లలు - అప్పన్న) |

లక్ష్యాలు :

1. 5 : 2 : అపరిచిత సన్ని వేశాలలో సంభాషణలు అవగాహనతో వినడం
2. 5 : 2 : సామాన్య పరిచిత ఇతివృత్తాలను గూర్చి మాట్లాడం
3. 5 : 3 : సన్ని వేశాలు, సంఘటనలు వర్ణించడం
4. 5 : 2 : ముద్రణలో ఉన్న అంశాన్ని, చేతిరాతను స్వేచ్ఛగా చదవడం
5. 5 : 3 : లఘు రచనలు చేయడం
6. 5 : 1 : నామవాచకాలు, క్రియరహిత వాక్యాలు రాయడం
7. 5 : 1 : కవిత్రయం గూర్చి అధ్యయనం చేయడం

రచయిత్రి :

శ్రీమతి. ఎల్. శ్రీదేవి
సహోపాధ్యాయిని
మం. ప. ప్రా. పాఠశాల
చెదగదిలి - 530 040
చినగదిలి మండలం
విశాఖపట్నం జిల్లా
ఆంధ్ర ప్రదేశ్
ఇంటి పోన్ నెంబరు - 0821 - 2569851

శ్రీమతి ఎల్. శ్రీదేవి
డోర్ నెంబరు 16-1-32
కలక్టర్ ఆఫీసు వద్ద
మహారాణి పేట
విశాఖపట్నం జిల్లా
ఆంధ్ర ప్రదేశ్
పిన్ కోడ్ - 530 002.

## మొదటి రంగం

శశి : అమ్మా ! అమ్మా ! ఈ రోజైన భాస్కర్ మాస్టర్‌గారింటికి తీసుకెళ్ళలేవా? రేపటికి. ప్రాజెక్టువర్కు, హోంవర్కు తెచ్చేయాలని మా టీచర్‌గారు అన్నారమ్మా !

సత్తెమ్మ : కాసేపు ఆగాక పోదామేలే శశి

శశి : అమ్మ ! బయలుదేరే ...... నేను చాలా రాసుకోవాలి.

సత్తెమ్మ : పదవే ! ఓ పట్టాన ఏదైనా వదలిపెట్టవు కదా !

## రెండవ రంగం

శశి : అమ్మా ! భాస్కర్ మాస్టరింట్లో చాలామంది ఉన్నారే ..... నాతో మాట్లాడుతారో ? లేదో ?

భాస్కర్ : రా సత్తెమ్మ ఇలా వచ్చి కూర్చో ఏమి శశి - బాగా చదువుకుంటున్నావా ?

సత్తెమ్మ : మీరు ఎదో సెప్పుతున్నారు కదా ..... సెప్పండి బాబు ..... మా శశి కేదో నాలుగు ముక్కలు సెప్పుతారని .....

భాస్కర్ : ఏమిటి శశి ?

శశి : కవిత్రయంలో కవులు - మహాభారతంలో పర్వాలు గూర్చండి.

భాస్కర్ : ఓహో ! మంచి సమయానికే వచ్చావు. ఇప్పుడు అదే చెప్పుతున్నాను. మహాభారతం ఎవరు రాశాడో తెలుసా?

శశి : వేద వ్యాసుడండీ

భాస్కర్ : అవును వేదవ్యాసులకు కృష్ణ ద్వైపాయనుడు అనే పేరు కూడ ఉంది. ఈయన తండ్రి పరాశరుడు తల్లి సత్యవతి. వీరు వేదాన్ని నాలుగు భాగాలుగా విభాగం చేశారు.

శశి : అవునండి. అవి ..... ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదండి.

భాస్కర్ : సత్తెమ్మ ! మీ శశి బాగానే చదువుకుంటుందే రోజా - నా వద్దకు పంపించు మంచి విషయాలు తెలుసుకుంటుంది.

సత్తెమ్మ : అలాగే బాబయ్యా! చాలా సంతోషం నేను ఇంటికి వెళ్ళతానండీ. శశిని తర్వాత పంపండయ్యా .....

భాస్కర్ : వేదవ్యాసులు వారు /తనకాలంనో జరిగిన మహాభారత కథను గ్రంథంగా రాశారు, ఇంకా 18 పురాణాలు రాశారు. అవును శశి, మహాభారతంలో పాత్రలు తెలుసా?

శశి : భీముడు, అర్జునుడు, కృష్ణుడు, ధర్మరాజు, భీష్ముడు, ద్రౌపది, ధృతరాష్ట్రులు ....

భాస్కర్ : బాగానే భారతంలోని పాత్రధారుల పేర్లు చెప్పుతున్నావే .....

శశి : మాస్టరండీ : భారతంలో పర్వాలున్నాయని ఆదిపర్వం, సభాపర్వం నన్నయ రాశారని అరణ్యపర్వం సగం వరకే నన్నయ్య రాశారని అంటారండి. నాల్గవ పర్వం మొదలు 18 పర్వం వరకు తిక్కన్న రాశారని. అరణ్యపర్వం ఎర్రన్న పూర్తి చేశారని పుస్తకంలో ఉంది కదండి అసలు ఎన్ని పర్వాలు? అవి ఏమిటో చెప్పరండీ.

భాస్కర్ : మంచి ప్రశ్న వేశావు తల్లి! వ్యాసులు వారు సంస్కృతంలో రాసిన మహాభారతాన్ని తెలుగులో అనువదించిన వారే ఈ కవిత్రయం వారే ....

శశి : నన్నయ్య, తిక్కన్న, ఎర్రన .....

భాస్కర్ : తెలుగుజాతికి పలుకు నేర్పిన
వెలుగులెవరో చెప్పగలరా?

ఆది కావ్యం మేలు కొలపగ
వ్యాస భారత మంద జేసిన
నన్నయే - మొదటి వెలుగండి .....

వీరు మహాభారతంలో మొదటది ఆదిపర్వం రెండవ సభాపర్వం, మూడవదైన అరణ్యపర్వం సగం వరకే రాశారు.

శశి : మాస్టరండీ పర్వాల గూర్చి చెప్పారా?

భాస్కర్ : మహాభారతంలో మొదటది ఆదిపర్వం. అందులో పాండవులు కౌరవులు పుట్టి పెరగటం ఉంటుంది.

- రెండవది సభాపర్వం - ధర్మరాజుకి మయసభ కట్టించి ఇవ్వడం మాయ జూదం ఆడటం
- మూడవది అరణ్యపర్వం - అందులో పాండవ వనవాసం ఉంటుంది.
- నాల్గవది - విరాటపర్వం.
  పాండవులు విరాటుని కొలువులో అజ్ఞాతవాసం చెయ్యటం.

- ఐదవది - ఉద్యోగపర్వం

అప్పన్న : బాబయ్యా! అప్పుడు ఉద్యోగాలు ఎలా వస్తాయో చెప్పేవారా?

భాస్కర్ : ఏమి అప్పన్న మీ అబ్బాయి ఉద్యోగం గూర్చేనా నీ ఆత్రుత వస్తుందిలే అప్పన్న

శశి : మాస్టరండీ - ఉద్యోగపర్వంలో

భాస్కర్ : పాండవులు రాజ్యం ఇవ్వమని కోరుతూ శ్రీకృష్ణుడు రాయభారానికి వెళ్లటం

- ఆరవది - భీష్మపర్వం - అందులో భగవద్గీత, భీష్ముని యుద్ధం ఉంటాయి.
- ఏడవ, ఎనిమిదవ పర్వాలు - ద్రోణ పర్వము, కర్ణపర్వం ద్రోణుడు, కర్ణుడు యుద్ధం చేయటం
- తొమ్మిది - శల్యపర్వం. శల్యుడు చేసిన యుద్ధం దీనిలో కౌరవులు నూరుగురు చనిపోతారు

అప్పన్న - బాబు! కౌరవులు అందరు చనిపోలేదా ..... ఇంకా భారతం ఎందుకు బాబు.

భాస్కర్ : భారతం అంటే పాండవులు - కౌరవులు యుద్ధమే కారు అప్పన్న..... నల్లురి బాగు కోరుట నేర్చు

తందానా తాన తందనానా

నల్లురిలో నడుచుట నేర్చు

తందానా తాన తందనానా

నల్లురి మేలు తలుచుట నేర్చు

తందానా తానా తందనానా

నాలుగు పాదముల ధర్మం

తందానా తానా తందనానా

శశి : మాస్టరండీ మరీ పదవ పర్వం

భాస్కర్ : నీలో మంచి శ్రద్ధ ఉంది శశి. బాగా విను

- పదవపర్వం - సౌప్తిక పర్వం నిద్రపోతున్న పాండవుల పిల్లల్ని అశ్వద్ధామ చంపటం.
- పందకొండవది - స్త్రీ పర్వం - యుద్ధంలో - చనిపోయినవారి దేహాలను చూచి, వారి స్త్రీలు - దుఃఖించడం.
- పన్నెండవది - శాంతిపర్వం
- పదమూడవది - అనుశాసన పర్వం - ఈ రెండు పర్వాల్లోనూ అంపశయ్య మీద పడుకున్న భీష్ముడు సమస్తధర్మాలను బోధించడం.

- పదనాల్గవది - అశ్వమేధ పర్వం - ధర్మరాజు అశ్వమేధయాగం చేయడం.
- పదిహేనవది - ఆశ్రమాస పర్వం
  ధృతరాష్ట్రుడు ఆశ్రమవాసానికి పోవడం
- పదహారవది - మౌసల పర్వం
  యాదవులంతా యుద్ధం చేసి నశిస్తారు.
- పదఏడవది - మహాప్రస్థాన పర్వం
  పాండవులు, ద్రౌపది ధర్మదేవతలో కలిసి ప్రయాణం చేయటం
- పద్దెన్మిది - స్వర్గారోహణ పర్వం - పాండవులు,
  ద్రౌపది స్వర్గానికి చేరుకోవడం.

శశి : మాస్టరండీ! చాలా బాగా చెప్పారండి. మరి కవులపై ఒక పాట వుంటే చెప్పారా?

భాస్కర్ : చూపుగలవాడే కవి .......
చూపగలవాడే కవి .......
ఏది సత్యం? ...... ఏది నిత్యం ........
ఏది ధర్మం ....... ఏది కర్మం
ఏది లోక హితం ....... ఏది మన కర్తవ్యం ......
తెలుసుకున్నవాడే కవి
తెలుపగలవాడే కవి
మన వాల్మీకి ఒక కవి
మన వ్యాసుడొక కవి

లాల - లాలలా - లాల

శశి : మాస్టరండీ. మరి మిగతా కవులపై కూడా .....

భాస్కర్ : ఇదిగో! ఈ పుస్తకంలో కవులపై పాట వుంది రాసుకో రేపు తెచ్చి ఇద్దావుగానిలే .....

శశి : మరి ఎలా పాడాలండీ

భాస్కర్ : తెలుగు జాతికి పలుకు నేర్పిన
ఆ బాణీలోనే పాడు ..... సరేనా

శశి : అలాగేనండీ. ప్రతీరోజు నేను రావచ్చాండి?

భాస్కర్ : రావచ్చు శశి పిల్లలంతా నీలాగే భక్తి శ్రద్ధలలో విద్య నేర్చుకుంటే మంచి పౌరులుగా తయ్యారవుతారు. జననీ జన్మభూమి ఋణం తీర్చుకుంటారు.

శశి : నమస్తే అండి! వస్తానండి!

## మూడవ రంగం

టీచర్ : పిల్లలూ! ప్రాజెక్టు వర్కు పూర్తి చేశారా?

పిల్లలు : చేశామండీ

టీచర్ : ఏమిటి శశి అలా ఉన్నావు?

శశి : మరి కవులపై నేనొక పాట రాసుకున్నానండి

టీచర్ : మరి సిగ్గుపడతావేమిటి? పాడు

శశి : చూసి పాడతానండి.

<u>పాట</u>

- తెలుగు పలుకున సకలధర్మము
  వెలుగు జేసే కవితలల్లిన
  తిక్కనా మరొక వెలుగండి .........
- అరణ్యపర్వము వెలుగున దెచ్చి
  అమృత భాండంగా తెలుగులకిచ్చిన
  ఎర్రన మరొక వెలుగండి .......
- తీయ తీయని భక్తి పలుకులు
  తేనెగా భాగవత మిచ్చిన
  పోతనా మరొక వెలుగండి .......
- జాతీయ వీరుల శౌరకథలను
  పలనాటి గాధగా వ్రాసి పాడిన
  కవి శ్రీనాధుడు జాతీయ వెలుగండి

టీచర్ : బాగా పాడావు. పాట ఎక్కడ సేకరించావు?

శశి : భాస్కర్ మాస్టర్‌గారి దగ్గరండి

టీచర్ : పిల్లలూ! ఇప్పుడొక ఆట ......
మిమ్మల్ని మూడు గ్రూపులంటే .......
నన్నయ్య, తిక్కన - ఎర్రన గ్రూపులన్నమాట ప్రతీ గ్రూపుకి కవులు గూర్చి
చిన్న వాక్యాల్లో చీటిలో రాసి ఇస్తాను. ముందుగా ఏ గ్రూపు కరెక్టుగా
పేర్చి చదువుతారో వారికి ఒక ఆట నేర్పుతాను.

- ఎవరి చీటిలు వారు తీసుకోండి
- ఎర్రన గ్రూపు ...... చేశాం టీచర్
- తిక్కన ..... చేశాం టీచర్

- నన్నయ ...... చేశాం టీచర్

ఎర్రన గ్రూపులో ఒకరు చదవండి.

శశి : నన్నయ రాజమహేంద్రవరంలో రాజరాజ నరేంద్రుని ఆస్థానంలో ఉండేవారు 11వ శతాబ్దం వారు.

- తెలుగులో నన్నయను `ఆదికవి' అంటారు
- ఆయనకు `వాగనుశాసనుడు' అని బిరుదు ఉంది
- తిక్కన నెల్లూరును పాలించిన మనుమసిద్ధి రాజువద్ద మంత్రిగా ఉండేవారు.
- 13వ శతాబ్దం వాడు
- వీరిని సోమయాజి అంటారు. (యజ్ఞం చేయుటచే)
- కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడనే బిరుదులు ఉన్నాయి.

ఎర్రన
- అద్దంకిని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థానంలో ఉండేవారు.
- 14వ శతాబ్దం వాడు
- ప్రబంధ పరమేశ్వరుడు శంభుదాసుడు అనే బిరుదులు ఉన్నాయి.
- హరివంశం, నృసింహ పురాణాలు రాశారు.

టీచర్ : గుడ్ ...... ఎర్రన గ్రూపు

టీచర్ : పిల్లలు! అందరికి కవిత్రయం గూర్చి తెలుసుకున్నారు కదా! రేపు ముగ్గురు పిల్లలు కవులుగా అభినయించాలి. సరేనా

పిల్లలు : అలాగే టీచర్

టీచర్ : సరే ..... ఒక చిన్న ఆట ...... ఎర్రన గ్రూపు ఇలా రండి. మిగతా గ్రూపు పిల్లలు వీరు ఎలా ఆడుతున్నారో గమనించండి. తర్వాత మీరు ఆడుదురు గానీ అందరూ గుండ్రంగా నిల్చోండి. గీసిన చిన్న వాటిలో నిల్చోండి. మ్యూజిక్ వస్తున్నంత సేపు పరుగెట్టాలి. మ్యూజిక్ ఆగగానే ఎవరు చిన్న వృత్తంలోకి వారు నిల్చోవాలి. పరుగెత్తండి ...... ఎవరు నిల్చున చోటా ఏమి రాసివుందో చూసుకోండి. కర్తకి ఉదాహరణ గల పదాలు వచ్చినవారు చెప్పండి - అదే వ్యక్తులు ఊర్లు, జంతువులు వస్తువుల పేర్లు తెలిపే పదాలు.

పిల్లలు : నన్నయ, నరేంద్రుడు, ఉపాధ్యాయుడు, కవి

టీచర్ : గుడ్! కర్మకి ఉదాహరణల గల పదాలు వచ్చిన వారు అవేనరా - కర్త ఏ పనులు చేస్తున్నదో తెలిపే పదాలు

పిల్లలు : భారతం, రాజ్యాన్ని పాఠం, కవిత్వం

టీచర్ : క్రియా పదాలు ...... పనిని తెలుపు పదాలు ......

పిల్లలు : పాలించేవారు, రాస్తారు, బోధిస్తాడు, రాశాడు.

టీచర్ : గుడ్! ఇప్పుడు క్రియలేని పదాలు ఎమైనా చెప్పగలరా? చెప్పండి.

శశి : అలాగే టీచర్?

ధ్యాంక్యూ టీచర్!

టీచర్ : క్రియలేని వ్యాక్యాలు చెప్పమంటే అలాగే ధ్యాంక్యూ అంటా వేమిటి?

శశి : మరి ......

అలాగే టీచర్ ......

ధ్యాంక్యూ టీచర్ !

అనే వాక్యాల్లో క్రియపదాలు లేవు కదండి.

టీచర్ : భలే చురుకైన పిల్లవి శశి నువ్వు ..... పిల్లలు! ఎరవరి గ్రూపుల్లో వారు కూర్చోండి. కవిత్రయం పాఠంలో క్రియలు లేని వాక్యాలు గుర్తించండి. నోటు పుస్తకంలో రాయండి.

పిల్లలు : అలాగే టీచర్.

# సైన్సు పాఠము

## ఆహారము - కంకి ధాన్యాలు

### పాత్రలు

తల్లి - సీతమ్మ

కుమార్తె - లత

తాతయ్య - లత తాతగారు

టీచర్ - తరగతి ఉపాధ్యాయురాలు

పాత్రలు - తాతయ్య, మనమడు, స్కూలు టీచరు, తల్లి, కుమారుడు సరేష్, లత, రవి


Script by:

K.Sundara Rao

Senior Lecturer

D.I.E.T., Vomavavalli

Srikakulam Dist

Andhra Pradesh

pin code - 532 001


ఇంటిలో వంటప్రాతల శబ్దము తాలింపుల శబ్దము, పిల్లలు ఆడుకునే శబ్దము.

సీతమ్మ : అమ్మ లతా మీ తాతయ్యగార్కి కేరేజ్ తీసుకువెళ్ళాలి ఈ రోజు నీకు స్కూలు లేదుకదూ

లత : అలాగేనమ్మా, ఈ రోజు మాకు సెలవు

సీతమ్మ : ఇదిగో కేరేజి జాగ్రత్తగా తీసుకువెళ్ళు.

లత : తాతయ్యా, తాతయ్యా నీకు కేరేజ్ తీసుకుచ్చాను. ఇదిగో తాతయ్యా

తాతయ్య : తీసుకురా! ఈ రోజు ఆకలి ఎక్కువగా ఉందిరా

లత : తాతయ్య, ఆ మనుష్యులు ఏంటి చేస్తున్నారు.

తాతయ్య : ధాన్యము పోతపోస్తున్నారు.

లత : తాతయ్యా, ధాన్యము ఎలా పండుతుంది.

| | | |
|---|---|---|
| తాతయ్య | : | వర్షాకాలంలో వరినాట్లు వేస్తారు, వరి చేలకు నీరు అందించి ఎరువులు వేస్తారు. అవి మూడు నెలలో కంకులు వేస్తాయి పంట పండిన తరువాత దానిని కోసి, నూరుస్తారు. అందులో ఉన్న పొట్టును వేరు చేయడానికి ధాన్యాన్ని ఎగర వేస్తారు. అదిగో వాళ్ళు చేస్తున్న పని అదేరా. |
| లత | : | తాతయ్యా ఇవేనా బియ్యముగా మారేది. |
| తాతయ్య | : | అవునురా, ధన్యాన్ని మిల్లులో పోసి బియ్యముగా చేస్తారు. |
| లత | : | ఓహో అలాగా, అవును తాతయ్య మనం బియ్యానే ఎందుకు ఆహారంగా తీసుకోవాలి. |
| తాతయ్య | : | ఒరేయ్ లత నీకు నేను సమాధానం చెప్పలేను, రేపు మీ టీచర్‌గార్ని అడిగి తెలుసుకో. |
| లత | : | అలాగే తాతయ్యా |
| టీచర్ | : | పిల్లలూ మీరందరూ హోమ్ వర్కు చేసారా? |
| లత | : | నేను చెయ్యలేదు టీచర్, నిన్న మాతాతయ్యకు పొలము కేరేజ్ తీసుకువెళ్ళాను, టీచర్ నేను మా తాతయ్యకు ధాన్యం ఎక్కడ నుండి వస్తుంది అని ప్రశ్న వేస్తే వరి కంకుల నుండి వస్తుందని చెప్పాడు నాకు అర్థకాలేదు. అర్థం చెప్పరా టీచర్. |
| టీచర్ | : | నేను మీకు 3వ తరగతిలోనే చెప్పాను నీవు మర్చి పోయావు వరి గోధుమ జొన్న రాగులు మొదలైన వాటిని కంకి ధాన్యాలు అంటారు వరికూడా కంకి ధాన్యమే ఈ కంకుల నుండి ధాన్యము వస్తుంది. |
| లత | : | మనము బియ్యాన్నే ఎక్కువగా ఎందుకు ఆహారంగా తీసుకుంటాము టీచర్. |
| టీచర్ | : | బియ్యములో పిండి పదార్థాలున్నాయి ఇవి మన శరీరానికి శక్తిని బలాన్ని యిస్తాయి. |
| లత | : | శక్తిని బలాన్ని యిచ్చే యింకే మన ఆహారపదార్థాలు ఉన్నాయో టీచర్ |
| టీచర్ | : | కంకిధాన్యాలన్నీ శక్తిని బలాన్ని ఏక్కువగా యిస్తాయి. |
| లత | : | అయితే మనం, ఆకుకూరలు, దుంపకూరలు, కాయకూరలు, పప్పులు అన్నీ మనం తింటున్నాం వాటిలో బలం లేదా టీచర్. |
| టీచర్ | : | అన్ని పదార్థాలలో అన్ని రకాల పోషక పదార్థాలున్నాయి. అనగా మాంస కృత్తులు క్రొవ్వులు, మూలకాలు, ఖనిజాలు మొదలగునవన్నీ మనము తినే ఆహార పదార్థాలలో ఉన్నాయి కొన్ని పదార్థాలలో కొన్ని పోషకాలు, ఎక్కువగా ఉంటాయి, మరి కొన్నింటి యందు తక్కువగా ఉంటాయి. |
| లత | : | మీరు చెప్పిన మాంసకృత్తులు, క్రొవ్వులు, మూలకాలు మొదలగునవన్నీ ధాన్యంలోను ఉంటాయా టీచర్ |

టీచర్ : ఓ అవన్నీ ఉంటాయ్. అందుచేతనే చాలామంది వరి అన్నాన్నే తిని జీవిస్తారు.

లత : టీచర్ మీరు మూలకాలు అని చెప్పారు నాకు అర్థం కాలేదు, మూలకాలంటే పదార్థాలా టీచర్

టీచర్ : భేష్ మంచి ప్రశ్న వేశావ్, మూలకాలు అంటే అసలు అర్థం ఆ పదార్థాలలో ఉండే అణువులన్నీ ఒకేలా ఉన్న వాటిని మూలకాలంటారు, ఇవి మనం తినే ఆహారములో ఉండే కాల్షియం భాస్వరము, ఇనుము, ఇవి ఎక్కువగా కంకి ధాన్యాల్లో ఉంటాయి.

లత : కాల్షియం, భాస్వరము, ఇనుము వల్ల మనకు ఉపయోగం ఏంటి టీచర్

టీచర్ : ఓ! చాలా మంచి ప్రశ్న వేసావమ్మా very good girl. కాల్షియం వలన మన ఎముకలు బలంగా ఉండి, ఎముకల వ్యాధులను అరికడుతుంది. భాస్వరం కూడా, మన శరీరంలో నున్న నరములను శక్తివంతము చేసి, నీరసము రాకుండా కాపాడుతుంది. ఇనుము వ్యాధినిరోధకశక్తిని, పెంపొదింప చేసి, వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

లత : ఇనుమంటే మనం మన యిండ్లలో చూస్తున్న చాకులు కత్తులు, గునపము మొదలగునవన్నీ ఇనుమే కదా, మనం తినే ఆహారంలో కూడా అదే ఉంటుదా!

టీచర్ : ఓ, ఎక్సలెంట్ మంచి అనుమానాన్ని వ్యక్తం చేసావు లతా ఆ ఇనుము కాదు, ఇది మనం తీసుకున్న ఆహార పదార్థాల ద్వారా మన శరీరానికి అందుతుంది. ఇది ఆహారపదార్థలలో దాగి ఉంటుంది. ఎక్కువగా ఇది కంకి ధాన్యాలలో ఉంటుంది.

లత : ఇవి అన్నీ ఆహార పదార్థాలలో ఉంటాయో టీచర్

టీచర్ : మనం బజారులో అనేక రకాల కూరగాయలు, పండ్లు పప్పులు చూస్తాం వాటిన్నిటిలో కూడా వివిధ రకాల పోషక పదార్థలుంటాయి, ఇవి మన శరీరాన్ని పోషిస్తాయి.

లత : టీచర్! పోషక పదార్థాలంటే నాకు అర్థం కాలేదు టీచర్.

టీచర్ : నేను చెప్పానుకదా! మనం ఆహారంగా తీసుకున్న కంకి ధాన్యాలు కూరలూ, పండ్లు, ఇవన్నీ వివిధ పోషక విలువలను కలిగి, మన శరీరానికి వ్యాధులు రాకుండా కాపాడుతాయి, ఇప్పుడు మనం కంకి ధాన్యాలు వాటి పోషక విలువలు చెప్పుకున్నాం తరువాత మనం కాయగూరల్లో ఉండే పదార్థాలు వాటి పోషక విలువలను గూర్చి చెప్పుకుందాం.

లత : మాకు కంకి ధాన్యాలు, వాటి ఉపయోగాలు, పోషక విలువలు చెప్పి మమ్ములను ఆనంద పరిచాయి టీచర్.

టీచర్ : అప్పుడే పూర్తవ్వలేదు, మనం కంకిధాన్యాల మీద ఒక పాట పాడుకుందాం, పిల్లలూ మీరందరూ యిప్పుడు కంకి ధాన్యాలు.

పాట : కంకి ధాన్యాలం మేము కంకి ధాన్యాలం
కంకి మొక్కల నుండి మేము పుట్టినామయ్యా
వరి గోదుమలము మేము జొన్న రాగులము మేము
ఆహారంగా తీసుకంటే శక్తిని యిస్తాము.

మేము బలానియిస్తామ ....... కంకి

పిల్లలు : బలె, బలె చాలా బాగుంది.
(గంట శబ్దం వినిపిస్తుంది, పిల్లల కోలాహల శబ్దం, స్కూలికి తాళం శబ్దంతో ముగిస్తుంది).

# జల చక్రం

| | |
|---|---|
| తరగతి | : 5వ తరగతి |
| విషయం | : పరిసరాల విజ్ఞానం - II |
| | (మనం త్రాగే నీరు - unit III) |
| రచయిత | : శ్రీ యమ్. జనార్ధన రావు |
| ఫార్మట్ | : " సంభాషణ " |
| పాత్రధారులు | : గీత |
| | రమ (గీత తల్లి) |
| | గీత తాతయ్య |
| లక్ష్యాలు | : జలచక్రం గురించి విద్యార్థులు తెలుసుకొందురు. |
| కాలం | : 15 నిమిషాలు |
| రచయత చిరునామా | : శ్రీ యమ్. జనార్ధన రావు |
| | S.G.T |
| | మం. ప్రా. పాఠశాల |
| | చినవంగర |
| | వంగర (మండలం) |
| | పెదమానాపురం |
| | విజయనగరం జిల్లా |
| | పిన్ కోడ్ : 535 580 |

(వర్షం కురుస్తున్న శబ్దం వినబడుతుంటుంది. గీత వర్షంలో తడుస్తూ పాడుతుంటుంది).

గీత : "వానజల్లు వానజల్లు ఎట్లా వస్తావు, నీవు ఎలా వస్తావు ......" (2 సార్లు)

రమ : గీతా! నువ్వు వర్షములో ఏమి చేస్తున్నావు?

గీత : అమ్మా! నేను వర్షంలో ఆడుకుంటున్నాను. చాలా సరదాగా ఉంది.

రమ : వర్షంలో తడిస్తే జలుబు చేస్తుంది. రా! తల తుడుస్తాను.
(గీత ఇంట్లోకి నడుచుకుంటూ వస్తుంది. నడిచే శబ్దం వస్తుంది. వర్షం కురిసే శబ్దం క్రమంగా తగ్గుతుంది. <u>తల తుడిచే శబ్దం</u> వస్తుంది).

గీత : అమ్మా! ఇంత పెద్ద వర్షం పడుతుంది కదా! ఈ వర్షం నీరు అంతా ఏమవుతుంది?

రమ : అదిగో తాతయ్య అక్కడ కూర్చోని పేపరు చదువుతున్నారు. వెళ్ళి అడుగు నీకు అన్ని విషయాలు చెప్తారు నేను తాతయ్యకు "టీ" ఇవ్వాలి.

తాతయ్య : గీత రా! అమ్మా! అన్ని విషయాలు నీకు చెప్తాను.
(గీత నడిచే శబ్దం వినబడుతుంది).

గీత : అలాగే తాతయ్య! చెప్పుమరి వర్షం నీరు ఏమవుతుంది?

తాతయ్య : ఈ వర్షం నీరు కొంత భూమిలోకి ఇంకుతుంది. కొంత నీరు చెరువులలోకి బావులలోకి వెళ్తుంది.

గీత : ఇంకా ఏమవుతుంది తాతయ్యా?

తాతయ్య : కొండలు మీద పడిన వర్షము నీరు వాగులుగా, వాగులలోని నీరు నదులలోకి, నదులలోని నీరు సముద్రంలోనికి వెళ్తుంది.
(టీ కలుపుతున్న శబ్దం వినబడుతుంది).

తల్లి : గీతా! తాతయ్యకు "టీ" తీసుకెళ్ళి ఇవ్వు

గీత : అలాగే అమ్మ (నడిచి వెళ్ళే శబ్దం),
తాతయ్య ఇదుగో "టీ" (టీ త్రాగిన శబ్దం) తాతయ్యా! టీలోంచి ఆవిరి చూడు ఎలా వస్తుందో అది ఎందుకు వస్తుంది?

తాతయ్య : మంచి ప్రశ్న వేశావు టీ ఇప్పుడు వేడిగా ఉందా? చల్లగా ఉందా?

గీత : వేడిగా ఉంది తాతయ్యా

తాతయ్య : చూశావా వేడిగా ఉన్న "టీ" నుండి ఆవిరి ఎలా వస్తుందో, సూర్యుని నుండి వచ్చే వేడికి నదులలోని, బావులలోని, సముద్రాలులోని నీరు వేడిక్కి ఆవిరి అవుతుంది.

గీత : దానిని ఏమంటారు తాతయ్యా?

తాతయ్య : దానినే నీటి ఆవిరి అని అంటాం.

గీత : తాతయ్యా! చెరువులలోని నీరు కూడా ఆవిరి ఆవుతుందా?

తాతయ్య : అవుతుంది. భూమి మీద ఎక్కడ నీరు ఉన్నా ఎండకు నీటి ఆవిరిగా మారుతుంది.

గీత : ఈ నీటి ఆవిరి ఏమవుతుంది తాతయ్యా?

తాతయ్య : "టీ" కప్పులో నుంచి వచ్చిన నీటి ఆవిరి ఎటువెళ్తుంది గీతా?

గీత : పైకి వెళ్తుంది. తాతయ్య

తాతయ్య : అట్లాగే నీరు ఆవిరిగా మారి తేలిక అయిన నీటి ఆవిరి పైకి పోయి మేఘాలుగా మారుతుంది.
(గీత తల్లి బయరు నుంచి గీతను పిలుస్తుంది. ఇది sound తక్కువగా వినిపించాలి).

రమ : గీతా! అన్నం మీద పెట్టిన మూతను తీయమ్మా. కొంచెగే చల్లారుతుంది. (నడిచివెళ్తున్న చప్పుడు. తరువాత మూత తీసిన శబ్దం మళ్ళీ నడిచి వచ్చిన చప్పుడు).

గీత : తాతయ్యా! అన్నం మీద పెట్టిన మూతను తీసినప్పుడు, దాని నుండి నీటి చుక్కలు పడుతున్నాయి. ఇది ఎలా జరిగింది?

తాతయ్య : మంచి ప్రశ్న వేశావు. అన్నం వేడిగాఉందికదా! దాని నుంచి కూడా ఆవిరి వస్తుంది కదా! ఆ దానిని కూడా నీటి ఆవిరి అంటారు. నీటి ఆరి చల్లగా ఉన్న మూతను తాకినప్పుడు నీరుగా మారుతుంది. అవే నీటి బిందువులుగా పడుతున్నాయి.

గీత : అసలు విషయం మర్చిపోయాం. నీరు వేడెక్కి నీటి ఆవిరిగా మారింది అన్నావు మరి అది వర్షంగాఎలా మారిందో చెప్పు.

తాతయ్య : నీటి ఆవిరి పైకి పోయి మేఘములుగా మారిన తరువాత చల్లని గాలులకు చల్లబడి వర్షాన్నిస్తాయి.

గీత : ఓహో! అన్నం మీద మూత నుండి నీటి బిందువులు పడినట్లా తాతయ్యా!

తాతయ్య : అర్థమయ్యిందా గీతా!

గీత : బాగా చెప్పావు తాతయ్యా! వాన నీరు చెరువులలోనికి నదులలోనికి, బావులలోకి సముద్రములలోనికి చేరుతుంది. ఎండకు వేడెక్కి ఆవిరిగా మారి పైకి పోయి మేఘములుగా మారుతుంది. తర్వాత చల్లబడి వర్షాన్ని ఇస్తాయి.

తాతయ్య : శభాష్! బాగా అర్థమయ్యిందే!

గీత : తాతయ్యా! వర్షం నీరే నీటి ఆవిరి తరువాత నీరుగా చక్రములా తిరిగి మరల వర్షంగా పడుతుంది. మనకు నీటినిస్తుంది.

తాతయ్య : అవును గీతా! అందుకే దీనిని జల చక్రం అంటారు.

గీత : ఈ విషయాన్ని నేను నాస్నేహితులుకు చెప్పాలి. వెళ్తాను తాతయ్యా!

(వెళ్ళేటప్పుడు సంగీతం)

(గీత వెళ్తూ జల చక్రం మీద పాట పాడుతుంది).

'వానజల్లు వానజల్లు ఎట్లా వస్తావు
నువ్వు ఎలా వచ్చావు' (2 సార్లు)
భూమి మీద పడగానే ఇంకి పోతావు
లోని కింకి పోతావు
మిగిలిన నువ్వు చేరువవుతావు
చెరువుకు చేరువవుతావు
(వానజల్లు వానజల్లు)

కొండ కోనల్లోని కురిసి వాగువవుతావు
పెద్ద వాగువవుతావు
వాగులన్నీ చేరి నువ్వు నదివవుతావు
పెద్ద నదివవుతావు
(వానజల్లు వానజల్లు)

నదులన్నీ చేరి నువ్వు సముద్రమవుతావు
పెద్ద సముద్రమవుతావు
ఎండకేమో వేడెక్కి ఆవిరవుతావు
నీటి ఆవిరవుతావు
(వానజల్లు వానజల్లు)

పైకి పోయి నువ్వు పెద్ద మేఘమవుతావు
ఎక్కువ మేఘాలవుతావు
చల్లబడి నీవు మాకు జల్లువిస్తావు
వానజల్లునిస్తావు
(వానజల్లు వానజల్లు)

# సరాసరి

| | |
|---|---|
| తరగతి | : 5వ తరగతి |
| అంశం | : గణితం |
| ఫార్మేట్ | : సంభాషణ (నాలుగు పేజీలు) |
| పాత్రదారులు | : 1. వెంకటరమణ (తాతయ్య) |
| | 2. హిందుబింబు (కె. రవి మనోహర్) |
| | 3. సుమబిందు (కె. శ్రీవల్లి భవాని) |
| రూపకర్త | : యం. రాజేశ్వరరావు, S.G.T<br>మండల పరిషత్ ప్రాధమికి పాఠశాల<br>కల్లివానిపాలెం,<br>అనంతపురం మండలం<br>ఆంధ్ర ప్రదేశ్<br>పిన్ కోడ్ : 531 163<br>ఇంటి ఫోన్ నెంబరు : 2735209 |
| లక్ష్యాలు | : 2.5.8 సగటు లేక సరాసరి అను పదాల అవగాహనను ప్రదర్శించును. గణించును.<br>2.5.9 ఇచ్చిన దత్తంశం నుండి ఎత్తులు లేక స్కోర్లు లేక వర్షపాతాలు, హాజరులు మొదలగు వాని సరాసరిని కనుగొనును. |
| విషయ విశ్లేషణ | : 1. సరాసరి లేక సగటు అనగా తెల్సుకొందురు.<br>2. సరాసరిని పోల్చుటకు ఉపయోగపడునని తెల్సుకొందురు.<br>3. సరాసరి = $\frac{\text{రాసుల మొత్తం}}{\text{రాసుల సంఖ్య}}$ అని సూత్రం రాబట్టుట తెల్సుకొందురు తద్వారా సమస్యలు సాధించును.<br>4. సరాసరి రాసుల గరిష్ఠ కనిష్ఠ విలువల మధ్య ఉండునని అవగాహన చేసుకొందురు.<br>5. ఏకవస్తు మార్గం అనగా తెల్సుకొనును. |

## రంగం

వెంకట రమణగారి యిల్లు సమయం రాత్రి 8 గంటలు పిల్లలు నిశ్శబ్దంగా వ్రాస్తూ ఉంటారు.

రమణ : "పిల్లలూ ఏం చేస్తున్నార్రా"!

సుమబిందు : "ఈ దినం మా తరగతిలో చెప్పిన లెక్కలు చేస్తున్నాం తాతయ్యా".

రమణ : వెరీగుడ్! ఈ రోజు లెక్కలు ఏం చెప్పార్రా.

హిమబిందు : "సరాసరి తాతయ్యా! తాతయ్యా! తాతయ్య! ఒకసారి నువ్వు కూడా సరాసరి అంటే ఏమిటీ వివరంగా చెప్పవా"?

రమణ : "రాత్రి పూట లెక్కలేమిట్రా! ....... ఆగండి మరి చెప్తాను. సాయంత్రం మీరు ఆడుకున్న చింత పిక్కలు యిలాతెండి. మీ దగ్గర ఉన్న చింతపిక్కలు ఎన్నో లెక్క పెట్టుకొని యివ్వండి యిలా"!

పిల్లలు : "ఇదిగో తాతయ్యా"!

రమణ : "మంచిది! ఇలా కుప్పలా వేసారు చూడండి. దీనినే రాశులు అంటారు. మరి హిమ ఎన్ని పిక్కలు యిచ్చింది".

హిమబిందు : "84 పిక్కలు తాతయ్యా"!

సుమబిందు : "96 పిక్కలు తాతయ్యా"!

రమణ : "మొత్తం ఎన్ని పిక్కలు అయినవిరా"

పిల్లలు : "180 పిక్కలు తాతయ్యా"!

రమణ : "ఈ మీరిద్దరి కలిపి ఉంచిన రాశినే రాసుల మొత్తం అంటారు.

హిమబిందు : "తాతయ్యా! ఇప్పుడు ఈచింతపిక్కల కుప్పను రాసుల మొత్తం అంటారు కదా! అంటే రాసుల మొత్తం 180 అన్నమాట" అయితే నాకు పరీక్షలలో మార్కులు అన్ని సబ్జక్ట్లలోనివి కలిపితే దానినే రాసుల మొత్తమని ఇంటారు"!

సుమబిందు : "ఎందుకనరు అక్కా మన యింటిలో వారందరి వయస్సుల మొత్తం కూడా రాసుల మొత్తం అంటారు"!

రమణ : "వెరీగుడ్! చాలా కరెక్టుగా చెప్పావు కదమ్మా"!

హిమబిందు : "అయితే తాతయ్యా ఇంట్లో ఎంతమంది ఉన్నామో ఆ సంఖ్యను రాసుల సంఖ్య అనవచ్చునా"!

సుమబిందు : "ఎందుకు కాదు ఎన్ని పరీక్షలలో మార్కులు కలిపావో ఆ సబ్జక్ట్లన్నీ కలిపితే రాసుల సంఖ్య అవుతుంది"!

రమణ : "మనకు రాసుల మొత్తం రాసుల సంఖ్య తెలిసింది కదా! అయితే సరాసరి తెలుస్తుంది కదా"!

హిమబిందు : "ఆ ..... తాతయ్యా సరాసరి అంటే రాసుల మొత్తంను రాసుల సంఖ్యచే భాగించడమే కదా"!

సుమబిందు : సరాసరి = రాసుల మొత్తం / రాసుల సంఖ్య కదక్కా"

రమణ : "ఇప్పుడు మన దగ్గరున్న 180 చింత పిక్కలు రాసుల మొత్తం అయితే మరి రాసుల సంఖ్య ఏది అవుతుంది.

పిల్లలు : రెండు తాతయ్యా! మేమిద్దరం కదా!

రమణ : "మరి సరాసరి ఎంత హిమా"!

హిమబిందు : "రాసుల మొత్తం / రాసుల సంఖ్య = 180 / 2 = 90 తాతయ్యా"!

రమణ : "వెరీగుడ్! చాలా కరెక్టుగా చెశావు. అయితే ఒక విద్యార్థి వద్ద 10 పుస్తకములు మరొక విద్యార్థి వద్ద 14 పుస్తకములు ఉన్నవి. ఇద్దరి వద్ద సమానంగా పుస్తకములు ఉన్నావను కొనండి. అప్పుడు ఒక్కొక్క విద్యార్థి వద్ద పుస్తకములు ఎన్ని"?

పిల్లలు : "12 పుస్తకములు"!

రమణ : "ఒక రైలు 6 గంటలలో 360 కి. మీ పోయింది. దాని సరాసరి వేగమెంత"?

సుమబిందు : "తాతయ్యా! ఇందులో రాసుల మొత్తం = 360 కిలో మీటర్లు రాసుల సంఖ్య 6 గంటలు కదా! సరాసరి = రాసుల మొత్తం / రాసుల సంఖ్య

= 360 / 6 = 60 కిలో మీటర్లు తాతయ్యా"!

రమణ : "అవునమ్మా! ఇలాగే వారంలో 7 రోజుల ఉష్ణోగ్రత, తరగతిలోని విద్యార్థుల మార్కులు, పిల్లల నెల రోజుల సరాసరి హాజరు తెలుసుకోవచ్చును రా"!

హిమబిందు : "తాతయ్యా! `ఎ' సెక్షన్‌లో 40 మంది విద్యార్థులు `బి' సెక్షనులోని 30 మంది విద్యార్థులు ఉన్న, వారి తెలివి తేటలను పోల్చడానికి సెక్షన్‌ల మార్కుల మొత్తాలు ఉపయోగపడతాయా"?

రమణ : "మంచి ప్రశ్న వేశావమ్మా! రెండు సెక్షన్లలోని విద్యార్థుల సంఖ్యలు సమానం కానప్పుడు ఆ సెక్షన్‌ల మార్కులు మొత్తాలు ఆ విద్యార్థుల ప్రతిభను కనుక్కోవడానికి మనకు ఉపయోగపడవు".

సుమబిందు : "మరి తెలుసుకోవడం ..... "

రమణ : "రెండు సెక్షన్‌లకు వేర్వేరుగా సరాసరి మార్కును కనుక్కొని ఏ సెక్షన్‌లోని విద్యార్థులు ఎక్కువ తెలివి గల వారైనది తెలుసుకోగలం. ఈ మార్కునే విద్యార్థుల సరాసరి మార్కు అంటాం".

హిమబిందు : "తాతయ్యా! సరాసరి, రాసుల సంఖ్య తెలిస్తే రాసుల మొత్తం తెలుస్తుందా"!

రమణ : "అవును. $సరాసరి = \frac{రాసుల మొత్తం}{రాసుల సంఖ్య}$ కదా! ఇందులో ఏ రెంటి విలువ తెలిసినా 3వది తెలుస్తుంది".

హిమబిందు : నేను చెప్పనా తాతయ్యా! సరాసరిని రాసుల సంఖ్యతే గుణిస్తే రాసుల మొత్తం వస్తుంది.

సుమబిందు : "రాసుల మొత్తంను సరాసరిచే భాగిస్తే రాసుల సంఖ్య వస్తుంది".

రమణ : "చాలా బాగా చెప్పారురా! మరొక సంగతి వినండి. సరాసరినే "సగటు" అని కూడా అంటారు".

పిల్లలు : "సరాసరి అంటే చాలా బాగా అర్థం అయింది తాతయ్యా".

రమణ : "మరొక విషయం గుర్తు పెట్టుకోవాలిరా! సరాసరి రాసుల గరిష్ఠ, కనిష్ఠ విలువల మధ్యనే ఉంటుంది".

హిమబిందు : "అంటే యిచ్చిన రాసులలో పెద్దది, చిన్నదికి మధ్యలో ఉంటుందన్న మాట" లేదా ఒక దానిని సమానంగా కూడా ఉండవచ్చునన్నమాట.

రమణ : "మరొకటి కూడా గుర్తుంచుకోవాలిరా! ఇచ్చిన రాసులలో ఏ ఒక్కటీ సరాసరికి సమానంగా నుండకపోవచ్చు. కూడా"! హిమా ఐదు వరుస అంకెల సరాసరి ఎంత?

హిమబిందు : "ఒకటి నుండి 5 అంకెల సరాసరి 3 మామయ్యా!

రమణ : "వెరీగుడ్ 4తో ప్రారంభం అయ్యే 5 సరి సంఖ్యల సరాసరి ఎంత? సుమా"

సుమబిందు : "4, 6, 8, 10, 12"ల సరాసరి 8 తాతయ్యా!

రమణ : చూడండి హిమ చెప్పిన 5 అంకెల సరాసరి 3 ఇది గరిష్ఠ సంఖ్య కాదు సుమ చెప్పిన 4 నుండి వచ్చు వరుస సరి సంఖ్యల సరాసరి 8. ఇది. ఒక రాశికి సమానం అయింది. ఇది ఎల్లప్పుడూ కాక పోవచ్చును.
మరి సరాసరి గురించి తెలిసింది కదా మరిన్ని లెక్కలు చేద్దామా"!

పిల్లలు : రాత్రి పూట లెక్కలు చేయకూడ దన్నావు కదా తాతయ్యా! మరి నువ్వు నిద్రపో. మేము లెక్కలు చేసుకుంటాం!

రమణ : "ఆరె బడవల్లారా! తాతకే దగ్గులు నేర్పుతున్నారు.

పాట : సరాసంటే తెలిసింది
సందేహం తీరింది
రాశుల మొత్తాన్ని
రాసుల సంఖ్యతో .
భాగిస్తే ....... సరాసరి
సగటు అన్నా
సుమారు అన్నా
సరాసరిన్నా
సగటుఅన్నా
ఒకటేనన్నా

సరాసరి.

# సమయస్ఫూర్తి

| | |
|---|---|
| పాఠ్యాంశం | : ఇదేనా! సమయస్ఫూర్తి |
| విషయం | : తెలుగు |
| ట్రాన్స్‌కోడింగ్ | : గద్యం నుండి నాటికలోకి |
| లక్ష్యాలు | : 1. శ్రవణము |
| | 2. భాషణము |
| | 3. విజ్ఞానము |
| | 4. వినోదము |
| | 5. బాషపట ఆశక్తి, అనురక్తె కలిగించుట |
| | 6. సమయ స్ఫూర్తితో మెలిగెతేనే సంఘంలో విలువ అని బాటి చెప్పుట. |

| | | | |
|---|---|---|---|
| పాత్రలు పాత్రధారులు | : 1. | సీతయ్య | - శ్రీ. శ్రీమృత్యుంజయరావు గారు |
| | 2. | సీతయ్యభార్య | - శ్రీమతి బి. రామసీత |
| | 3. | రామయ్య | - శ్రీ. సురేష్ కుమార్ |
| | 4. | షావుకారు | - శ్రీమతి యల్. శ్రీదేవి |
| | 5. | సమ్మాయ్య | - శ్రీ. వి. వి. ప్రసాద్ |
| | 6. | సీతయ్య బామరిది | - శ్రీ. వి. వి. ప్రసాద్ |


రూపకర్త - శ్రీమతి బి. రామ సీత
బి.ఎ.బిఇడి
డి.ఆర్.పి.గాజువాక మండలం
యం.పి.ఇ.స్కూలు
అక్కిరెడ్డి పాలెం - 530 012
గాజువాక విశాఖ జిల్లా
ఆంధ్ర ప్రదేశ్


సీతయ్య భార్య : ఏమయ్యో! ఏమయ్యా! ఇలారా, నిన్నేనయ్యా

తనలో : ఏంటో! ఏజన్మ పుణ్యమో! ఇలాటి వాడు దొరికాడు ఒక పట్టాన ఏ విషయం అర్థం చేసుకోడు. ఏ పని సరిగా చేయడు. నిన్న ఊరుకెళ్ళుమని చెప్పాను. వెళ్ళాడో, లేదో!

బిగ్గరగా : అయ్యోరాత. ఏమయ్యా నిన్నే ఎన్నిసార్లు పిలవాల, ఇలారా

సీతయ్య : ఆ, ఆ, వస్తున్నా, వస్తన్నా వస్తన్నా ఎందుకలా అరుస్తావు?
నెమ్మదిగా చెప్పరాదా! నువ్వు చెప్పింది. నేను ఏదికాదన్నానని

భార్య : ఏదీ కాదనవు! ఏది సరిగ్గా చెయ్యవు అదే నీతో బాధ
నిన్న ఊరుకెళ్ళమని చెప్పానుకదా! వెళ్ళావా!
మాతమ్ముణ్ణి అడగమన్న డబ్బు అడిగావా

సీతయ్య : ఓహో! అదా, అసలు సంగతి అవునూ, ఆ ఊరు
కెలాఎల్ల మన్నావు?

భార్య : ఏటీ, ఆ ఊరు కెలా ఎళ్ళాలా అని అడుగు తున్నావా
ముక్కు సూటిగా పోవయ్యా, పో ఎళ్ళూ, ఎళ్ళు,
ఎల్లవయ్యా ఇంకా ఇక్కడే ఉన్నావా!

సీతయ్య : ఆ ఎల్తావే, ఆ మాత్రం ముక్కు సూటిగా పోవడం నాకు
తెల్దా నువ్వు సెప్పాలా, ఇప్పుడే ఎల్తాన్నా

భార్య : సరేలే, ఎల్లి బేగరా!

సీతయ్య : ఓస్ ముక్కు మీద ఏ లెట్టుకొని ఏలుసూపుతున్న మేపు
ఎల్లడమే కదా! అయ్యో! ఏలుకి సెట్టడ్డం వచ్చిందేటి?
ఏం సెయ్యాలా? ఏం సెయ్యాలా! చెట్టెక్కాల!
ఎక్కుతాను ...... నాకురాదేటి?
అయ్యో కాల్జారిపోతున్నాదేటి?
అమ్మయ్య! సెట్టెక్కడం అయిందిరా బాబు
అదేటి దారి కనపడదు ఇక్కడెలా నడవాలా,
సెట్టు దిగిపోతాను. అమ్మో దిగలేనే
ఎవరైనా వత్తన్నారేమో సూస్తా
అయ్యో! ఎవరూరాలేదే ఎలా?

రామయ్య : భళా, భళా నా బండి పరుగు
తీసేబండి పరుగు తీసేబండి
హే, హే, హేయి, హేయి

సీతయ్య : ఆ, ఆ ఎవరో వత్తున్నట్లుంది
అదేటి మన రావన్న గొంతులా ఉంది
ఆ ........ రావన్నే

బిగ్గరగా : అన్నా! అన్నోయి ఓ పాలిలారా!
రావన్నోయినిన్నే ఇలారాన్న

రామయ్య : ఏడనుండి పిలుత్తున్నాడో సీతయ్య
గొంతులాగుంది ఏడి ఏడా అగపట్టే
ఓర్ని సెట్టెక్కాడా!

బిగ్గరగా : సెట్టెక్కావేటి? సీతయ్య!
అదేం పని దిగకుండా ఏటిసేత్తున్నావ్

సీతయ్య : ముక్కు సూటిగా పోతే,
మా అత్తా రూరొత్తాదని
ఎల్తుంటే ఇదిగో ఇది అడ్డవొచ్చింది
సరే ఎక్కెళ్ళొచ్చు కదా అంటే
దారి కానరాక, సూస్తుంటేనువ్వొచ్చావ్

రామయ్య : సరే సరే, నెమ్మదిగా, ఆ ఊడలు పట్టుకొని
నెమ్మదిగా, గాభరాపడకుండా జారి దిగు
జాగ్రత్తా! ఈ బండి పై నుండి నేను నిన్ను
అందుకొని దింపుతాను.

సీతయ్య : హమ్మయ్య మెల్లగా మెల్లగా

రామయ్య : ఓరి బాబో! ఓరినాయనోయి
నాకాలు బెణికింది తండ్రో
అమ్మో పుణ్యానికి పోతే, పాపం ఎదురైంది
నీకు సాయం సేద్దామంటే నాకాలు ఇరిగింది
పోయే దారిని పోక, అక్కరలేని పనులు
నెత్తినేసుకోవడం ఎందుకు
బాధలుకొని తెచ్చుకోవడం ఎందుకు
అలాగని మనిసై పుట్టాక,
సాయపడకపోతే ఎలా?
రేపు మనకెవరు సాయం సేస్తారు?

సీతయ్య : అన్నా! నావల్లనే కదా!
నీకాలు ఇరిగింది.

రామయ్య : లేదులే, నువ్వు మాత్రం, ఏం సేస్తావ్.
ఈ ఏల నారాతిలాఉంది
ఇంకానయం నీ కూతగలేదు?
అదిగో అటుసూడు
ఆ అగపడే దుకాణానికి పోయి

కొద్దిగా నూనె తెస్తావు
బెణికిన నోటరాస్తే తగ్గులేదంటు నొప్పి.
అమ్మా! అయ్యో!
ఏమయ్యా, అలా పోతేవేటి
నూనెలా తెత్తావ్
ఇదిగోగిన్నె - ఇయిగో డబ్బులు

సీతయ్య : అలాగే అన్నా ఇప్పుడే ఎల్లొత్తానూ!

## షావుకారుకొట్టు

షావుకారు : ఏంటయ్యా అలా నిలబడ్డావ్?
ఏంటలా చూస్తావ్?
ఏం కావాలి?

సీతయ్య : నూనె కావాలి

షావుకారు : ఇంద, నూనె తీసుకో, అలా తెలివి తక్కువ
వాడిలా నిలబడతావేం నిన్నే ఇంకా
ఏమైనా కావాలా?

సీతయ్య : ఏటీ, నేనూ, తెలివి తక్కువోడినా అందుకే నాకు
మండుద్ది. అందరూ ఇంతే! ఇంతకూ కొసరు
పొయ్యనేలేదేం కొసరు పొయ్యకుండా
నన్ను తెలివి తక్కువోడు, అంటే పోతాననుకున్నావా!

షావుకారు : గిన్నె నిండా నూనుంటే కొసరక్కడ పొయ్యమన్నావురా
మగడా! ఎక్కడ పొయ్యను? చెప్పు

సీతయ్య : ఏటి? నవ్వుతున్నావ్ నువ్వు నవ్వినంత మాత్రాన
నాకు తెలివిలేదును కున్నావా! ఏటి? ఇదిగో
ఇక్కడయ్యా అబ్బా, నేనా, తెలివి తక్కువోడినా!

రామయ్య : అమ్మో! అయ్యో! చచ్చానురా దేవుడో
ఈడు, ఇంకా రాలేదేటి? ముందు నూనెరాసాక,
డాక్టరు కాడికెళ్ళాల అప్పుడా బాబే సూసుకుంటాడు
దీని సంగతి.

బిగ్గరగా : అయ్యో! సీతయ్య గిన్నె తిరగేసి తెస్తాన్నా వెంటయ్య
నూనేది?

తాతయ్య : ఓస్సోసి, నాకు తెల్పేటి? ఇది కొసరు!
అసలు ఇక్కడుంది?

రామయ్య : అయ్యో! సీతయ్య! ఎలా బతుకుతావయ్యా పది మందిని
చూసి కూడ ఎలా బతకాలో తెలుసుకోకపోతే, ఎలాగయ్యా,
సమయస్ఫూర్తితో బతకవయ్య, బతుకూ, కొంచెం నీ
చెయ్యియ్యి నెమ్మదిగా ఎలాగోలా బండెక్కి పోతాను.

సీతయ్య : ఇంకా ఈ ఊరురాదేటి? సమయస్ఫూర్తి అంటే ఏటి?
అల్లా ఇస్త్రీ కొట్టాడ్ని సమయస్ఫూర్తి గురించి అడిగితే
బాగుణ్ను. ఇదిగోన్నా సమయస్ఫూర్తి అంటే ఏటి మారావన్న
అది తెలుసుకొని నన్ను బతకమన్నాడు. అదేటో నాకు
తెలియదు నీకు తెలుసేటి కొంచెం సెప్పమ్మ.

సమ్మయ్య : ఈడికి ఎలా సెప్పల, సెప్మా ఆ ........ అలా సేస్తాను.

బిగ్గరగా : ఆ సూడు బాబు ఇదిగో బల్లమీద పెట్టిన నాచేతి మీద
గట్టిగా గుద్దు గుద్దవయ్యా! గుద్దూ.

మనస్సులో : ఇప్పుడు ఈడికి సమయస్ఫూర్తి అంటే బాగా తెలుస్తుంది.

సీతయ్య : ఇదేటి! సమయస్ఫూర్తి అంటే చేతి మీద గుద్ద మంటాడు!
గుద్దక పోతే సమయస్ఫూర్తి గురించి చెప్పడేమో?

సీతయ్య : అబ్బా! అయ్యో! సమయస్ఫూర్తి గురించి చెప్పమంటే, సెయ్యి
పచ్చడి చేసా వేటయ్యా బాబా. మంచోడివే!
సర్లే, ఇప్పుడైనా దాన్ని గురించి సెప్పు నే పోవాలి.

సమ్మయ్య : అయ్యో! ఇంకా నీకు అర్థం కాలేదా!
సమయస్ఫూర్తి అంటే?

సీతయ్య : ఆ, అంటే

సమ్మయ్య : సమయస్ఫూర్తి అంటే, వేరేమి లేదయ్యా! నువ్వు, నాచేతి
మీద కొట్టే సమయానికి నా చెయ్యికి, దెబ్బ తగలకుండా
నీ చెయ్యి తీసాను చూడు అదే సమయస్ఫూర్తి అంటే
అందుకే దెబ్బ నీకు తగిలింది. నాకు తగల లేదు.
సమయస్ఫూర్తి లేకపోతే నాకే తగిలేది.

సీతయ్య : ఓహో! ఇదేనా! సమయస్ఫూర్తి అంటే ఎవరైనా కొట్టే
సమయానికి చెయ్యి దెబ్బ తగల కుండా చెయ్యి తీసేటవేనా!
ఓసి ఇంతేనా! ఇంకా ఏదో అనుకున్నానూ మా అత్తారింట్లో
నా సమయస్ఫూర్తి ఏదో చూపించాల!

సీతయ్య : (బావమరిది) ఓ బావా! ఇదేనా రావడం, అంతా బాగున్నారా!

సీతయ్య : ఆ .......... ఆ ...........
అవునుగాని నేనొక ఇసయం అడుగుతాను సెపుతావ్వా

తనలో : అవునూ బల్ల కనపడలేదేటి?
సమయానికి ఏదీ సరిగా ఉండదు "ప్చ్"

బావమరిది : తెలివి తక్కువ బావ ఏదో అడుగుతానని ఎటో
చూస్తాడేటి? సెప్పక పోతే, ఏటనుకుంటాడో
ఏటో!

బిగ్గరగా : ఆ, అడుగు బావా, సెపుతాను ఏటో అడుగుతానని
ఏటి సూస్తున్నావు?

సీతయ్య : బల్లకోసం, సమయస్ఫూర్తి గురించి చెప్పదావంటే బల్లకనపడదూ
సీతయ్య సరే బల్లయితేనేటి? నా మొగం అయితే నేటి?
సమయస్ఫూర్తి గురించి సెప్పడవే కదా కావాలా!

గట్టిగా : ఇలా నా మొగం మీదున్న నాసేతి మీద గుద్దు గుద్దు బావా!
గుద్ద మన్నానా!

బావమరిది : తెలివి తక్కువోడు గుద్దకపోతే ఏటునుకుంటాడో ఏటో
ఇంటికెళ్ళి అక్కనేటండో ఏటో

సీతయ్య : అబ్బ! ఇదేటి ఇలా జరిగింది సాకలి సమయస్ఫూర్తి
ఒకలా ఉంది నా సమయస్ఫూర్తి ఒకలా ఉంది. ఇంటికెళ్ళి
తేట తెలుసుకోవాలి.

భార్య : ఏటి మావా! ఊర్నుండి వచ్చినకాడ నుండి రామయ్య
షావుగారు, సమ్మయ్యల గొడవే సెపుతావ్‌గాని అసలు
సంగతి చెప్పవేటి? ఎల్లిన పని అయిందా! ఏటి
మాట్లాడవ్ అబ్బా! డబ్బే కదా! ఇచ్చాడ్‌లెద్దు

సీతయ్య : నేసెప్పిందతా ఇన్నావే కదా! సాకలి సమయస్ఫూర్తికి
నా సమయస్ఫూర్తికి తేడాఏటి ఆడికి దెబ్బ తగలేదు
నాకు తగిలింది.

భార్య : అయ్యో! నువ్వు గుద్దే సమయానికి సాకలిబల్ల మీద సెయ్యి
ఉంచకుండా ఎందుకు లేసాడంటావ్? సెయ్యి ఉంచితే
దెబ్బ తగిలేది కదా! నువ్వు కొట్టిన దెబ్బ నీకే తగలాలని
తెలివిగా సరి అయిన సమయానికి చెయ్యితీసాడు.

సీతయ్య : మరి మీ తమ్ముడు గుద్దే సమయానికి నేను కూడ
చెయ్యిలేసాను కదా! అయిన దెబ్బ నాకేతగిలింది.

భార్య : మరి నీ చెయ్యి మీ మొగం మీదె ఎట్టు కాని గుద్ద మన్నవే.
చెయ్యి సమయానికి లేసినా మొగం నీదే కదా! అందుకే
ఈ సారి దెబ్బ నీకే తగిలింది. ఇంతకే ఇప్పుడైనా
తెలిసిందా నీకు సమయస్ఫూర్తి అంటే ఏటో.

సీతయ్య : నా చెయ్యి ఈ నేల మీదె పెట్టుతున్నాను నువ్వు గుద్దు ఇప్పుడెలాగుంది?

భార్య : అబ్బా ఇప్పుడు నిజంగా అర్ధమయింది మావా! నీకు సమయస్ఫూర్తి అంటే.

సీతయ్య : బాధగా ఉందేటే, సెయ్యినొప్పెట్లేదు కదా!

భార్య : లేదులే మావా! పదకూడు తిందుగాని

సీతయ్య : అలాగేలే పదలోనికి పోదాం.

# హైదరాబాదు

| | | |
|---|---|---|
| పాఠ్యాంశం | : | హైదరాబాదు (కవిత్రయంలో ఒక అంశం) |
| విషయం | : | తెలుగు · |
| ట్రాన్సు కేడింగ్ | : | వచనం - గేయంతో కూడిన సంభాషణ |
| లక్ష్యాలు | : | శ్రవణము<br>భాషణము<br>విజ్ఞానము<br>వినోదము<br>భాషపట్ల ఆసక్తి<br>ఆత్మసంతృప్తి |
| పాత్రలు | : | పాత్రధారులు,<br>1. ఎంకి<br>2. బి. సుహాసిని |
| వ్యాఖ్యాత | : | శ్రీ. సురేష్ కుమార్ గారు |
| నాయుడుబావ | : | శ్రీ. మృత్యుంజయరావు గారు |
| రూపకర్త | : | శ్రీమతి బి. రామసీత (Phone No: 524887)<br>జి. ఆర్. పి. గాజువాక మండలం<br>యం. పి. ఇ. స్కూలు<br>అక్కిరెడ్డి పాలెం - 530 012<br>గాజువాక, విశాఖ పట్నం జిల్లా<br>ఆంధ్ర ప్రదేశ్ |

వాఖ్యాత : రేపల్లె ఒక పల్లెటూరు ఎంకి పల్లెటూరు పిల్ల, అమాయకురాలు చిన్నప్పటి నుండి ఊళ్ళు తెరగాలని వింతలు, విడ్డూరాలు చూడాలని ఆశ ఎవరు ఏ ఊరు వెళ్ళినా, వాళ్ళ వద్దకు పోయి ఆ ఊళ్ళో చూడల్సిన ప్రదేశాలు గురింజి విని, వాటిని చూడాలనే కోరిక పెంచుకుంది.

వయస్సు పెరిగిన కొద్ది ప్రదేశాలు చూడాలనే ఆమె కోరికా పెరిగింది. పరిస్థితుల ప్రభావం వలన ఆమె తన కోరిక బయటకు చెప్ప లేక పోయింది.

అన్ని ప్రదేశాలు చూడలేకపోయినా కనీసం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాదు చూడాలనే కోరికను చంపు కోలేక పోయింది.

తన మనస్సులోని కోరికను తీరుస్తారా అని ఎదురు చూస్తూ ఉండి పోయింది. ఇంతలో ఆమెకు వివాహం జరిగింది. భర్త మంచి వాడు మనసెరిగిన వాడు అందునా పెళ్ళైన కొత్త అందు చేత ఒక రోజున ఆమె తన భర్తతో

ఎంకి : మావా ......... మావా!

భర్త : ఏటీ, ఎంకీ అలాగున్నావ్? మీ వాళ్ళ మీద మనస్సు పోయిందా! సూడలని ఉందా! అలా ఉంటే, ఎలా సెప్పు సర్దాగా ఉండాల సక్కగా తిరగాల అరమరికలు లేకుండా మెలగాల నీకే కట్టం వచ్చినా, నాతో సెప్పాల సెప్పెంకీ! సెప్పు.

ఎంకి : ఏం, లేదు మావా, బానేఉన్నానే

భర్త : లేదు, పొద్దుటేళబానే ఉన్నావుగా, నేనలా ఎల్లగానే ఏమైయింది నీకు? ఇంత దిగాలుగా ఉన్నావు? సెప్పెంకే, సెప్పకపోతే, ఏటి తెలుస్తాది. నాతో కాక, ఇంకేరితో సెపుతావ్. సెప్పు ఎంకీ, సెప్పు సెప్పక పోతే? నామీదొట్టే.

ఎంకి : ఏం, లేదు మావా నువ్వలా పని మీదళ్ళావా నేనలా పక్కింటి కెళ్ళానా

భర్త : ఆ వెళ్ళావులే, ఏమయిందక్కడ?

ఎంకి : అళ్ళంతా హైదరాబాద్ ఎళ్ళారంట మావా

భర్త : ఆ, ఆ ఎళ్తే ఏమయింట?

ఎంకి : మరీ ....... మరీ ........ మావా ........

భర్త : ఆ

ఎంకి : అంతే నాకుసాలు

(పాట) : హైదరాబాద్ ఎలితే పదివేలు
అందరిలా అడిగేదాన్నికాదు
అన్నింటిని కోరేదాన్నికాదు
మావా, మావా
ఓహో బంగారు మావా
ఓనా బంగారు మావా

భర్త : అయితే హైదరాబాదు ఎల్దామంటావా, ఏటీ?
ఎంకి : ఆంధ్రాలో పుట్టినాకా, ఆంధ్రులుగా పెరిగి నాక " ఆ "
మావా ...... మావా ....... హైదరాబాదు చూడకపోతే
బ్రతుకం తాసిన్నబోతైది మావా .... మావా .... "అంతేనాకుసాలు"
భర్త : అయితే హైదరాబాదు సూడాలంటావ్? అంతేనా!
ఎంకి : ఆగు మావా! ఆగు
(వచనం) : సెప్పమంటివి కదా సెపుమంటే, ఆగమంతావేంది?
ఇనుకో మావా, ఇనుకో .......
ఎంకి : చార్మినార్‌తో మొదలు పెట్టే

(పాట) సాలర్‌జంగ్ మ్యూజియం చూసి
గోల్కొండ ఖిల్లా నెక్కి
మావా ....... మావా ........
గోల్కొండ ఖిల్లా నెక్కి
ఓల్డ్‌సిటీ చూసాద్దాము
మావా ...... మావా ....... " అంతేనాకుసాలు "

భర్త : అంతేనా,
ఎంకి - వచనం : అంతేనంటే మావా

ఎంకి పాట : సెకసెకా బస్సు నెక్కి
సక్కగాను కూకోని " సె "
ట్యాంకు బండు కాడదికె
మావా ....... మావా ......
ఇనుకో మావా

భర్త - వచనం : ఆ, ఇంటున్నానులే సెప్పు

ఎంకి పాట : ట్యాంకు బండుకాడదిగె
యిగ్గి హేలు సూసొద్దాం
భర్త : ఆ సూసి
ఎంకి - వచనం : యిసయాలు తెలుసుకుందాం
భర్త : ఆ తెలుసుకొని

**ఎంకిపాట** : హుస్సేన్‌సాగర్ లోనున్న
గౌతమ బుద్ధునికాడ
కొంత సేపుకూకోని
ఇచ్చకాలు ఆడుకుందాం

మావా ...... మావా .......
అంతే నాకు సాలు
హైదరాబాదు సూస్తే పదివేలు
అందరిలా అడిగే దాన్ని కాదు
అన్నింటిని కోరే దాన్ని కాదు
మావా ...... మావా .......
ఓహో బంగారు మావా .......
ఓనా బంగారు మావా

భర్త : ఓసోస్సి అంతేగాదా!

ఎంకి పాట : బేగ బిర్లా మందిరాన
ఎంకన్నకు మొక్కుకోనీ
మల్లీ మనం ఎనక్కి వస్తే
మావా ....... మావా ......

భర్త : ఆ ఎనక్కి వస్తే

ఎంకి పాట : సుక్కాల పందిరి కిందా
సక్కగాను కూకోని " మావా "
సక్క నైన యిసయాలెన్నో
సక్కగాను సూడొచ్చూ
మావా ...... మావా ...... " అంతేనాకుసాలు "

భర్త : అంతే కదా

ఎంకి పాట : (వచనం) అంతేనంటే మావా
జూకాడి కెళ్ళావంటే
జంతువులను సూడొచ్చు " జ "
రామోజీ సిటీలోన
సిత్రాలు చూడొచ్చు
మావా ........ మావా ...... " రా "
అంతే నాకు సాలు
హైదరాబాదు సూస్తే పదివేలు
అందరిలా అడిగేదాన్నికాదు
అన్నింటిని కోరేదాన్నికాదు
మావా ....... మావా .........
ఓహో బంగారు మావా ........
ఓనా బంగారు మావా .......

ఎంకి - వచనం : ఏటీ, మావా ......... మాట్లాడవ్
అలా ....... ఉండిపోనావ్ ఏటీ
ఎందుకడిగాననుకుంటున్నావా ! మావా
భర్త : సా, లేదే, లేదు
నీలోని కోరిక సెపుతున్నప్పుడు
ఎలిగిపోతున్న, నీ మొగం చూస్తున్నా
ఎంతబాగున్నావ్ ! తెలుసా!
ఎలాగైనా! నీకోరిక, తీరుస్తాన్, తీరుస్తా.
ఎంకి - వచనం : ఆ మాటన్నావ్
అంతేసాలు మావా ...... అదే పదివేలు

వ్యాఖ్యాత : కళ్ళముందు కనపడుతున్న హైదరాబాద్‌ను చూస్తూ సంతృప్తిగా నవ్వుకుంటోంది ఎంకి అమాయకంగా, తనబడిలోనే కలగంటూ నిద్రిస్తున్న భార్యని ప్రేమగా చూస్తుంటాడు భర్త (నే పథ్యంలో జోలపాట నెమ్మదిగా వినిపిస్తుంది)


**B. Rama Sita, D.R.P**

Gajuwaka

M.P.E.School - 530 012

Akkireddy Palam

Visakha District

Andhra Pradesh.

## దురాశ దుఃఖమునకు చేటు

విషయం : తెలుగు

పాఠ్యాంశం : చెట్టు సాక్ష్యం (దురాశ దుఃఖమునకు చేటు)

రచయిత్రి : శ్రీమతి బి. సుహాసిని

పాత్రధారులు :
1. తల్లి 35 years
2. పల్లవి 10 years
3. శ్రీరాం 8 years

లక్ష్యాలు : విద్యార్థులు : దురాశ : దుఃఖమునకు చేటు అని మిత్రులకు ద్రోహము చేయరాదు అనే నీతిని తెలుసుకుంటారు.

పూర్వప్రసార కృత్యాలు :
1. ప్రసార తేదీకి ముందుగానే "జ్ఞానవాణి" అంశాలను గూర్చి తెలియపర్చాలి.
2. చెట్టు సాక్ష్యం పాఠంలోని నూతన కఠిన పదాలను పరిచయం చేయాలి
3. విద్యార్థులలో నీతిని పెంపొందించే మరికొన్ని కథలు చెప్పాలి.

ప్రసారానంతర కృత్యాలు :
1. విద్యార్థులు విన్న గేయం కథల పై ప్రశ్నలు, వేసి మూల్యాంకనం చేయాలి.
2. మీ పెద్ద వారి నడిగి మరికొన్ని నీతికథలు సేకరించమని చెప్పాలి.

పల్లవి : ఆ పెన్సిలు నాది శ్రీరాం

శ్రీరాం : కాదక్కా ఇదినాది. చూడు చివర గుర్తు చెక్కాను

పల్లవి : అంత ఆశ ఎందుకురా. నీకు ఇంకా రెండు పెన్సిళ్ళున్నాయి కదా బాక్సులో

శ్రీరాం : ఊ ...... నాటి ...... నా కివ్వు ఊ ....... (ఏడుపు)

తల్లి : ఏయ్ ఏంట్రా మీ అల్లరీ చదవండీ!

పల్లవి : ఊరుకీ తమ్ముడు అమ్మ కొడుతుంది.

శ్రీరాం : అక్కా కిషోర్ పొద్దున జామ చెట్టు మీద నుండి పడ్డాడంట

పల్లవి : ఆ ....... విన్నాను లేకపోతే కింద వున్న కాయలు ఏరుకున్నాడు కదా! చెట్టు ఎక్కడం రానప్పుడు ఎక్కి పడటం ఎందుకు?

శ్రీరాం : వాడికి మరీ ఆశ ఎక్కువక్కా

పల్లవి : ఆశకాదు దురాశ

తల్లి : మాటలేవిటి? చదవమంటుంటే

పల్లవు : ఆ ...... ఆ ..... ల ...... ల లలలా

తల్లి : ఎప్పుడు పాటలేనా పల్లవీ? ముందు చదువు తరువాత, పాటలూ ........ ఆటలూను.

పల్లవి : పోమ్మా నువ్వెప్పుడు ఇంతే ఈవేళ మా టీచరుగారు పాఠం చెప్పి దానినే పాటలా పాడారు.

శ్రీరాం : నేను చెబుతా : అప్పుడమ్మా! అక్క ఆ పాట పాడింది.

పల్లవి : అవునమ్మా! మా టీచరుగారు నన్ను మెచ్చుకున్నారు. నీవు పాటలొద్దంటావు

శ్రీరాం : అమ్మా మా టీచరన్నారు. చదువుతోపాటు ఆటలు, పాటలు కూడా ముఖ్యమేనట

తల్లి : సరే నేను ఒప్పుకుంటున్నాను. మరి ఏదీ ఆ పాట నాకు వినిపించవు?

శ్రీరాం : నే పాడుతా అనగా ...... ఆవంత పురం

పల్లవి : ఆవంత, గేవంతా ...... ఏంటీ! చూడు నేను పాడతాను

శ్రీరాం : నేను పాడతానమ్మా

తల్లి : శ్రీరాం ముందు అక్కని పాడనీమ్మా! మా మంచి కన్నవి కదూ!

శ్రీరాం : సరే అక్కా నువ్వు పాడు

పల్లవి : నేను పాడాక, కథ దాని నీతి చెప్పాలి

తల్లి : అలాగా? చెప్తాను పాడు!

పాట

అనగనగా అవంతీ పురం ఉందిరా!
అందుధన గుప్తుడు నందిగుప్తులుండే వారురా!
వ్యాపారం వారికి వెన్నతో విద్యరా!
వ్యాపార రంగంలో అందెవేసిన చేయిరా " అ "

కూడిన ధనమంతయూ మూటలో కట్టెరా!
ఎచ్చట దాచాలో అని చెట్టు క్రింద దాచెరా
ధనగుప్తుడు ధనంపై దురాశ కలిగింది రా
ఆ రాత్రికే ధనము తెచ్చి దాచి పెట్టి మురిసెరా !

సొమ్ముకొరకు మిత్రులిద్దరు చెట్టువద్దకెళ్ళెరా
ఏమిలేని గుంట చూసి-గొల్లుమనెను సోదరా
నీవు తీసావంటే నీవంటూ ఇద్దరూ
పరస్పరం నిందించుకు రాజునొద్దకెళ్ళిరి " అ "

వాదనంత విన్నరాజు - సంగతి గ్రహియించెరా
చెట్టు సాక్ష్య చెప్పునని ధనగుప్తుడు పల్కెరా!
వేకువనే ధనగుప్తుడు తండ్రిని తొర్రలో ఉంచెరా
రాజు అడుగు వెంటనే సాక్ష్యమిమ్మని పల్కెరా " అ "

మరునాడు రాజుగారు చెట్టువద్ద కెళ్ళెరా!
వృక్షమా! వృక్షమా! ధనమేమి చేస్తివనెనురా!
నంది గుప్తుడే తీసెనని - స్వరం ఒకటి వచ్చెరా!
ఆ మాట విన్నరాజుకు - ఆశ్చర్యం కలిగెరా! " అ "

విషయం గమనించి రాజు తొర్రవద్ద కెళ్ళెరా
పొగను పెట్టమంటూ - భటులకాజ్ఞ ఇచ్చె సోదరా
పొగ వల్ల ముసలివాడు బయట పడెను చూడరా
తనయుని మన్నించమని వేడుకొనెను సోదరా " అ "

దురాశతో వచ్చు ఫలము దుఃఖమే నమ్ముము
నిజాయితే ఏ నాటికి - నిశ్చయంగా గెల్చును
మిత్రునికి కొడుచేసి - బాగుపడుట సాధ్యము
పరులకు పకారం చేసి - జీవించుట ధన్యము " అ "

శ్రీరాం : అబ్బ ఎంత బాగుందో నాక్కూడ నేర్పక్కా!
పల్లవి : అలాగే శ్రీరాం

తల్లి : చాలా బాగా పాడావురా తల్లి! ఎప్పుడు ఇలాగే చక్కగా పాడాలి.

పల్లవి : థాంక్యూ అమ్మా! అలాగే!

శ్రీరాం : అమ్మా! ఇలాంటి నీతి కథ మరొటి చెప్పు

తల్లి : ఇందాక ఇప్పుడే ద్రొస్తుందన్నావు!

శ్రీరాం : అక్క పాటతో నిద్రంతా హుష్ కాకయ్యింది

పల్లవి : చెప్పమ్మా! నాకూ వినాలనుంది

తల్లి : కథ నీవు చెప్పు శ్రీరాం

శ్రీరాం : నేనా నేనయితే పే ....... ద్ద కథ చెబుతా

పల్లవి : చెప్పుమరీ!

శ్రీరాం : ఒక రాజుకు నలుగురు కొడుకులు

పల్లవి : ఊ ....... నేను ఏడుగురు అనుకున్నాలే!

శ్రీరాం : అదే ...... మధ్యలో అడ్డురాకు పెద్ద కథ కదా!
రాత్రంతా వినాలిమరీ!

తల్లి : ఆగు పల్లవి : వాడ్ని చెప్పనీవ్మా

శ్రీరాం : ఆ ...... ఆ రాజు పెద్ద కొడుకు పేరు " పే "
రెండో వాని వారు " ద్ద " మూడోవాని పేకు " క "

పల్లవి : ఆ ....... నాల్లో వాడి పేరు " థ " ఇదీ ఒకథేనా?
ముగ్గురు : నవ్వులు

పల్లవి : వీడి కథలకేం? అమ్మా నీవు చెప్పు!

తల్లి : కథచెబుతాను మరినీతి మీరు చెప్పాలి.
ఇద్ద : అలాగే!

తల్లి : సరే కథ చెబుతాను వినండి

పల్లవి : చెప్తున్నా! చెప్తున్నా అంటూ ఊరిస్తావేమ్మా
త్వరగా చెప్పు. మరీ!

తల్లి : అనగనగా ....... పల్లెటూరు అడవికి దగ్గలో ఉంది.
ఆవూరివాళ్ళు అప్పుడప్పుడు వేటకు వెళ్తారు.

శ్రీరాం : అమ్మో వేటకా! అంటె జంతువులను చంపుతారు కదా!

పల్లవి : అవును తమ్ముడూ!

తల్లి : ఒకరోజు వేటగాడు ఆడవికి వెళ్ళాడు. వల వేసి
జింకను పట్టాడు. సంతోషంలో తిరిగి వస్తుండగా
దారిలో ఒక అడవి పంది కనబడింది.

పల్లవి : అది మనుషులను చంపుతుందా!

శ్రీరాం : వేడగాడి దగ్గర బాణాలు బరిసెలుంటాయి కదా!

తల్లి : ఆ ...... అవును జింకను క్రిందవేసి బరిసెతో పంది పైకి గురితో విసిరాడు పందికి తగిలిందా!

తల్లి : తగిలింది కాని గురితప్పి దాని కడుపులో తగిలింది.

శ్రీరాం : అపుడేమయిందమ్మా.

తల్లి : కోపంతో వేటగాని మీదకు ఉరికింది. వేటగాడు పంది హోరా హోరీగా కుమ్ములాడుకున్నారు.

పల్లవి : అప్పుడు ఎవరు చచ్చి పోయారమ్మా

తల్లి : మనిషి ....... పంది ....... ఇద్దరూ చచ్చారు

శ్రీరాం : అయ్యో పాపం

పల్లవి : అయితే కథ అయిపోయింది కదా!

తల్లి : లేదమ్మా ....... ఇంకావుంది

శ్రీరాం : మూడు చచ్చి పోయాయి కదా!

తల్లి : ఆ ........ ఇప్పుడే వస్తుంది జిత్తులమారి

పల్లవి : ఓ ....... నక్కా ........ వచ్చీ ........

తల్లి : మూడు శవాలను చూసింది దాని ఆనందానికి హద్దు లేదు : పాట

ఆహా ...... ఆహా ..... పసందైన భోజనం
జీవితాన చవిచూడని అరుదైన అవకాశం
అదృష్టం నాదేనోయ్ - ఆలస్యం ఇంకేలోయ్
త్వరగానే ఆరగింతు - విందు భోజనం ముందేయ్

అంటూ శవాలను సమీపించింది.

పల్లవి : ఓ సీ . ఆత్రపునక్క మూడు ఎలా తింటుంది?

తల్లి : ఆ ...... అదే నక్కకు కూడా సందేహం వచ్చింది ఏది ముందు తినాలబ్బా! పందా! జింకా? మనిషా? అని. అలోచిస్తుండగా దాని దృష్టి వేటగాని బాణం మీద పడింది. బాణంకు కట్టిన నరంను ఎందుకు వదలడం ముందుగా చిన్న దాని నుండి మొదలు పెడతాను అనుకొని వింటి నరంను కొరికింది. నరం పుట్టుక్కున తెగి నక్క ఆయువు పట్టున తగిలింది. వెంటవే నక్క కూడా చచ్చింది.

శ్రీరాం : నక్క కూడా చచ్చిందా? అయ్యో పాపం

పల్లవి : మరి చావదా! అన్ని జంతువులుంటె ఆ నరం కూడా తినాలా! దురాశ కాకుంటే మరేంటి? అందుకే దానికి దుఃఖమే మిగిలింది

శ్రీరాం : దుఃఖమెక్కడా ....... ఏకంగా చస్తేను

పల్లవి : మరి దురాశ దుఃఖమునకే - చేటు కదా! ఈ రెండు కథలలోను దురాశకు పోకూడదు దాని వల్ల నష్టం అని తెలుసుకున్నాం.

ఇద్దరు : మేము ఎప్పుడు దురాశకు పోము : మంచి గుంటాం

తల్లి : మంచిది : నిద్రపోండిక.

# కుందేలు తెలివి

## (గేయం రూపకం)

5వ తరగతి తెలుగు పాఠ్యాంశం


**ఉపద్రష్ట వెంకట వర ప్రసాద్**
సె. గ్రే. టీచర్
M.P.U.P. పాఠశాల, రెడ్డిపల్లి
పద్మనాభం మండలం
విశాఖ పట్నం జిల్లా
ఆంధ్ర ప్రదేశ్


పాత్రలు : అన్న, చెల్లి, తల్లి, మావయ్య, కుందేళ్ళు, ఏనుగు

చెల్లి : అమ్మా! చూడు అక్కయ్య కొడుతుంది

తల్లి : లోపట్నుంచి ఏమ్మా టింకు దాన్నెందుకు కొడుతున్నావు?

అన్న : నన్ను కోతి అంటూ ...... వేళాకోళం చేస్తుందమ్మ

చెల్లి : ఊహు ఏదమ్మ

తల్లి : ఏమ్మా ఏమిటి గొడవ ...... అబ్బబ్బ ఒక్క రోజు శెలవొచ్చెందంటే చాలు మీ అల్లరికి హద్దులుండవు

మావయ్య : ఏమ్మా! టింకూ ...... బుజ్జి అమ్మని పని చేసుకోనివ్వకుండా అల్లరి చేస్తున్నారా? నాతో రండి ...... మంచి కథ చెప్తాను.

పిల్లలు : ఓ ....... అలాగే మావయ్య

మావయ్య : ఊ ....... అలా కూర్చోండి కథ జాగ్రత్తగా వినాలి. తెలుసా.

పిల్లలు : అలాగే మావయ్య ..... ముందు .... కథ చెప్పు మావయ్య.

మావయ్య : అనగనగా ఒక పెద్ద అడవి. ఆ అడవిలో ఒక పే ..... ద్ద కొలనుంది. ఆ కొలను దగ్గల్లో ఉన్న పొదల్లో మీ లాంటి మంచి కుందేళ్ళు నివాసం ఉంటున్నాయి. పిల్లలు ....... అవి ఎలా ఉంటున్నాయంటే.

## (గేయం)

పల్లవి : అందమైన కుందేళ్ళు ఎన్నో ఉన్నవి
ఆడుకుంటు ..... పాడుకుంటు హాయిగున్నవి "అందమైన"

దుంపలెన్నో ఆరగిస్తు
కొలను నీరు స్వీకరిస్తు
కలసి మెలసి బ్రతుకుకు ......
చక్కగున్నవి
`ఎల్ల' లేని స్నేహంతో .......
మెలగుచున్నవి "అందమైన"

పిల్లలు : భలే మావయ్య .... అవి చాలా సంతోషంగా ఉన్నాయనమాట.

మావయ్య : ఊ ..... ఇలా ఆనందంగా ఉంటున్న ఆ అడవిలోకి ఒకనాడు ఒక పెద్ద ఏనుగుల గుంపు ప్రవేశించింది. ఆ ఏనుగుల రాజు చతుర్దంతి.

పిల్లలు : అమ్మో ఏనుగుల గుంపే ...... తర్వాత ఏమయ్యింది మావయ్య.

మావయ్య : ఏనుగుల గుంపు కుందేళ్ళ నివాసాలైన పొదలు తొక్కుకుంటూ ..... ఘీంకరిస్తూ ...... కొలనులోకి వెళ్ళాయి. ఆ కొలను నీటిలో ఆడుకుంటు ..... చిమ్ముకుంటూ ఆ కొలను బురద చేశాయి. పిల్లలూ! ఆ ఏనుగు గుంపు కాళ్ళ క్రిందపడి పాపం అనేక కుందేళ్ళు చనిపోయాయి. చాలా కుందేళ్ళు తోకలు తెగి ..... కాళ్ళు విరిగి తప్పించుకున్నాయి.

పిల్లలు : అమ్మో .... మాకు చాల బాధనిపిస్తుంది మావయ్య. తర్వాత ఏం జరిగింది మావయ్య.

మావయ్య : ఆరాత్రి కుందేళ్ళన్నీ సమావేశమయ్యాయి. చర్చించుకున్నాయి. ఇప్పుడు మనమేం చేద్దాం? మనని ఎవరు కాపాడుతారు? అని బాధపడుతుండగా .... ఒక కుందేలు ఇలా అంటుంది.

## ( గేయం )

(కుందేలు పాడుతుంది కనుక వేరే గొంతు ఉండాలి)

పల్లవి : పోదమురా!
సుబుద్ధి కడకు పోదమురా!
తీరునురా! మన బాధలన్ని తీరునురా!
మంచివాడు ఆప్తమిత్రుడు
తెలివైనవాడు సోదర
ఎంతపెద్ద ఆపదైనను
ఉపాయంతో తీర్చురా

చరణం : నిన్నగాక మొన్న మనకు
ఎంత మేలు చేశాడు
కౄరమైన సింహమును
నూతిపాలు చేశాడు
మన బాధలు తానుచూస్తే
ఎంతో కుమిలిపోతాడు
ఎంతగొప్ప శత్రువైన
మట్టిపాలు జేస్తాడు

" పోదమురా "

మావయ్య : పిల్లలు అన్ని కుందేల్లు కలిసి వారి మిత్రుడు తెలివైన వాడైన మరో కుందేలు సుబుద్ధిని కలిసాయి.

పిల్లలు : భలే ..... భలే ..... చాలా బాగుంది మావయ్య

మావయ్య : ముందు .... ముందు ఇంకాబాగుంటుంది. వినండి

టింకూ బుజ్జి : చెప్పు మావయ్య

మావయ్య : అప్పుడు సుభుద్ధి కుందేలన్నింటిని చూసి అరె అందరూ ఇలా వచ్చారేంటి? అయ్యో మీ కందరికీ ఈ గాయాలేంటి ? ఏమయ్యింది మీకు? అని అడిగింది. పిల్లలు అప్పుడు కుందేళ్ళన్నీ ఏం చెప్పాయో తెలుసా?

టింకూ బుజ్జి : ఏం చెప్పాయి మావయ్య

( గేయం )

పల్లవి : ఏమని చెప్పేము ..... సుబుద్ధి!
మేమేమని చెప్పేము సుబుద్ధి " ఏమని "

చరణం : ఏనుగు గుంపొకటి
మాపై దాడిచేసింది.
ఆనందమైన బ్రతుకు
ఎంత దుఃఖమయ్యింది.

పల్లవి : నీవే ...... దిక్కు ...... నేస్తం .....
Tuneలోనే ఇక నీవే దిక్కు నేస్తం

టింకూ : అప్పుడు సుబుద్ధి ఏం చేసింది మావయ్య

బుజ్జి : పాపం! చిన్న జంతువు ..... ఏం చేసిందో .... ఏమో!

టింకూ : చిన్నదైనా తెలివైనది కదే! కదు మావయ్య

మావయ్య : ఔను! సుబుద్ధి తమవారికి జరిగన ఆపదకు చలించిపోయింది. "అయ్యో ఎంత పని జరిగింది నన్ను నమ్ముకుని నా దగ్గరకు ఎంతో ఆశతో వచ్చిన వీరికి నేనెలా సహాయపడగలను .....? అంటూ దీర్ఘాలోచనలో పడింది. అలా ఆలోచిస్తూ ..... ఆకాశంలో కనిపిస్తున్న చంద్రుణ్ణి చూసి తన బాధ చెప్పుకుంటూ .....

( గేయం )

చందమామ .... చందమామ .... చందమామా ....
జాలిగొలిపె .... మావ్యథ వినవా చందమామా ....
రోష మెరుగని - హాని చేయని
సాధు జీవులం
అట్టి మాపై - ఇంత దాడి
ఏమి భావ్యం .....
దేవా .... ఆ .... ఆ .... ఆ .... ఆ .... చంద్రదేవా ....

మావయ్య : అంటూ బాధపడుతున్న ఆ సుబుద్ధికి చంద్రదేవుని అనుగ్రహమో ఏమో గాని తళుక్కున ఆలోచన మెదిలింది.

పిల్లలు : ఏం ఆలోచన మావయ్య ..... !

మావయ్య : అమ్మో! అప్పుడే చెప్పేస్తే ఎలా ..... ? వినండి ..... మన సుబుద్ధి ఏం చేసిందో .....

పిల్లలు : చెప్పు మావయ్య

మావయ్య : మరోరోజు 'చతుర్దంతి' తన గుంపుతో వస్తుంది. దాని పక్కనే ఉన్న ఒక పెద్ద బండరాయి మీద సుబుద్ధి నిలబడి "నమస్కారం గజరాజ" అంది.

పిల్లలు : భలే ....ఏనుగేమంది మావయ్య

మావయ్య : ఏనుగేమందో చెప్తాను కాని పిల్లలు కుందేలు పెద్ద బండరాయి మీద ఎందుకు నిల్చుందో చెప్పండి.

టింకూ : చిన్న జంతువు కదా! ఏనుగుకి కనిపించాలని అలా నిలుచునుంటుంది.

బుజ్జి : కాదు .... కింద నిలుచుంటే .... ఏనుగు కాలితో తొక్కిన తొక్కచ్చు .... అందుకే బండ మీద నిల్చుంది కదు మావయ్యా!

మావయ్య : వెరీ గుడ్ .... మీరు ఇద్దరు చెప్పింది నిజమే అప్పుడు ఏనుగు కుందేల్ని చూస్తూ .... "ఎవర్నువ్వు" అంటూ కోపంగా అడిగింది.

పిల్లలు : సుబుద్ధి ఏం చెప్పింది మావయ్య?

మావయ్య : సుబుద్ధి "చతుర్దంతి గజరాజా! నా పేరు సుబుద్ధి"

( గేయం )

చంద్రదేవుడు .... మాకు మిత్రుడు .... ఎంతో సౌమ్యుడు
కోపమొస్తే .... అగ్నిలాగ .... మారిపోతాడు
మీరు చేసిన .... పనికి మీపై .... ఎగిరిపడ్తాడు
తప్పకుండా .... మీకు అతడు .... బుద్ధిచెప్తాడు
ప్రాణం .... తీపుంటే .... పొండి
ముందుకి .... వచ్చారో .... ఈ రోజు
మీ పని సరి .... సరి .... సరి ....

మావయ్య : పిల్లలూ! ఏ మాత్రం బెదురు లేకుండా సుబుద్ధి చెప్పిన మాటలకు ఏనుగు చాలా ఆశ్చర్య పోయింది.

పిల్లలు : (ఆనందంతో) .... అహ్వా .... హ్వా .... (నవ్వుతూ) భలే .... భలే .... తరువాత ....

మావయ్య : ఏనుగుకి కాస్త అనుమానం వచ్చి సుబుద్ధితో "చంద్రుడు లేడు గింద్రుడు లేడు .... నీ మాటలు అనుమానంగా ఉన్నాయి" అంది.

పిల్లలు : మరి సుబుద్ధి ఏమంది మావయ్య

మావయ్య : సుబుద్ధి ఏమందో తెలుసా "గజరాజ .... నీకు అంత అనుమానంగా వుంటే పౌర్ణమినాటి రాత్రి కొలను దగ్గరకు రా! మా చంద్రదేవుని ఉగ్రరూపం చూపిస్తాను" అంది.

పిల్లలు : మరి ఏముగు వెళ్ళిందా మావయ్య .... ?

మావయ్య : పౌర్ణమి రానే వచ్చింది. చతుర్ధంతి ఆ రాత్రి సుబుద్ధి దగ్గరకు వెళ్ళింది. చంద్రుని ఉగ్రరూపం చూపమంది.

పిల్లలు : సుబుద్ధి ఏం చేసింది మావయ్య

మావయ్య : సుబుద్ధి ఏనుగుని కొలను దగ్గరకి తీసుకెళ్ళింది. కొలనులో నీరు అలలుగా కదులుతుంది. ఆ .... అలల్లో చంద్రుని ప్రతిబింబం కూడా కదులుతుంది. సుబుద్ధి ఆ చంద్రబింబాన్ని ఏనుగుకి చూపించి ఏమందో తెలుసా.

పిల్లలు : ఏమంది మావయ్య .... ?

( గేయం )

గజరాజా!
చూడుము .... చూడుము ....
చంద్రదేవుని కోపము ....
చూడుము .... చూడము
అతడి ఉగ్రరూపము

మావయ్య : అని కుందేలు చెప్పగానే ... నీటిలో కదులుతున్న చంద్ర బింబం చూపి ఏనుగు నిజంగా చంద్రుడు కోపంతో ఊగిపోతున్నాడనుకుని ఏనుగు భయంతో

( గేయం )

రాము .... రాము ఇంకెప్పుడు .... అడవికి ....
ఈ .... అడవికే ....
ప్రాణాలు .... కాపాడు ఈ ఒక్క సారికి
మా తప్పు తెలిసింది నీటికీ ....
ఈ నాటికి ....
మేమెళ్ళి పోతాము
ఇంకో చోటికి ....

మావయ్య : అంటూ ఏనుగు పారిపోయింది.

టింకూ : భలే .... కుందేలు చక్కటి ఉపాయం పన్నింది మావయ్య

బుజ్జి : చిన్నదైనా .... అపాయాన్ని .... ఉపాయంతో తప్పించిది కదు మావయ్యా!

మావయ్య : అంతే కాదు .... సుబుద్ధి అంటే ఎంతో తెలివైనది అని అర్ధం .... తన పేరును నిలబెట్టుకుంది.

పిల్లలు : మావయ్య .... కుందేలు పాట మళ్ళీ పాడవా.

మావయ్య : ఓ .... తప్పకుండా ....

( గేయం )

అందమైన కుందేళ్ళు ....
ఎన్నో ఉన్నవి ....
ఆడుకుంటూ .... పాడుకుంటూ ....
హాయిగున్నవి .... ' అందమైన '

దుంపలెన్నో ఆరగిస్తు ....
కొలను నీరు స్వీకరిస్తూ ....
కలిసి మెలసి బ్రతుకుతూ ....
చక్కగున్నవి ....
`ఎల్ల' లేని స్నేహంతో
మెలగుచున్నవి.

# నీటి పొదుపు

| | | |
|---|---|---|
| పాఠ్యాంశం | : | పరిసరాల విజ్ఞానం - 2 |
| తరగతి | : | 5వ తరగతి |
| పాత్రలు | : | 1. తల్లి<br>2. తండ్రి<br>3. కొడుకు |
| సంభాషణ | : | యు.వి.వి.ప్రసాద్<br>టీచర్ M.P.U.P.పాఠశాల<br>రెడ్డిపల్లి పద్మనాభం (మండలం)<br>విశాఖపట్నం (జిల్లా) |

కొడుకు : అమ్మా! అమ్మా! ఏం చేస్తున్నావు?

తల్లి : గిన్నెలు కడుగుతున్నాను రా! ఏం .... ?

కొడుకు : రా అమ్మా .... తొందరగా భోజనం పెట్టు. బడికెళ్ళాలి .... టైం అయిపోతుంది.

తల్లి : నీ కంతా తొందరేరా .... ఉండు వస్తున్నా ....

కొడుకు : అమ్మా! ఇంతకీ నాన్నాగారు ఎక్కడున్నారు .... ?

తల్లి : అదిగోరా! వరండాలో .... పేపరు చదువుకుంటున్నారు.

కొడుకు : సరేగాని, అమ్మా! ఆ నాలుగు గిన్నెలు కడగడానికి నాలుగు బిందెలు నీళ్ళు అవసరం అంటావా?

తల్లి : నూతినిండా నీరుంది. తోడుకునే ఓపికుంది. నాలుగు బిందెలు కాకుంటే .... నలభై బిందెలు నీరు వాడుతాను. నీకెందుకురా ....? చదువుకోవడం మానేసి (మాటల్లో కాస్త విసుగు)

కొడుకు : అయ్యో!.... అమ్మా .... అందరూ ఇలా అనుకోవడం వల్లనే ఈ రోజు మన దేశంలో నీటి కొరత ఇంత ఎక్కువవుతుంది. ప్రతీ మనిషికి గాలి తర్వాత ఎంతో అవసరమైనది నీరే కదా! అంత అవసరమైన నీటిని ఇష్టానుసారంగా వాడితే ఎలా అమ్మా ....?

తల్లి : మన అవసరానికి వాడుకుంటున్నాం .... గానీ ఊరికే నీరు పారబోయడం లేదు కదురా!

కొడుకు : అమ్మా మనకు తెలియకుండానే మనం ఎంతో నీరు వృథా చేస్తున్నాం.... పోనీ ఇది చెప్పు! మనం బాత్రూంలో స్నానం కదా! ఆ నీరు ఎక్కడకు పోతుంది?

తల్లి : వీధి కాలువలోనికి

కొడుకు : అదే నీరు మన పెరటిలోని మొక్కలకు మళ్ళిస్తే నీరు వృథాకాదు కదమ్మా! నీకు తెలుసా కురుస్తున్న వర్షాల్లో కూడా మనం వాడుకుంటున్నది ఒక వంతు అయితే .... వృథా అవుతున్నది మూడొంతులు.

తల్లి : ఏ వండోయ్ (గట్టిగా) ఆ పేపర్ చదవడం ఆపి ఇటు వినండి .... మనవాడు నాకే పాఠాలు చెబుతున్నాడు.

తండ్రి : ఆ .... ఆ .... వింటున్నానోయ్ వాడు చెప్పినదాంట్లో ఏ మాత్రం తప్పులేదు. ఇదిగో ఈ రోజు పేపర్లో కూడా అదే వార్త. రాష్ట్రంలో అసలు వానలు లేవు .... పంటలు పండలేదు. భూగర్భజలం తగ్గిపోవడం వలన రాబోయే వేసవిలో తాగడానికి కూడా నీరు దొరక్కపోవచ్చునని పేపర్లో రాశారు.

తల్లి : అమ్మో!.... అంత పరిస్థితి వస్తుందంటారా?

కొడుకు : ఎందుకు రాదు? ఈ రోజు ప్రతి ఇంట్లో నుయ్యో! బోరో ఉంటుంది. అందరూ నీటిని వాడేవారే .... ఒక్కరు కూడా నీటిని పొదుపు చెయ్యకపోతే ఎలా?

తల్లి : నీటిని పొదుపు చేయడం ఏమిట్రా .... నీ చోద్యం గాని .... (నవ్వుతూ) నీటిని బేంకులో గాని వెయ్యా లేమిట్రా ....

కొడుకు : నీకంతా వేళాకోళమే .... అమ్మా! నీరు ఎలా పొదుపు చేయాలంటే ....

( గేయం )

వినవమ్మా నీరు వృథా చేయకమ్మా!
నీటిబొట్టు విలువ నీవు తెలుసుకోమ్మా!
వినవమ్మా

చరణం జలవనరులు పరిమితం
జనమేమో అపరిమితం
జలవనరులు తరిగితే ....
మన బ్రతుకే శూన్యం

విసవమ్మా

చరణం ఇంకుడు గొయ్యి తవ్వించి
వృథా నీరు మళ్ళించు
భూగర్భ జలం పెంచు
నీటి కొరత నివారించు

విసవమ్మా

తల్లి : అబ్బ ఎంత చక్కగా చెప్పావురా!

తండ్రి : ఇంతమంచి పాట ఎవరు చెప్పారు బాబు!

కొడుకు : మా మాష్టారు చెప్పారమ్మా! అంతేకాదు నాన్నా .... మానవుని మనుగడకు నీరే ఆధారం అని, దాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత అందరిదీ అని చెప్పారు.

తల్లి : కాని .... నాకో అనుమానం రా .... ఇలా మనం ఒక్కరం నీటి పొదుపును పాటిస్తే సరిపోతుందట్రా .... అందరూ పాటించాలి కదా! ఏవండి .... మీరేమంటారు?

తండ్రి : అందుకే .... నీటిని రక్షించడం కోసం వాటర్‌షెడ్ నిర్మాణం కూడా ప్రభుత్వం చెపట్టింది.

కొడుకు : వాటర్‌షెడ్డా .... ? అంటే ఏమిటి?

తల్లి

తండ్రి : వాటర్‌షెడ్ అంటే .... ప్రవహించే నీటిని నిలబెట్టడం ..... నిలబడే నీటిని భూమిలో ఇంకేటట్లు చేయడం అన్నమాట

కొడుకు : అలెలాగో కాస్త వివరంగా చెప్పండి నాన్న.

తండ్రి : ఏం లేదురా! కొండలమీద, గుట్టల మీద పడేవర్షం నీరు వృథా కాకుండా ..... ఆ నీటి ప్రవాహానికి అడ్డుగా రాతి కట్టడం కట్టి నీటిని నిలబడేటట్లు చేస్తారు. ఆ నీరు భూమిలో ఇంకి జలవనరులు పెరుగుతాయన్నమాట.

కొడుకు : ఇది చాలా బాగుంది నాన్న.

తల్లి : మరి ఇది ఖర్చుతో కూడుకున్నదేమో కదండి.

| | | |
|---|---|---|
| తండ్రి | : | రాత్రి కట్టే కట్టనక్కరలేదు. నీటి ప్రవాహానికి అడ్డుగా 'కిత్తనార' వంటి మొక్కలను పెంచడం వలన కూడా నీరు నిలిచి భూమిలో ఇంకి, భూగర్భ జలం పెరుగుతుంది. అంతే కాకుండా .... సారవంతమైన మట్టికూడా కొట్టుకుపోకుండా ఉంటుంది. |
| కొడుకు | : | అప్పుడు పంటలు బాగా పండుతాయి. అందరూ ఆనందంగా ఉంటారు. |
| తల్లి | : | ఔను .... అందరూ ఆనందంగా ఉండాలంటే అన్నిటికీ ముఖ్యమైనది నీరేనన్నమాట. |
| తండ్రి | : | అందుకే ప్రభుత్వం నీరు - మీరు అనే పథకం పెట్టి నీటి విలువ తెలియజేస్తుంది. |
| కొడుకు | : | ఇప్పటికైనా తెలిసిందా అమ్మా! నీటి విలువ ఇక మీదటైనా నీరు పొదుపుగా వాడుతావా? |
| తల్లి | : | మీ తండ్రి కొడుకులు ఇంత చక్కగా చెప్పాక .... ఎందుకు అర్థం కాదురా .... ఏవండీ .... మనం వెంటనే ఇంకుడుగొయ్యి తవ్వించాలి. తెలిసిందా! |
| తండ్రి | : | (నవ్వుతూ) ఓ .... తప్పకుండా .... (కొడుకుతో) బాబు .... ఇందాక పాడావే అలాంటి పాట వస్తే మరొకటి పాడమ్మా |
| కొడుకు | : | అలాగే నాన్న |

మానవ మనుగడ సాగాలంటే
చక్కగ పంటలు పండాలంటే
చిన్న - పెద్ద అంతా కలిసి
నీటిని పొదుపుగ వాడాలి.

"మానవ"

చరణం  కూర్చొని తింటే -
కొండలు తరుగును
వాడిన కొద్దీ -
జలాలు తగ్గును
గుక్కెడు నీళ్ళకు -
ఎదురు చూపులు
పొదుపు చేయనిచో -
తప్పవు తిప్పలు
"మానవ"

చరణం  నీరు తోడుకునె ....
రోజులు పోయాయి.
నీరు కొనుక్కునే
రోజులు వచ్చాయి
చుక్కా .... చుక్కా .... పొదుపు చేస్తే
భావి జీవితం .... ఎంతో హాయి
"మానవ"

తండ్రి : చాలా బాగుంది బాబు నీటి విలువ గురించి చాలా చక్కగా చెప్పావు. నువ్వు చెప్పిన ప్రతీ అక్షరం సత్యం. 1947లో 20 అడుగులు లోతు తవ్వితే నీరు వచ్చేది. ఈ రోజు 200 అడుగులు లోతు వరకు త్రవ్వుతున్నా నీరు పడని పరిస్థితులున్నాయి.

కొడుకు : నిజమా నాన్నా .... అమ్మా .... వింటున్నావా!

తల్లి : వింటున్నానురా .... ఈ రోజుతో నాలో ఉన్న అపోహలన్నీ పోయాయి. ప్రతి ఒక్కరూ నీటి పొదుపు చేయకపోతే భవిష్యత్తు ఎంత భయంకరంగా ఉంటుందో తలచుకుంటే భయమేస్తుంది.

కొడుకు : అందుకే! వినమ్మా నీరు వృథా చేయకమ్మా నీటి బొట్టు విలువ నీవు తెలుసుకోమ్మా.

# కూచిపూడి నాట్యం

(నాట్యశాల శబ్దం .... దానితో పాటు పిల్లల నడక శబ్దం)
మరియు పిల్లలు సర్దుకొని కూర్చునే శబ్దం .... నిశ్శబ్దం)
(పాత్రలు : స్కూలు మాస్టరు, డాన్స్ మాస్టరు, పిల్లలు)

స్కూల్‌మాస్టరు : పిల్లలూ మీరంతా ఈ నాట్య పాఠశాలలో నిశ్శబ్దంగా ఉండి చెప్పేది జాగ్రత్తగా విని మీకేవైనా సందేహాలుంటే అడిగి తెలుసుకోండి.

పిల్లలు : అలాగే మాస్టరు

మాస్టరు : పిల్లలూ! మీరు సినిమాలు చూస్తుంటారా?

పిల్లలు : ఓ! చూస్తాం

మాస్టరు : ఆడవాళ్ళు బాగా అలకరించుకొని నాట్యం చేయడం ఏ సినిమాలోనైనా చూశారా?

పిల్లలు : ఆ .... చూశాం .... చాలా సినిమాల్లో చూశాం.

మాస్టరు : చూడండి పిల్లలూ! మీ ఎదురుగా ఉన్న ఈ "కశ్యప నాట్య పాఠశాల" డాన్సు మాస్టరుగారు మీకు నాట్యం గూర్చి, కూచిపూడి నాట్యం గూర్చి చాలా విషయాలు చెప్తారు. శ్రద్ధగా విని తెలుసుకోండి.

డాన్స్‌మాస్టరు : పిల్లలూ! సినిమాల్లో నాట్యం చూస్తున్నప్పుడు మీకు ఆనందంగా ఉండేదా?

పిల్లలు : ఆ .... చాలా సరదాగా ఉండేది.

డాన్స్‌మాస్టరు : ఆ .... అదే .... మనకు ఆనందాన్నీ, ఆహ్లాదాన్నీ కలిగించే కళలను లలితకళలని అంటారు. అవి చిత్రలేఖనం .... శిల్పం .... సంగీతం .... నాట్యం .... కవిత్వం వీటిలో నాట్యం కూడా ఒకటి. ఈ నాట్య కళలో భారతనాట్యం .... కూచిపూడి నాట్యం .... కథక్ .... కథాకళి .... మణిపూరి .... ఒడిస్సీ వంటి నాట్యరీతులెన్నో ఉన్నాయి. వాటిలో మన రాష్ట్రంలో తెలుగువారు ఎంతో గర్వంగా చెప్పుకొనే కళ కూచిపూడి నాట్యం. ఈ రోజు దీన్ని గురించి తెలుసుకుందామా?

పిల్లలు : ఓ ! తెలుసుకుందాం .... మాస్టరూ! ఈ కూచిపూడి నాట్యం ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిందాండీ?

డాన్స్‌మాస్టరు : అవును పిల్లలూ! ఈ కూచిపూడి నాట్యం మన రాష్ట్రంలో కృష్ణాజిల్లా .... కూచిపూడి ఆగ్రహారంలో పుట్టింది. 15వ శతాబ్దం ప్రాంతంలో కూచిపూడి నాట్యాన్ని సిద్ధేంద్ర యోగి అభివృద్ధి చేశాడు. సిద్ధప్ప అనే సామాన్యుడు కాశీకి వెళ్ళి నాట్యశాస్త్రం నేర్చుకొని సన్యసించి సిద్ధేంద్ర యోగి అయినాడు. ఇతడే కూచిపూడి అగ్రహారం వద్ద కృష్ణానది తీరాన కూచిపూడి "భామాకలాపం" రచించి, కూచిపూడి నాట్యాభివృద్ధికి మూలకారకుడైనాడు. కూచిపూడి గ్రామం ప్రక్కనే గల `మొవ్వ' గ్రామం క్షేత్రయ్య `మువ్వ గోపాల పదాల'కు ప్రసిద్ధి చెందింది. ఈ కూచిపూడి నాట్యాన్ని ఎప్పుడైనా చూశారా?

పిల్లలు : లేదు మాస్టరూ

డాన్స్‌మాస్టరు : మరి ఈ నాట్య సంప్రదాయం గురించి ఏమైనా తెలుసా?

పిల్లలు : మగవాళ్ళు ఆడవాళ్ళ వేషం వేసి నాట్యం చేస్తారని విన్నాం మాస్టరూ!

డాన్స్‌మాస్టరు : ఆ .... పురుషులే స్త్రీ పాత్రలను అభినయిస్తూ ఉంటారు. అదే ఈ కూచిపూడి నాట్య సంప్రదాయం. ఈ స్త్రీ పాత్రలను చింతాకృష్ణమూర్తి .... పసుమర్తి కృష్ణమూర్తి వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి .... పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ .... డా. వెంపటి చిన్న సత్యం వంటి ప్రముఖులు పోషించి పలువురి ప్రశంసలు పొందారు.

పిల్లలు : మాస్టరూ? కూచిపూడి వారు చేస్తున్న ప్రదర్శనల పేర్లేంటండీ?

డాన్స్‌మాస్టరు : కూచిపూడి కళాకారులు "భామాకలాపం" "ఉషా పరిణయం" క్షీర సాగర మథనం" "పార్వతీ కల్యాణం" "భక్త ప్రహ్లాద" మొదలైన భక్తి భావనలు ఇతివృత్తంగా గల కళాత్మక ప్రదర్శనలు చేస్తుంటారు. అంతే కాకుండా ఇటీవలి కాలంలో రవీంద్రనాథ్

టాగోర్ వ్రాసిన `చండాలిక' నాటికను శ్రీ. ఎస్.వి. భూజంగరాయశర్మ కూచిపూడి నాట్య సంప్రదాయానికి అనుగుణంగా రచించగా దానిని నర్తకి శోభానాయుడు బృందంవారు ప్రదర్శిస్తున్నారు. ఈ కూచిపూడి నాట్యానికి గాయకుడు గానం చేస్తుంటే, నాట్యాచార్యుడు నట్టువాంగం (తాళం) చేస్తుండగా, తదను. గుణంగా కళాకారిణి అభినయిస్తూ నాట్యం చేస్తుంది.

పిల్లలు : మాస్టరూ! ..... ఈ కూచిపూడి నాట్య ప్రదర్శనలో బాగా ప్రసిద్ధిచెందిన ప్రదర్శన ఏదండీ?

డాన్స్‌మాస్టరు : కూచిపూడి నాట్య ప్రదర్శనలన్నింటిలోనూ సిద్ధేంద్ర యోగి రచించి అభివృద్ధి చేసిన `భామాకలాపం' ప్రదర్శన చాలా సుప్రసిద్ధమైనది. నేను కొద్దిగా వినిపిస్తాను .... వినండి.

(లైబ్రరీనుండి భామాకలాపం లేదా కూచిపూడి నాట్య సంబంధ గీతం కొద్ది భాగం ప్రసారం అనంతరం)

పిల్లలు : మీరు చెప్పిన విషయాలు వింటుంటే మాకు కూడా నాట్యం నేర్చుకోవాలనిపిస్తోంది. మరి ఈ కూచిపూడి నాట్యాన్ని నేర్చుకోవాలంటే ఎలాగండీ?

డాన్స్‌మాస్టరు : మేం కొంతవరకు నేర్పుతున్నాం. పట్టణాలలో "నాట్య కళాక్షేత్రాలలో" నేర్పుతున్నారు. మన తెలుగువారికి గర్వకారణమైన కూచిపూడి నాట్యాన్ని విడిచిపెట్టేస్తామా?

పిల్లలు : విడిచిపెట్టం మాస్టరు!

డాన్స్‌మాస్టరు : అందుకే .... మీరెవరైనా ఈ నాట్యాన్ని శ్రద్ధతో నేర్చుకొని ప్రదర్శించాలంటే ఈ నాట్యానికి పుట్టినిల్లైన కూచిపూడిలోని `సిద్ధేంద్ర కళాక్షేత్రంలోను', హైదరాబాద్‌లోని `శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం'లోనూ కూచిపూడి నాట్యాన్ని నేర్పుతున్నారు, నేర్చుకోండి .... అంతేకాదు జాతీయ స్థాయిలో `భారత కూచిపూడి కళామండలి' అంతేకాదు జాతీయస్థాయిలో `భారత కూచిపూడి

కళామండలి' వారు ప్రతియేటా నాట్యోత్సవాలను నిర్వహిస్తున్నారు. దానిలో మీరు కూడా పాల్గోవచ్చు.

పిల్లలు : ఇలాంటి ప్రదర్శనలలో ఈ నాట్యానికి బహుమతులు ఇస్తారా మాస్టరూ?

డాన్స్‌మాస్టరు : ఓ! .... ప్రదర్శన పోటీలు పెట్టేటప్పుడు బహుమతులు ఇస్తారు. 1953వ సంవత్సరములో "పారిస్"లో జరిగిన "ప్రపంచ లలిత కళల ప్రదర్శన"లో కోరాడ నరసింహారావు మరియు ఇంద్రాణి రెహమాన్‌లు మన కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించినప్పుడు "ఉత్తమ అంతర్జాతీయ ప్రదర్శనగా ఎంపిక చేయబడింది. ఈ ప్రదర్శనలు అభినందిస్తూ "బంగారు షీల్డు" కూడా ఇచ్చారు పిల్లలూ! మరి మీరంతా కూచిపూడి నాట్యాన్ని నేర్చుకుంటారా?

పిల్లలు : మా అమ్మా నాన్నలను అడిగి తప్పకుండా నేర్చుకుంటాం మాస్టరూ.

మాస్టరు : పిల్లలూ! చాలా విషయాలు తెలుసుకున్నారు కదా! మన తెలుగుజాతికి గర్వకారణమైన కూచిపూడి నాట్యాన్ని మీరందరూ నేర్చుకోండి. ఈ నాట్యం భారతదేశ నాట్య రీతులలో ఒకటిగా అభివృద్ధి చెందడం మనందరికీ ఆనందమే కదా!

పిల్లలు : అవును మాస్టరూ! మనందరికీ ఎంతో ఆనందం

మాస్టరు : పిల్లలూ! ఇక గమన స్కూలుకు వెళదామా?

పిల్లలు : అలాగే మాస్టరు!

(అందరూ లేస్తారు)

(కూచిపూడి సంప్రదాయ సంగీతం, భామాకలాపం నట్టువాంగం కొద్దిసేపు విన్పించి ముగిస్తారు).

పి. మృత్యుంజయరావు
ఉపన్యాసకుడు
జిల్లా విద్యా శిక్షణ సంస్థ
భీముని పట్నం
విశాఖ పట్నం జిల్లా.

## Name of the Audio Script

## 2 యొక్క భాజనీయతా సూత్రము

| | |
|---|---|
| తరగతి | : 5వ తరగతి |
| విషయం | : గణితము<br>(భాజనీయతా సూత్రాలు) |
| రచయిత | : శ్రీ యమ్. జనార్ధనరావు |
| ఫార్మట్ | : "సంభాషణ" మరియు<br>"ప్రశ్న - జవాబు" పద్ధతి |
| లక్ష్యాలు | : `2' (రెండు భాజనీయతా సూత్రమును<br>తెలుసుకొందురు |
| కాలము | : 10 నిమిషాలు |
| పాత్రధారులు | : రవి<br>సత్యము (రవి మావయ్య)<br>సీత (రవి స్నేహితులు)<br>పార్వతి (రవి స్నేహితులు)<br>గీత (రవి అమ్మ) |

### " 2 " భాజనీయతా సూత్రము

(సీత, పార్వతి ఇద్దరు కలసి మాట్లాడుకుంటూ రవి ఇంటికి వస్తున్నారు.
ఇచ్చ పిల్లలు మాట్లాడు శబ్దము, నడిచే చప్పుడు వినిపిస్తాయి).

పార్వతి : సీతా! ఈ రోజు మనం ఆడుకోవడానికి ఎక్కడికెల్దాము?

సీత : తోటలోకి వెళ్ళి అడుకుందాము

పార్వతి : రవి వాళ్ళ ఇల్లు రానే వచ్చింది. రవిని కూడా పిలుచుకొని వెళ్దాము

సీత : అలాగే! రవిని పిలుపార్వతి

పార్వతి : రవి! రవి!

రవి : ఏమి పార్వతి వచ్చావు. ఓహో సీత కూడా వచ్చిందే

సీత : ఈ రోజు ఆదివారం కదా! ఆడుకోవడానికి తోటలోకి వెళ్దామా?

రవి : నేను రావడం అవదు. నిన్న మా సత్యం మావయ్య వచ్చాడు.

పార్వతి : ఓ! లెక్కల మావయ్య వచ్చారా! ఏరీ? కనిపించలేదు.

సీత : అదిగో! వస్తున్నారు

సత్యము : పిల్లలూ! బాగున్నారా? బాగా చదువుతున్నారా?

పిల్లలు : సీత మావయ్య బాగున్నావా (అందరూ కలసి)

సత్యము : ఆడుకోవడానికి వెళ్తున్నారా?

సీత : మీరు ఎప్పుడు వచ్చినా లెక్కలు తమాషాగా చెప్తారు. ఈ రోజు కూడా మాకు లెక్కలు చెప్పు మావయ్యా.

సత్యము : పిల్లలూ! మీరందరూ లెక్కలు నేర్చుకోవడానికి చాలా హుషారుగా ఉన్నట్టు ఉన్నారు.

రవి : అవును మావయ్యా

పిల్లలు : మాకు ఈ రోజు లెక్కలు చెప్పు మావయ్యా (అందరూ కలసి)

సత్యము : అయితే మీకు లెక్కలు చెప్పే ముందు మీరు నాకు ఏదైనా సంఖ్యను అడగండి. అది రెండుచే భాగించ బడుతుందో, లేదో చెబుతాను. మీరు భాగించి నేను చెప్పేది సరి అయినదో కాదో చెప్పండి.

పిల్లలు : అలాగే మావయ్య (అందరూ కలసి)

సీత : 352 (మూడు వందల యాభై రెండు) రెండుచే భాగించబడుతుందో లేదో చెప్పు?

సత్యము : "352" రెండుచే నిశ్శేషంగా భాగించబడుతుంది. పార్వతీ! నువ్వు ఏమి చేస్తున్నావు.

పార్వతి : నేను 352ను 2చే భాగిస్తున్నాను. ఆ ! భాగించ బడింది. శేషం "సున్న" వచ్చింది.

సీత : "470" (నాలుగు వందల డెబ్బై) `2' చే భాగించ బడుతుందో లేదో చెప్పు మావయ్యా!

సత్యము : ఇది రెండుచే నిశ్శేషంగా భాగించబడుతుంది.

పార్వతి : భాగించి చూడు రవి!

రవి : ఆ! నిజమే 470, 2చే భాగించబడింది.

సీత : 765 (ఏడు వందల అరవై ఐదు) '2'చే భాగించ బడుతుందా మావయ్యా!

సత్యము : 765, 2చే నిశ్శేషంగా భాగించబడదు పిల్లలూ

సీత : మావయ్యా! ఇప్పుడు నేను పెద్ద సంఖ్యను అడుగుతాను చెప్పగలవా?

సత్యము : ఎంత పెద్ద సంఖ్య అడిగినా చెప్పగలను. అడిగి చూడు రవి!

రవి : 1, 55, 632 (ఒక లక్షా ఎబ్బై ఐదు వేల ఆరు వందల ముప్పై రెండు) ఇది 2చే భాగించబడుతుందా మావయ్యా!

సత్యము : ఓహో ఇంతేనా! ఇది `2' చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

సీత : ఎలా చెప్పగలుగుతున్నావు మావయ్యా! మాకు చెప్పవూ!

పిల్లలు : (అందరూ కలసి) చెప్పు మావయ్యా, చెప్పు మావయ్యా

సత్యము : మీ ఉత్సాహం చూస్తుంటే నాకు చెప్పాలని ఉంది. వీటిని భాజనీయతా సూత్రం ద్వారా చెప్పవచ్చు.

గీత : సత్యం! బస్సు వచ్చే టైమయింది. పిల్లలతో ఆరులేమిటి. వేగముగా బయలు దైరు.

సత్యము : అక్కా! పిల్లలుకు ఈ పూరు లెక్కలు చెప్పి వెళ్తాను. వాళ్ళు చాలా ఉత్సాహంగా ఉన్నారు.

సత్యము : పిల్లలూ లెక్కలు చెప్పే ముందు నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వాటికి సమాధానం చెప్పాలి.

పిల్లలు : అలాగే మావయ్యా!
(అందరు కలసి)

సత్యము : రవి! రెండు యొక్క గుణిజాలు చెప్పు?

రవి : గుణిజమా! గుణిజం అంటే ఏమిటి మావయ్యా

సీత : అప్పుడే మర్చిపోయావా! గుణిజం అంటే గుణించగా వచ్చేది. ఉదాహరణకు రెండును ఒకటి, రెండు, మూడు, నాలుగు మొదలగు సహజ సంఖ్యలచే గుణించగా వచ్చేవి.

రవి : ఆ! అర్థమయ్యింది! ఇప్పుడు నేను `2' గుణిజాలు చెప్పగలను. అవి రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, పది, పన్నెండు, పధ్నాలుగు, పదహారు ఇలా ఎన్నైనా చెప్పవచ్చు.

సత్యము : సీత! వీటిలో ఒకర్లు స్థానంలో ఏయే అంకెలు ఉన్నాయి?

సీత : రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, సున్న.

సత్యము : రెండు యొక్క గుణిజం అంటే అది రెండుచే గుణించగా వచ్చేది కదా! మరి అవి రెండుచే భాగించబడతాయి కదా!

పిల్లలు : భాగించబడతాయి. (అందరూ కలసి)

సత్యము : కావున రెండుచే భాగించబడే ఏ సంఖ్యకైనా ఒకర్లు స్థానంలో రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, సున్న ఉంటాయి.

పార్వతి : 728, 2చే భాగించబడుతుందా మావయ్యా?

సత్యము : 728లో ఒకర్లు స్థానంలో అంకె ఎంత?

పార్వతి : ఎనిమిది

సత్యము : ఒకర్లు స్థానంలో ఎనిమిది ఉంటే ఆ సంఖ్య 2చే భాగించబడుతుందో.

రవి : బాగాహారం చేశాను. 728, 2చే భాగించబడింది.

సత్యము : రవి 576, 2చే భాగించబడుతుందా?

రవి : 576, ఒకర్లు స్థానంలో ఆరు ఉంది. కావున అది 2 చే భాగించబడుతుంది.

సత్యము : పార్వతీ! 760, 2 చే భాగించబడుతుందా?

పార్వతి : 760లో ఒకర్లు స్థానంలో అంకె '0', అది 2 చే భాగించబడుతుంది.

సత్యము : సీతా! 135, 2 చే భాగించబడుతుందా?

సీత : 135లో ఒకర్లు స్థానంలో అంకె '5' ఇది 2 చే భాగించబడదు.

సత్యము : పిల్లలూ ఇప్పుడు మీకు అర్థమయ్యిందా?

పిల్లలు : అర్థమయ్యింది మావయ్యా! బాగా చెప్పావు.

సత్యము : రవి! 2 చే భాగించబడాలి అంటే ఒకర్లు స్థానంలో ఏయే అంకెలు ఉండాలి.

రవి : రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది లేక సున్న ఉండాలి.

సత్యము : సీతా! ఇప్పుడు 2 భాజనీయతా సూత్రము చెప్పగలవా?

సీత : చెప్పగలను మావయ్య! ఏదైనా సంఖ్య రెండుచే నిశ్శేషంగా భాగించబడాలి అంటే ఒకట్ల స్థానంలో రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది లేక సున్న ఉండాలి.

రవి : మావయ్యా! రెండుచే భాగించబడే సంఖ్యలును సరి సంఖ్యలు అంటారు కదా మావయ్యా.

సత్యము : అవును అందుకే అన్ని సరి సంఖ్యలు 2 చే నిశ్శేంగా భాగించబడతాయి.

పిల్లలు : మావయ్యా! ఈ లెక్కలు బలే సరదాగా ఉన్నాయి మరికొన్ని చెప్పవూ.

సత్యము : నేను మా ఊరికి వెళ్ళాలి. వచ్చే ఆదివారం మరలా చెపుతాను. వెళ్ళి వస్తాను పిల్లలూ.

పిల్లలు : థేంక్యూ మావయ్యా.

# అవ్వ - బువ్వ

| | | |
|---|---|---|
| విషయం | : | తెలుగు |
| పాఠం | : | అవ్వ బువ్వ |
| తరగతి | : | 5వ తరగతి |
| రచయిత్రి | : | శ్రీమతి. సుహాసిని బొల్లెద్దు |
| | | 1. తల్లి 35 years |
| | | 2. పాప 10 years |
| ఫార్మెట్ | : | పాట |

తల్లి :

ఏమి చిన్నమ్మి - ఏసారినావా
ఆటలాడి నీవు అలసిపోయావా
సందె పొద్దాయె సూరీడుగ్రుంకె
గువ్వ జంటలు గూళ్ళు చేరువేళాయె
ఆటలు చాలించి ఇల్లు చేరవా?

పాప :

బడి అంటూ చదువంటూ పొద్దల్లా చెప్తారు
హాయి దీర మేము అడేది లేదా "2"
పొద్దు వాలితే మేము ఇల్లు చేరాలా!

తల్లి :

నా చిన్నిరావమ్మా! బువ్వతినిపోమ్మా
అయ్యోరు చెప్పిన అ .... ఆ .... లు దిద్ది
ఆటపాటలతే - అనందంతోను
చదువుకొని నీవు - చక్కంగ ఉండు

పాప :

కూడు వద్దు నాకు - కూరొద్దు నాకు
పచ్చడి మెతుకులు - పరమాన్నమగునా
కోడి కూరనాకు - చేసి పెట్టావా!
ఈ బువ్వనాకొద్దు - బుగ్గి పాల్జేయి.

తల్లి : అన్నం పరబ్రహ్మం అంటారు చూడు
ఈ బువ్వ దొరకక ఎందరున్నారో
మనుష్యులు జంతువులు కష్టాలు పడగ
ఈ బువ్వ నీవరకు వచ్చి చేరింది.

పాప : మానాన్న బియ్యాన్ని తెచ్చి నీకిస్తే
వాటిని వండి మాకు పెడతావు
అష్ట కష్టాలంటే నాకేమి తెలుసు
ఆ కథను వివరంగా చెప్పమ్మా నాకు

తల్లి : సమయ మొచ్చినపుడు వివరించి చెబుతా
నీతి కథను నీకు - నెబుతా తల్లి
జో .... లాలీ .... జీ .... అంటూ పాట నేపాడు
పొద్దాయే బువ్వ కునుకు ఈ రేయి.

పాప : అమ్మా! అమ్మా! చూడు - తాతయ్య ఊరు
ఎడ్ల గంటల మోతలతో ఏమి కలకలము "2"
ఒకరి వెంట ఒకరుగా వెళ్ళుచున్నారు చూడు "అ"

తల్లి : వారేనమ్మా మనకు - అన్నదాతలూ
వేకువనే లేచి - పొలంకు వెళ్ళుచున్నారు.
మేడి చేతబట్టి - మనరైతన్నలూ
పొలం దున్నెను చూడు - రైతన్నలూ
ఎద్దుల వీపులు చిట్టును చూడు
చెమటతే పులకరించు - పుడమి తల్లి

పాప : ఇంకా చెప్పు వింటానమ్మా వివరంగా!
పంటలు పండే పద్ధతిని విపులంగా "2"

తల్లి : కాలువ తవ్వి - ఏతం వేసి నీళ్ళు చేది
వరుణ దేవుని కరుణను రైతు పొంది
నేలను చదును చేసి - ఎరువు వేసి
పిండి ఓలే మట్టిని పిసికి - రైతన్నా
విత్తనాలు చల్లి - కపలాకాసీ
పక్షులు ఎలుకలకు - అందక కాచునమ్మా

పాప : నేనేమో అనుకున్నాను - క్షమించమ్మా
ఇంత కష్టం ఉందా రైతుకు - తెలియదమ్మా "2"

తల్లి : ఇంకా చెబుతా వినుకోవమ్మా వెన్నెలమ్మా!
పిల్లవాని వలేమడీసాకి వెన్నెలమ్మా
నారును తీసి పొలంలో నాటి వెన్నెలమ్మా!
పైరు ఎదుగ నీరందించి వెన్నెలమ్మా
పొద్దున మాపున నడునువంచి వెన్నెలమ్మా
కలుపు మొక్కలు తీసి - పాయలు కట్టునమ్మా!

పాప : భలేగా ఉంది భలేగ ఉంది ఆపై చెప్పమ్మా

తల్లి : పైరు తిరిగిన తరువాత కోతకోస్తారు
కోసిన పంట నంతాకుప్ప వేస్తారు
వేసిన కుప్పలను నూర్చి వేస్తారు
నూర్చిన ధాన్యాన్ని బళ్ళతో - ఇళ్ళకు చేర్చి
ఇళ్ళ నుండి ధాన్యాన్ని - మిల్లుకు చేర్చి

తల్లి : బియ్యాన్ని తెచ్చి వండుకుంటాము
మనుష్యులు జీవాలు - చమటోడ్చితే
ఈ కాస్త బువ్వ మనచేతి కొస్తుంది.

పాప : మన్నించమ్మా మన్నించు కన్నతల్లి
బువ్వ విలువ తెలిసెను నేడుకన్నతల్లి
ఎన్నడు రవ్వను కిందపోనీను కన్నతల్లి
నమ్ముము మాట నీమీదొట్టు కన్నతల్లి.

# అల్లూరి సీతారామరాజు

Format : Mono Acticu with Dramitisation

Prepared by : A.Venkateswara Rao
M.A., D.P.M., B.Ed
Headmaster
M.P.E.School
Bhogapuram (Post)
Vizianagaram (Dist)
Andhra Pradesh
Phone : ( R ) 240220 / 225293
( O ) 240323

Class : V Std

విద్యార్థులు పూర్వ జ్ఞానం పరిశీలించుటకు (known to unknown question)

ఉపాధ్యాయుడు : పిల్లలు మనం ఈరోజు మన దేశానికి స్వాతంత్ర్య సంపాదన చేసిన, స్వాతంత్ర్యం కోసం పోరాటం సల్పిన వ్యక్తుల్ని గూర్చి తెలుసుకుందాం. పిల్లలూ మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతాను మీరు ఒక్కొక్కరే చెప్పండి.

విధ్యార్థులు : సరే సరే మాష్టరు

ఉపాధ్యాయుడు : మన దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది.

రాము : ఆగష్టు 15, 1947 Sir

ఉపాధ్యాయుడు : మనకు స్వాతంత్ర్యం రాక ముందు మన దేశాన్ని ఎవరు పరిపాలించారు?

హితు : ఆంగ్లేయులు (బ్రిటిష్‌వారు)

ఉపాధ్యాయుడు : స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వ్యక్తుల పేర్లు కొన్ని చెప్పండి

రాజు : గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్

ఉపాధ్యాయుడు : వీరిలో ఆంగ్లేయులతో సాయుధ పోరాటం చేసి బుల్లెట్‌కి బుల్లెట్ సమాధానంగా పోరాడిన యోధుడు సుభాస్ చంద్రబోస్ అదే విధంగా మన ప్రాంతం నుండి మన్య ప్రాంతం నుండి సాయుధ పోరాటం చేసిన మన్య పౌరుని గురించి తెలుసా.

విక్రమ్ : ఓ తెలుసండి. అల్లూరి సీతరామరాజు సినిమా కూడా వచ్చింది సార్ నేను చూశాను.

ఉపాధ్యాయుడు : అల్లూరి సీతరామరాజును గురించి ఈ రోజు తెలుసుకుందాం

పిల్లలు : త్వరగా చెప్పండి సార్! తెలుసుకోవాలని మాకు ఎంతో ఉత్సాహంగా ఉంది.

ఉపాధ్యాయుడు : అల్లూరి సీతారామరాజు క్రీ.శ 1897 July 4 తేదిన విశాఖ జిల్లా పాండ్రంకి గ్రామంలో నారాయణమ్మ వెంకట్రాడు దంపతులకు జన్మించాడు చిన్నా తనంలోనే తండ్రి మరగించినందున, పిన తండ్రి గారి ఊరు పశ్చిమ గోదావరి జిల్లా వ్వెగల్లుకు వెళ్లిపోయాడు. నర్సాపురంలో విద్యాభ్యాసం చేశాడు 1916 సంవత్సరంలో బ్రిటిష్‌వారు గిరిజన ప్రాంతంలో వారికి వ్యతిరేకంగా గిరిజన భూములపై హక్కు వచ్చే విధంగా చట్టం చేసి, వారిపై పెత్తనం చెలాయించుచుండిరి. 1920 సంవత్సరంలో ఇల్లు విడచి మన్య ప్రాంతంకి వెళ్లి కొంత మందికి గొరిల్లా యుధంలో శిక్ష యిచ్చి బ్రిటిష్ వారిపై తిరుగు బాటు చేశాడు.

పిల్లలు : మాష్టరు మన అజయ్ వాళ్ల నాన్నాగారు అల్లూరి సీత రామరాజు ఏకపాత్రాభినయం చేయాటానకి పిలిచాం కదా! వచ్చేయి.

ఉపాధ్యాయుడు : అజయ్ వాళ్ల నాన్నాగారు వచ్చారు. అల్లూరి సీతరామరాజు ఏకపాత్ర ప్రదర్శిస్తారు.

పిల్లలు : సరే మాష్టరు ప్రదర్శిస్తాను.
(అజయ్ నాన్నాగారు అల్లూరి ఏకపాత్రభినయం డైలాగ్స్ చేస్తాడు)

అల్లూరి : ఎంత దారుణం, ఎంత కౌర్సం తరతరాలుగా మన్యం వాసులు అనుభవిస్తున్న అడవులను నరికి, సర్వే చేసి అందులో అడుగు పెట్టిన అమాయకులైన గిరిజనులను క్రూరమృగాలుగా హిసిస్తారా. ఎంత దారుణం. ఎండకు నడినెత్తి కరుగుతున్నా ములుకుల్లాంటి రాళ్లకు పాదాలు పగులుతున్నా కొండాలపై రోడ్లు చేసే అమాయకులపైన అత్యాచారం.

ఒకడు పచ్చగా ఉన్నా మన్యం ఈ సీమదొరలు పెట్టిన ముఠాదారీ విధానంకి మాడి మసైపోయి, చింతంబలి తాగి పాదాల పారాణి కూడా ఆరని పసికంతలు వల్లకాటిలో చేరిపోతున్నారు. పులినైన పిలిచి చంపగల మన్యం వాసులు తలచుకుంటె తెల్లదొరలను త్వరలో ఈ ప్రాంతం నుండి తరమగలం మల్లు పడాలు, అశేషమన్యం అసహాయ శూరులారా! హరిపైకి లంఘించే కొదమసింహం లాగా కదలండి కదనానికి.

అదిగో! మన సింగన్న చెప్పిన హైవర్ట్స్, కైవర్ట్స్ వాళ్ళే అయి ఉంటాయి. సింగన్న నువ్వు పడలు అకొండ పక్క వాగులో దాసి చంపండి. నేను అటువెళ్లి వాళ్లాను ఇటు మళ్లిస్తాను.

ఓ తెల్ల కిరాతుకులారా! సకల దేశాలను కబళించిన రత్నా రాసులతో తుల తూగుచున్నమని విర్రవీగు ఓనర భిక్షకుల్లారా మిమ్మలను ఈ సీతరామరాజు క్షమించాడు, సహించడు. ఆ: ఏమంటున్నారు రాణికి రమ్మంటున్నారు సరే, మామన్య ప్రజల అత్మరక్షణకు, ధనమన ప్రాణాలు కాపాడటానికి, ఈమన్య సీమను మీ సేనలు విడిచిపెట్టతానండీ నేను తప్పకుండా సంధికి వస్తాను

ఉపాధ్యాయుడు : పిల్లలూ: విన్నారా: సీతరామరాజు మన్య ప్రజల కోసం వారి శ్రేయస్సు కోసం ఎంత తపించిపోయాడో అజయ్ రాకేష్ వాళ్లనాన్నాగారు స్నేహితుడు సీతరామరాజు సంభాషణ చక్కగా చెప్తారండి

రూధర్‌ఫర్డ్ : సరే సీతారామరాజుని తెల్లదొరలు ఎదిరించలేక మోసంతో సంధికి పిలుస్తాడు వినండి.

పిల్లలు : సరే మాష్టరు

రూధర్‌ఫర్డ్ : సుస్వాగతం సీతారామరాజు నువ్వు అసలు ఎవరు? ఎందుకు మాపై యుద్ధం చేస్తున్నావు.

అల్లూరి : ఏమన్నావ్ నేనెవవ్వరినా I am the son of this soual the night make of the British Empire.

| | | |
|---|---|---|
| రూథర్‌ఫర్డ్ | : | నీవు బందిపోటువు దొంగచాటుగా వచ్చి దెబ్బతీస్తున్నావ్ |
| అల్లూరి | : | నేను బందిపోటునా దేశంకాని దేశంలో పుట్టి దేశ దేశాలను కొల్లగొట్టె గజబంది పోటీలు మీరురా! నేనంటావా కొడితే ఏనుగు కుంబస్థాలాన్నే కొట్టాలన్నా తెలుగు జాతి బిడ్డన్ని గగనాన్ని తాకి మరఫింగై వేరే జాతినది జాగ్రత్త |
| రూథర్‌ఫర్డ్ | : | మీరు పిరికివారు మమ్మలను ఎదిరించిపోడలేరు. |
| అల్లూరి | : | రూథర్ ఎవరురాపిరికివారు రాజీకని రప్పించి కాల్చడానికి చూస్తున్నావు ఇదినే పిరికితనం కాదీ మీ శిరస్సులను త్రుంచి నింజాం నవాబుకి పళ్లెంలో పెట్టి బహుకరించిన మద్యార బంధాల చంద్రయ్య, మీ చిరటినెత్తిరి చుక్కను చవిచూసిన మా తెలంగాగా వెంకయ్యలను మరిచిపోయా! ఎవరురా పిరికివాళ్లు రా ధైర్యముంటే కాల్చు! ఇదేరా తెలుగు బిడ్డ గుండె ఇదేరా! అల్లూరి సీతారామరాజు గుండె రాధైర్యం ఉంటే కాల్చు. |
| రూథర్ | : | shout him : quick (తుపాకి శబ్దం) |
| అల్లూరి | : | నీచుడా! ఎంతకు తెగించావురా నేను చనిపోయినా నా అంతరాత్మ చనిపోతు అదినిత్యం అంతాన్నే ప్రబోధిస్తుంది. రేపు ముక్కోటి సీతారామరాజులు తన అనంతాకోటి తమ్ములతో వచ్చి నీపై పగసాదిస్తారు. అప్పుడు రా: నా దేశం స్వతంత్రమౌతుంది. నా దేశం స్వతంత్రమౌతుంది. అమ్మా భరతావని నేను నెరవేర్చని కార్యాన్ని నా అనుంగు సహోదరులు నెరవేరుస్తారమ్మా. నాకు కర్పూర నిరంజనాలతో మంగళ హారతులు అర్పిస్తారమ్మా! నన్ను నీ ఒడిలో చేర్చుకోవమ్మా! వందేమాతరం వందేమాతరం .... వందేమాతరం. |
| పిల్లలు | : | చప్పట్లు |
| ఉపాధ్యాయుడు | : | శహబష్ చక్కగా ప్రదర్శించి డైలాగ్స్ చెప్పారు. ఎన్నారు కదా: పిల్లలు దేశంకోసం, దేశప్రజల కోసం మన్యప్రజలు శ్రేయస్సు కోసం పాటుపడి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మన్యపౌరుడు అల్లూరిని గురించి తెలుసుకున్నాయి. అదేవిధంగా మన స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మంది పౌరుల |

త్యాగఫలితం దేశం మనకు ఏమిబ్బింది అని ఆలోచించ కుండా! దేశానికి మనం ఏమి చేసామో ఒక్కసారి ప్రతి ఒక్కరు అలోచించాలి. అలా అలోచించిన వాడు, భారత దేశ భద్రతకు ప్రమాదం రాదు ప్రపంచంలో మన దేశం పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. రేపు మహా స్వాతంత్ర్య యోధుని గురించి తెలుసుకుందాం ఇక వెళ్దామా.

పిల్లలు : సరే మాస్టరు.


A.VEnkateswara Rao
M.A., D.P.M., B.Ed
Head Master
M.P.E.School
Bhogapuram (C) Mandal)
Vizianagarm Dist
Pin - 535 216
Phone : 225293 ( R )

# పరిసరాల విజ్ఞానం

| | | |
|---|---|---|
| విషయం | : | పరిసరాల విజ్ఞానం |
| అంశం | : | పర్యావరణంలో చెట్ల పాత్ర |
| ప్రక్రియ | : | ఆత్మకథ |
| పాల్గొనిన వారు | : | అడవిలోని ఒక మహావృక్షం వన భోజనాలకని అడవికి వచ్చిన విద్యార్థులతో ఆకాశవాణిలో మాటలాడడం |
| ఉద్దేశ్యం | : | ఈ ఆత్మకథ వినడం ద్వారా విద్యార్థులలో<br>1. చెట్ల వలన మానవులకు కలిగే లాభాలు<br>2. అడవులను నిర్లక్ష్యం చేయడం వలన ప్రకృతిలో అసమతౌల్యం ఏర్పడితే కలిగే దుష్ఫలితాలు తెలియజేయడం<br>3. చెట్లనిపెంచి భావితరాల వారికి కూడ రక్షణ కల్పించడం. |
| రచన | : | శ్రీమతి పి. సరోజినీ దేవి<br>లెక్చరర్, భీమునిపట్నం<br>పోన్ నెంబరు : 2534440 |

ప్రసారానికి పూర్వం : అరకు వేలిలోని ఒక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు దగ్గర ఉన్న అడవి సమీపానికి వనభోజనాల కని వెళ్లారు. అక్కడో పెద్ద చెట్టు క్రింద నీడలో సర్దుకుంటున్నారు అంతలో.

ప్రసారంలో : రండి పిల్లలూ రండి రండి ఏంటి వన భోజనాలకి వచ్చి నా చల్లని నీడ కోసం నాదగ్గరకి వచ్చారా? ఏంటి ఆపాప అటు ఇటు చూస్తున్నాది ఎవరు మాట్లాడుతున్నారా? అనేనా నేనూ చెట్టుని మీతో ఆకాశవాణి నుండి మాట్లాడుతున్నాను. ఎప్పుడైయినా రేడియో విన్నారా? రేడియోలో మాటలు వినిపిస్తాయి కాని మాటలాడేవారు కనిపిస్తారా? అలాగే నేను చెట్టుని మాగోడు విన్నవించుకోడాన్కి మీతో ఆకాశవాణిగా మాట్లాడుతున్నాను. చూసారా? ఈ అడవి మా చెట్లతో పచ్చగా కళకళలాడుతూ ఎంత అందంగా ఉందో

స్వార్థం ఎరుగని ప్రాణులం
పక్షి జాతులకు నిలయాలం
పచ్ఛదనానికే ప్రతీకలం
వన్య సంపదతె వన్నె తెస్తాం వృక్షాలం

పాటవిన్నారు కదా పిల్లలూ చూసారా చెట్లవలన మీకెన్ని లాభాలో తరతరాలుగా మీకు సేవ చేస్తున్నాం మీరు వదిలే గాలిని పీల్చుకొని మేం మీకు ప్రాణవాయువుని ఇస్తున్నాం మీమ్మల్ని తిండి పెట్ట మనలేదు మీకిష్టమైతే మీ ఇంట్లోని మొక్కలు పెరగడానికి నీళ్లు పోస్తున్నారు కాని అడవుల్లో మేము మాత్రం మామానాన మేమే పెరుగుతున్నాం మీ పూర్వీకుల నాటి నుండి కూడ మీ మానవులకు చెట్ల నుండి కావలసిన కలపకు, గృహోపయోగ వస్తువులకు, పరిశ్రమల్లో ముడి సరకుకు ఔషధాలకు వంట

పక్షులు కిలకిలా రావాలు చిన్న పెద్ద జంతువులు, సెలయేళ్లు చప్పుళ్లతో ప్రకృతి మాతకు అందాన్నిస్తున్నది కదూ. ఒకప్పుడు అదే మీ ఆది మానవులు కూడ మా అడవుల్లోనే ఉండేవారు. కాని మీ మానవులు ఈనాడు బాగా తెలివిమీరి పోయి మీ మేథస్సును పెంచుకొంటు మమ్మల్ని మితిమీరి వాడుకుంటున్నారు. అరే మా సోదరులు కూడ మీతో ఏదో విన్నవించుకోవాలని నన్ను అడుగుతున్నారు వారి గోడును కూడా నాతో చెప్పమంటున్నారు.

పాట : వృక్షాలం .... వృక్షాలం
తరతరాలకు సేవకులం ....
భావితరాలకు వారసులం .... వృక్షాలం

నీడనిచ్చి సేదని తీర్చి
అమ్మలాగ ఆదిస్తాం
కూడు గూడును అందిస్తాం
ప్రాణి కోటికి జీవనమిస్తాం

వృక్షాలం

చెరకుకు ఇళ్ల నిర్మాణాలకు ఇలా అనేక రకాలుగా ఉపయోగించు కోడాన్కి మమ్మల్ని నిల్లాక్షాంగా నరికేస్తు మీ సంఖ్యని మాత్రం పెంచుకొంటున్నారు. మేము రాబోయ్ కాలంలో కూడ మీ పిల్లలకు మనుమలకు, మునిమనుమలకు కూడ సేవ చేస్తునే ఉంటాం కాని మీరు మాత్రం మీమ్మల్ని ఆ భాగ్యానికి నోచుకోకుండా మమ్మల్ని ముందుగానే అంతమొందిం చేస్తున్నారు.

మమ్మల్ని ఇలా నరికేస్తుంటే వాతావరణంలో ప్రాణ వాయువు తగ్గి కాలుష్యమేర్పడుతుంది. ఎడారులు విస్తరిస్తాయి. సకాలంలో వర్షాలు పడక అతివృష్టి, అనావృష్టి సంభవించి ఎంతో ప్రాణ, ధన నష్టాలకు గురవుతున్నారు.
మీకు ఒక విషయం తెలుసా? మీరు వ్రాసుకొనే కాగితం ఒకటన తయారు కావాలంటే 17 చెట్లను నరికితే వచ్చిన కలపగుజ్జు అవసరం అవుతోంది. మరి ఒక టన్ను కాగితాన్ని మీరు క్షణంలో వినియోగించగలరు కాని పాపం 17 చెట్లను పెంచాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఆలోచించండి? మన ప్రకృతిలో సమతౌల్యం తగ్గి ప్రాణి కోటికి ఎంతో నష్టం వాటిల్లుతుంది.

పాట :

చెట్లని మీరు నరకొద్దు
ముప్పుని తెచ్చుకోవద్దు
కాలుష్యానికి గురికావద్దూ
కరువు కాటకాలసతవద్దు
కరుణని మీరు చూపిస్తే
సిరులను మీకు పంచిస్తాం.

వృక్షాలం

మీరు `జురాసికె పార్క్' సినిమా చూసారా? అందులో రాక్షస బల్లి (డైనోసార్స్) ని చూసారా? ఒకప్పుడు అలాంటి జంతువులుండేవి పదే పదే అడవులను నరికేస్తుంటే పాపం జంతువులు, పక్షులు కూడ గూడు కోసం వెతుక్కుంటున్నాయి. ఇప్పటికే చాల జాతులు అంతరించి పోయినాయి కొందరు స్వార్థ మానవులు జంతువులను, పక్షులను వేటాడి వాటి చర్మాలతోను, మాసంతోను వ్యాపారం చేసుకుంటున్నారు.

మరికొందరు అడవిదొందలు మా అడవుల్లోనే ఉంటూ చందనం, సుగంధద్రవ్యాలు, ఔషధాలకి సంబంధించిన కలపని దొంగ తనంగా అమ్ముకుంటుడం వలన మాకేకాదు మీకు కూడ ఎంత అపకారం జరుగుతోంది? మీ జాతీయాదాయం తగ్గిపోవడం వలన తలసరి ఆదాయం కూడ తగ్గిపోతోంది.

అరే ఎవరో చెట్లు కొడుతున్న శబ్దం వస్తోంది పాపం జంతువులు, పక్షులు ఎలా కలవర పడుతున్నాయో? అయ్యో పాపం ఎంత ఆపదవచ్చింది? మేము కదల్లేము కదా మీ మానవులకి మాగోడు విన్నవించండి మమ్మల్ని కాపాడి మీమ్మల్ని మీరు కాపాడు కోండి.

పిల్లలూ! మీరు సరదాగా వనభోజనంకని వస్తే మాగోడు విన్నవించుకోని మీ సరదాని.పాడు చేసానని అనుకోండి. మీలాంటి చిన్నారులు, భావి పౌరులు మాకుదిక్కు.

వక్ష్ప రక్షతి రక్షితం :<br>
సర్వేజనా : సుఖినోభవంతు.

# ఆరోగ్య విద్య

విషయం : పరిసరాల విజ్ఞానం

అంశం : ఆరోగ్య విద్య
(అంటు వ్యాధులు - గాలిద్వారా, నీటిద్వారా
ఆహారంద్వారా వ్యాపించేవి రోగిని తాకడం
వలన వచ్చే

తరగతి : 5వ తరగతి

రచయిత : శ్రీమతి పి. సరోజినీ దేవి
ఎం. ఎ, ఎం.ఎడ్, ఎం.ఫిల్
లెక్చరర్
జిల్లా విద్యా శిక్షణా సంస్థ
భీముని పట్నం
విశాఖ పట్నం జిల్లా

ఉపాధ్యాయురాలు : రజని, సుధ, రవి అనే విద్యార్థుల మధ్య సంభాషణ

టీచర్ : రవీ ఈరోజు రాజు బడికి రాలేదా? కనిపించడం లేదు

రవి : రాజుకి నీళ్ళ విరేచనాలట అందుకని వాళ్ళ నాన్నగారు అమ్మగారు రాజుని హాస్పిటల్‌కి తీసుకువెళ్ళారు టీచరీ రాజుకి అదేదో డయారియాట టీచర్

టీచర్ : అరె రజియా కూడా రాలేదా? సుధా! మీ ఇల్లు రజియా ఇంటి పక్కనే ఉంది కదా రజియా ఎందుకు రాలేదు?

సుధ : రజియాకి ఫ్లూజ్వరంట టీచర్ రజియానే కాదు పాపం వాళ్ళ ఇంట్లో రజియా వాళ్ళ అమ్మకి రజియా చెల్లికి తమ్ముడికి కూడా ఫ్లూజ్వరమట టీచర్ అది ఒకరి నుండి ఇంకొకరికి వచ్చే అంటు జ్వరమట కదా! నన్ను వాళ్ళింటి వెళ్ళొద్దు అని మా బామ్మ చెప్పింది.

టీచర్ : నిజమే కలరా ఫ్లూ, డయేరియా, మశూచి ఇలాంటివన్ని అంటు వ్యాధులే.

రజని : అసలు వ్యాధులంటే ఏమిటి టీచర్?

టీచర్ : సాధారణంగా మనం ఆరోగ్యంగానే ఉంటాము అలాంటప్పుడు ఉత్సాహంగా ఏపనయినా చేయగలము మన ఆరోగ్యపరిస్థితిలో ఏమయినా మార్పు కనిపిస్తే దానిని 'వ్యాధి' అంటాము కొన్ని సందర్భాలలో వ్యాధి తీవ్రంగా ఉంటే ప్రాణానికే ముప్పు కొందరు పుట్టుకతోనే వ్యాధితో పుడతారు. మరికొందరికి మధ్యలో వ్యాధులురావచ్చు.

సుధ : టీచర్ ఇందాకల చెప్పిన మశూచి, కలరా, డయేరియా టైఫాయిడ్ లాంటివి పుట్టకతో వస్తాయా? మధ్యలో వస్తాయా?

టీచర్ : ఇవన్నీ మధ్యలోనే వచ్చే వ్యాధులు పుట్టుకతో వచ్చే వ్యాధులలో బొల్లి, పిచ్చి, లాంటివి

సుధ : మరి ఇలా మధ్యలో వచ్చే అంటువ్యాధులు అందరికీ వస్తాయా టీచర్ అసలవి ఎందుకు వస్తాయి?

టీచర్ : అంటువ్యాధులు కలుషితమయిన నీటి వలన, గాలివలన, ఆహార పదార్థముల వలన, రోగగ్రస్తులను తాకడం వలన వస్తాయి.

సుధ : టీచర్! కలుషితమయిన నీటిద్వారా వచ్చే వ్యాధులు ఏవి? అయినా నీరు ఎలా కలుషితమవుతుంది టీచర్?

టీచర్ : చెఱువులలోను, బావులదగ్గర, బొరింగుల వద్ద, నదీ తీరాలలో బట్టలుతకడం, పశువులు కడగడం, అంట్లు తోమడం, రోగిగ్రస్తుల మలమూత్రాల విసర్జన వలన ఆ నీరు కలుషిత మవుతుంది. అటువంటి నీటిని త్రాగడానికి ఉపయోగించే వారి శరీరంలోనికి సూక్ష్మజీవులు చేరడం వలన కలరా, కామెర్లు, నీళ్లవిరోచనాలు, టైఫాయిడ్ లాంటి వ్యాధులు వస్తాయి.

రజని : కలరా అంటే ఏమిటి టీచర్

టీచర్ : కలుషితమయిన నీరు ముఖ్యంగా రోగి మలమూత్రాలు, వాంతులతో కలుషితమయిన నీరు ఇతరులు త్రాగినప్పుడు కలరాని వ్యాప్తి చేసే రోగ జీవులు వారి శరీరంలో ప్రవేశించి కలరాని వ్యాప్తి చేస్తాయి.

రజని : కలరా వచ్చిందని ఎలా తెలుసుకుంటాం టీచర్

టీచర్ : తల్లగా బియ్యంకడుగులాంటి నీళ్ల విరోచనాలు, వాంతులు, కండరాలు కొంకర్లు పోవడం, మూత్రవిసర్జన తగ్గదు మీతి మీరిన నీరసం అనేవి కలరా వ్యాధి లక్షణాలు. దీని వలన శరీరంలో ఉండవలసిన ద్రవశాతం త్వరిత గతిన తగ్గిపోతుంది.

రజని : కలరా వస్తే రోగి బ్రతుకుతారా?

టీచర్ : రక్షక ద్రావము నిచ్చి రోగిని రక్షించవచ్చు.

సుధ : రక్షక ద్రావము అదేంటి టీచర్?

రజని : నాకు తెలుసు టీచర్ నిన్ను మా నాన్నగారు రాజుకి ఇస్తుంటే చూసాను. కాచి చల్లార్చిన నీరు ఒక గ్లాసెడు తీసుకొని అందులో మూడు చంచాల పంచదార, చిటికెడు ఉప్పు బాగా కలిపి త్రాగించాడు. అదేనా రక్షక ద్రావణు అంటాను టీచర్!

టీచర్ : దాన్నే రక్షక ద్రవం అంటారు రజనీ ఈ ద్రవాన్ని త్రాగిస్తే రోగి శరీరంలో తగ్గిన ద్రవశాతాన్ని భర్తీ చేయవచ్చు.

రజని : మరి రక్షక ద్రావాన్ని చేసుకోడం సులభమే కదా అయినా రాజుని హాస్పటల్‌కి ఎందుకు తీసికెళ్లారు?

టీచర్ : రజనీ! ఈ రక్షక ద్రావం అనేది ప్రథమ చికిత్సగా కలరా రోగికి ఇచ్చి కొంచెం కోలుకొనెలు తేసిన తరువాత డాక్టరు దగ్గరికి తప్పని సరిగా తీసెకెళ్లాలి.

రజని : టీచర్ కలరా ఎప్పుడంటే అప్పుడు వస్తుందా?

టీచర్ : నీరు కలుషితమయినప్పుడు ముఖ్యంగా తిరునాళ్లు, ఉత్సవాలు చేసుకొనే సందర్భాలలో నీటి వనరులు కలుషితమయి కలరా త్వరగా వ్యాప్తి చెందుతుంది.

రజని : కలరా రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవచ్చు? రాకుండ ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి.

టీచర్ : మీరు గమనించి ఉంటారు. మీ గ్రామాల్లో అమ్మ వారి పండుగలు, ఉరునాళ్లు అవి అయినప్పుడు గ్రామం ముఖ్య కూడలిలో రోడ్లకిరు వైపుల బ్లీచింగ్ జల్లుతుంటారు. అలాగే త్రాగేనీటిలో క్లోరిన్ కలుపుతారు. ఇంజక్షన్లు, టీకాలు పుచ్చుకోడం వలన వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చు

సుధ : టీచర్ ఆహారపదార్థాలు వలన ఎలా వ్యాధులు వస్తాయి?

టీచర్ : వ్యాధికారక సూక్ష్మజీవులు ఈగల ద్వారా వ్యాపిస్తాయి. రోడ్లపై అమ్మె తినుబండారాలు ముఖ్యంగా మూతలు లేనివి తినకూడదు ఎందుకంటే మురుగునీరు పెంట కుప్పలు మీద వాలిన ఈగలు ఆ ఆహారపదార్థాలపై వాలడం వలన రోగాన్ని కలిగించ సూక్ష్మజీవులు ఆ ఆహారం తిన్న వారి శరీరంలో ప్రవేశిస్తాయి అలాగే కలుషిత ఆహారాన్ని నిలువ ఉన్న ఆహారాన్ని కూడ తినకూడదు అటువంటి ఆహారాన్ని తినేవారి శరీరంలో రోగం కలిగించే సూక్ష్మజీవులు ప్రవేశించి డయరియా, కలరా, టైఫాయిడ్, కామెర్ల వంటి వ్యాధులు వస్తాయి.

సుధ : డయేరియా, కలరా అనేవి నీళ్ల విరోచనాలు లాంటి ద్వారా తెలుసుకోగలము మరి టైఫాయిడ్ అంటే ఏమిటి టీచర్?

టీచర్ : టైఫాయిడ్ వచ్చిందని తెలుసుకోడానికి ఆ రోగికి జ్వరం మందులు వేసినా ఎప్పటికి తగ్గని జర్వరం, నాడి నెమ్మదిగా కొట్టుకోడం, వొళ్లునొప్పులు, గొంతుపూత, మగతగా ఉండడం ముఖ్యలక్షాణాలు.

సుధ : ఇలాంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు ఏమయినా తీసుకోవచ్చు టీచర్.

టీచర్ : టీకాలు, B.C.G వ్యాక్సిన్, పోలియో చుక్కలు ఇవన్ని చిన్న పిల్లలకు డాక్టరు సలహాపై చిన్నప్పుడే ఇప్పించడం వలన ఇలాంటి వ్యాధులనుండి కాపాడే రోగనిరోధక శక్తిని కలిగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

రజని : టీచర్ గాలిద్వారా వ్యాపించే వ్యాధులు ఏమి? అసలు అవి గాలిద్వారా మనకెలా వ్యాపిస్తాయి?

టీచర్ : ఫ్లూ/తట్టు/పొంగు, డిఫ్తీరియా, క్షయ, మశూచి లాంటి వ్యాధులు ఒక రకమయిన వైరస్, బాక్టీరియా ద్వారా గాలినుండి వ్యాపించి ఒకరినుండి మరొకరికి వస్తుంది. అలాంటి వ్యాధిగ్రస్తులు తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులు గాలిద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతాయి.

రవి : టీచర్, అసలు ఇంతకీ ఈ ఫ్లూ జ్వరం లక్షణాలు ఏమిటి?

టీచర్ : ఇది ఒక రకమయిన వైరస్ వలన వ్యాప్తి చెందుతుంది. ఏ వయసువారికయినా రావచ్చు తుమ్ములు, కళ్లు నీరు కారడం కళ్లు ఎఱ్ఱగా ఉండి, ఒళ్లు నొప్పులు, దగ్గు, జ్వరంతో బాధ పడతారు అందుకే మనకి రోగం ఉన్నా లేకపోయినా చేతిని నోటికి అడ్డుపెట్టుకొని దగ్గడం, తుమ్మడం చెయ్యాలి. అది మంచి అలవాటు.

రవి : టీచర్! సురేష్ చేతులు చూడండి వ్రేళ్లమధ్య కలరుపులుతో తెల్లగా ఉన్న పొక్కులు ఉన్నాయి. పాపం వాడు మందు రాసుకున్నా దురదవస్తే తెగ గోకుతున్నాడు.

టీచర్ : దానినే గజ్జి అంటారు అలా దురద వేసిన చోటు గోక్కుంటూ అదే వ్రేళ్లతో శరీరంలో ఇంకెక్కడ కోక్కున్నా లేదా ఇతరులను ఆవ్రేళ్లతో తాకినా అక్కడ కూడ ఈ గజ్జి అటుతుంది. అలాగే తామర వ్యాధికూడ శరీరంపై వాఱిని దద్దురు లాగ ఉండి దునిచుట్టు వలయంలాగా ఎఱ్ఱగా చిన్న చిన్న పొక్కులు ఉండి తెగ దురద పెడుతుంది గజ్జిలాగనే తామర కూడ అంటువ్యాధి.

సుధ : మరి గజ్జి, తామర ఎలా తగ్గుతాయి? టీచర్

టీచర్ : మందులు వాడాలి శరీరాన్ని వేసుకొన దుస్తులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

రజని : టీచర్ ఇలాంటి వ్యాధులు ఏమైన ఉన్నట్టు గమనిస్తే మనం ముఖ్యంగా చేయవలసిన దేమిటి?

టీచర్ : వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల శుభ్రత పాటిస్తూ డాక్టరు సలహాపై మందులు జాగ్రత్తగా వాడాలి టీకాలు, ఇంజక్షన్లు తీసుకోవాలి ఎవరి ఆరోగ్యాన్ని వారు చక్కగా కాపాడుకుంటు తోటివారి ఆరోగ్యాన్ని కూడా కాపాడాలి అందుకనే అన్నారు పెద్దలు " ఆరోగ్యమే మహా భాగ్యము "

# పరిసరాల విజ్ఞానం

| | | |
|---|---|---|
| విషయం | : | పరిసరాల విజ్ఞనం |
| పాఠ్యాంశం | : | భూమి |
| రచయిత్రి | : | శ్రీమతి ఎల్. శ్రీదేవి |
| సమయం | : | 15 నిమిషాలు |
| తరగతి | : | 5వ తరగతి |
| సిలబస్ | : | జాన్ |
| ఫార్మట్ | : | ఫీచర్/ఇన్‌పోటెన్‌మెంట్ |
| పాత్రధారులు | : | 1. బాబాయ్<br>2. హరి<br>3. మేరీ<br>4. టీచర్ |
| లక్ష్యాలు | : | 1. 4 : 5 : 1 : భూమి, జలము, ధృవాలు, భూమధ్య రేఖను గుర్తించటం<br>2. 4 : 5 : 1 : భూమి ఆకారం, పుట్టుక, లక్షణాలు గూర్చి విషయాలు తెలుసుకొనుట<br>3. భూమి, గ్రహాలు ఎలా ఎర్పడ్డాయో తెలుసుకొనుట |
| పరిధి | : | భూగోళశాస్త్రమైన వాటిలో భూమి గూర్చి మాత్రమే చెప్పడమైనది. |

## ప్రసార పూర్వకృత్యాలు :

1. ప్రసారతేదికి ముందుగానే `జ్ఞానవాణి' అంశాలను బోధించాలి.
2. గ్లోబుని చూపించి భూమి ఆకారం గూర్చి చెప్పించి, గ్లోబుపై భారతదేశం ఆకారం గీయించాలి.
3. గ్రహాలు నమూనాలు తయారు చేయించాలి.
4. పాఠ్యాంశములకు తగిన చిత్రాలను ఉపాధ్యాయులు తరగతి గదిలో ప్రదర్శించాలి.
5. పిల్లలచే సేకరింప చేసిన చిత్రములలో ఆల్బమ్ చేయించాలి.

ప్రసారనంతర కృత్యాలు :

1. జ్ఞానవాణి పాఠంపై విద్యార్థుల అవగహనపై సామర్థ్యాల సాధనపై మూల్యాంకనం చేయాలి.
2. గ్రహాలు ఎలా ఎప్పుడివుంటాయో చిత్రం గీసి చూపాలి.
3. పాఠంపై మీ అభిప్రాయాల్ని పిల్లల అభిప్రాయాల్ని రాసి పంపండి.

మేరి : బాబాయ్! బాబాయ్!

బాబాయ్ : ఏమిటి మేరి!

మేరి : మీరు నేర్పిన పాట మా టీచర్‌గారు మెచ్చుకున్నారు ఈ రోజు పాఠశాల ఫంక్షన్‌లో మమల్ని పాడమన్నారు బాబాయ్!

బాబాయ్ : ఏది! ఒకసారి పాడూ

మేరి : వింటారా చాలలూ! గ్రహాలా లీలలు వింటూ
నేనను వెలుగే మనలో సూర్యుడు మనసుగ
మెదిలే మనలో చంద్రుడు భౌతిక దేహమే మనలో
భూమి గ్రహాల ఎట్లా మనము గమనించాలి.
వింటారా.
జ్ఞానమే ...... గురుడు
తెలివికీ ..... బుధుడు
తృప్తికి ..... శుక్రుడు
శక్తికి ..... కుజుడు
శ్రమకి ..... శనియే
మనకి ..... ప్రతినిధులు